www.prajapaksham.in

ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

PRAJAPAKSHAM ★★

సంపుటి 09, సంచిక: 344 | ఆదివారం | 15-11-2026 | కరీంనగర్ Published from: **Karimnagar, Hyderabad, Khammam, Mahabubnagar** పేజీలు: 12+8 | వెల రూ. 5.00



ఫాసిస్టు ధోరణులను ఎదుర్కొనేందుకు ప్రగతిశీల శక్తులు ఏకమవ్వాలి

2014లోనే దేశ ప్రజాస్వామ్య వ్యవస్థ విధ్వంసం

- సత్యం, అహింసలే అత్యంత ప్రభావవంతమైన ఆయుధాలు
- ఎన్నికల ప్రక్రియ విశ్వసనీయతను దెబ్బతీస్తున్న శక్తులపై ప్రేమతో పోరాడుతాం • కొద్దిమంది చేతుల్లోనే అధికారం, సంపద కేంద్రీకృతమయ్యే వ్యవస్థను కలిసికట్టుగా ఎదుర్కొందాం

భారత్ సమ్మిట్ ముగింపులో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ

ప్రపంచవ్యాప్తంగా ఫాసిస్టు శక్తులను ఓడించేందుకు అంతర్జాతీయ స్థాయిలో ఐక్య కార్యాచరణ అవసరం. భారత్ సదస్సుకు హాజరైన ప్రతినిధులందరూ ఈ పోరాటంలో భాగస్వాములు కావాలి. ప్రజాస్వామ్యం, మానవీయ విలువలు, సమానత్వం, ప్రేమ ఆధారంగా నూతన ప్రపంచ నిర్మాణానికి కలిసికట్టుగా కృషి చేద్దాం. రాజకీయ ప్రత్యర్థులను ద్వేషించడం, అవమానించడం లేదా అణచివేయడం మా విధానం కాదు.

– రాహుల్ గాంధీ



ప్రజాపక్షం న్యూస్ బ్యూరో / హైదరాబాద్

ప్రపంచవ్యాప్తంగా ప్రజాస్వామ్యానికి సవాల్‌గా మారుతున్న ఫాసిస్టు ధోరణులను ఎదుర్కొనేందుకు ప్రగతిశీల శక్తులన్నీ ఏకతాటిపైకి రావాలని కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ పిలుపునిచ్చారు. 2014 లోనే దేశ ప్రజాస్వామ్య వ్యవస్థ విధ్వంసానికి గురైందని విమర్శించారు. మహాత్మా గాంధీ రాజకీయ పోరాటంలో ఉపయోగించిన అత్యంత శక్తివంతమైన రెండు ఆయుధాలు సత్యం, అహింస అని పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో కూడా ఆ రెండు సూత్రాలే అత్యంత ప్రభావవంతమైన ఆయుధాలని స్పష్టం చేశారు. భారత ప్రజాస్వామ్య వ్యవస్థను బలహీనపరుస్తూ, ఎన్నికల ప్రక్రియ విశ్వసనీయతను దెబ్బతీస్తున్న శక్తులపై సత్యం, అహింస, ప్రేమతో పోరాడతామని ఆయన చెప్పారు. కోపం, ద్వేషం, భయం, హింస ప్రజల సమస్యలకు పరిష్కారం చూపలేవని, ప్రేమ, సత్యం, అహింస మాత్రమే సమాజంలో నిజమైన మార్పును తీసుకురాగలవని తమ పోరాట అనుభవం నిరూపించిందన్నారు. భారత ప్రజాస్వామ్యం దాని విస్తృతి, సంక్లిష్టత కారణంగా ప్రపంచానికి ఒక విలువైన ప్రజా ఆస్తి వంటిదని పేర్కొన్నారు. హైదరాబాద్ హైటెక్స్‌లో రెండు రోజుల పాటు జరిగిన 'భారత్ సమ్మిట్–2026' ముగింపు సందర్భంగా శనివారం సభకు ముఖ్య అతిథిగా రాహుల్ గాంధీ హాజరయ్యారు. కార్యక్రమంలో తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, ఎఐసిసి విదేశీ వ్యవహారాల విభాగం చైర్మన్ సల్మాన్ ఖుర్షీద్ పాల్గొన్నారు. సభలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ భారత ప్రభుత్వం కారణంగా

తరువాయి 8లో

నియంతృత్వాన్ని రుద్దేందుకు కుట్ర

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధ్వజం

దేశంలో రాజ్యాంగాన్ని ధ్వంసం చేసి, నియంతృత్వాన్ని రుద్దేందుకు కొన్ని శక్తులు కుట్ర పన్నుతున్నాయని తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ధ్వజమెత్తారు. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడానికి ప్రపంచవ్యాప్తంగా ప్రజాస్వామ్యవాదులంతా ఏకమై కలిసికట్టుగా పోరాటం చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ప్రపంచవ్యాప్తంగా చాలా దేశాల్లో ప్రజల్లో వ్యక్తమవుతున్న కలలు, ఆకాంక్షలను అర్థం చేసుకుని, తరువాయి 8లో



అండర్-19...

భారత్‌దే ఆసియా కప్

పాక్‌పై ఆఖరి బంతికి విజయం

అండర్19 వన్డే ఆసియాకప్ 2026 విజేతగా భారత్ నిలిచింది. పాకిస్థాన్‌తో ఉత్కంఠభరితంగా జరిగిన ఫైనల్లో భారత్ ఒక వికెట్ తేడాతో విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన పాక్ 50 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 337 పరుగులు చేసింది. ఈ టార్గెట్‌ని భారత్ సరిగ్గా 50 ఓవర్లలో ఛేదించింది. చివరి బంతికి మూడు పరుగులు చేయాల్సిన దశలో మోహిత్ (49*; 26 బంతుల్లో) ఫోర్ బాది జట్టును విజయతీరాలకు చేర్చాడు. కెప్టెన్, ఓపెనర్ లక్ష్య రాజేశ్ రాయ్‌చందాని (80; 101 బంతుల్లో), ఆర్యవీర్ సెహ్వాగ్ (58; 61 బంతుల్లో) అర్ధ శతకాలు చేశారు. మనల్ చౌహాన్ (47; 32 బంతుల్లో) కీలక ఇన్నింగ్స్ ఆడాడు. వీకే వినీత్ (24), అన్వయ్ ద్రవిడ్ (19), అర్జున్ రాజ్‌పుత్ (16) పరుగులు చేశారు.



దేశ నిర్మాణంలో గిగ్ వర్కర్లు కీలకం

03

- రూ.5 లక్షల ప్రమాద బీమా.. రూ.10 లక్షల ఆరోగ్య బీమా • తెలంగాణ గిగ్ వర్కర్ల సామాజిక భద్రత సంక్షేమ పథకం ప్రారంభోత్సవంలో రాహుల్ గాంధీ



నటుడు గిరిబాబు మృతి

ప్రజాపక్షం న్యూస్‌బ్యూరో/హైదరాబాద్

తెలుగు సినిమా విలక్షణ నటుడు గిరిబాబు కన్నుమూశారు. గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధ పడుతున్నారు. హైదరాబాద్ లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం సాయంత్రం తుది శ్వాస విడిచిపెట్టినట్టు వైద్యులు ధ్రువీకరించారని గిరిబాబు తనయుడు నటుడు రఘుబాబు పేర్కొన్నారు. గిరిబాబు 1946 జూన్ 8లో ప్రకాశం జిల్లా, రావినూతల గ్రామంలో జన్మించాడు. గిరిబాబు భార్య 2016 మే 12న మూత్రపిండాల వ్యాధితో మరణించారు. గిరిబాబు కొడుకులు రఘుబాబు (హాస్య నటుడు), బోసుబాబు ఉన్నారు. గిరిబాబుగా పేరొందిన ఈయన అసలు పేరు యర్రా శేషగిరిరావు. తెలుగు సినీ నటుడు, దర్శకుడు, నిర్మాత. గిరిబాబు సుమారు 4 దశాబ్దాలుగా దక్షిణ భారతదేశంలోని వివిధ భాషా చిత్రాలలో నటిస్తున్నారు .గిరిబాబు ఎక్కువగా విలన్ , హాస్యనటుడు, క్యారెక్టర్ ఆర్టిస్టు పాత్రలు పోషించారు. గిరిబాబుకు

తరువాయి 8లో

కొత్తగూడెం ఎయిర్‌పోర్టుకు

గ్రీన్ సిగ్నల్




సుజాతనగర్ వద్ద 667 ఎకరాలు గుర్తింపు

ఫలించిన ఎమ్మెల్యే కూనంనేని కృషి

ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏళ్లనాటి కల ఎట్టకేలకు సాకారం కానుంది. సుజాతనగర్ మండల పరిధిలో విమానాశ్రయ నిర్మాణానికి కేంద్ర విమానయాన శాఖ ఆమోదం తెలిపినట్లు తెలియవచ్చింది. సాధ్యం కాదనుకున్న ఎయిర్ పోర్టు కల ఎమ్మెల్యే కూనంనేని కృషితో కార్యరూపం దాల్చనుంది. దీంతో జిల్లావ్యాప్తంగా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. జిల్లాలోని పెనగడప,

తరువాయి 8లో



12

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జిగా సందీప్ నియామకం



ప్రతీ చిన్నారి రక్షణ సమాజ సమష్టి బాధ్యత

- వారి భద్రత, ఆరోగ్యం, విద్య ప్రభుత్వ ప్రధాన ప్రాధాన్యత
- మహిళా, శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క వెల్లడి
- ఘనంగా బాలల దినోత్సవం
- ఈనెల 19 నుంచి మరో పది జిల్లాలకు అల్పాహార పథకం విస్తరిస్తున్నట్లు ప్రకటన



ప్రజాపక్షం న్యూస్‌బ్యూరో /హైదరాబాద్

పిల్లలే దేశ భవిష్యత్తు అని రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. ప్రతి చిన్నారి రక్షణ సమాజ సమష్టి బాధ్యత అన్నారు. ప్రతి చిన్నారి భద్రత, ఆరోగ్యం, విద్య, సంతోషమే ప్రభుత్వ ప్రధాన ప్రాధాన్యత అన్నారు. భారత తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ 137వ జయంతిని పురస్కరించుకుని శనివారం బాలల దినోత్సవ వేడుకలను తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని బాబు జగ్జీవన్ రామ్ భవన్‌లో ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రి సీతక్క, హైదరాబాద్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ హాజరై చిన్నారులకు శుభాకాంక్షలు తెలిపారు. తొలుత చాచా నెహ్రూ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటంలో నెహ్రూ చేసిన త్యాగాలను, రాజ్యాంగ, ప్రజాస్వామ్య వ్యవస్థల నిర్మాణంలో ఆయన అందించిన సేవలను

తరువాయి 8లో



సంక్షేమంలో తెలంగాణే ఫస్ట్

- చేయూత పింఛన్లతో పేదలు ఆత్మగౌరవంతో బతికేలా ప్రభుత్వం ఆర్థిక భరోసా
- రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- ఖమ్మంలో లబ్ధిదారులకు కొత్త పెన్షన్ పత్రాలు, స్మార్ట్ రేషన్‌కార్డులు అందజేత

ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్

సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే తెలంగాణ అగ్రస్థానంలో ఉందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. చేయూత పింఛన్ల ద్వారా పేదలు ఆత్మగౌరవంతో బతికేలా ప్రభుత్వం ఆర్థిక భరోసా కల్పిస్తుందన్నారు. శనివారం ఖమ్మం భక్తరామదాసు కళాక్షేత్రంలో ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలో లబ్ధిదారులకు నూతన చేయూత పింఛన్లు, స్మార్ట్ రేషన్ కార్డులను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, ఖమ్మం నగర పాలక సంస్థ కమిషనర్ అభిషేక్ అగస్త్యలతో కలిసి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ పింఛన్లు, ఇందిరమ్మ ఇండ్ల కోసం వస్తున్న అనేక

తరువాయి 12లో

విదేశీయుల వివరాలు ఇవ్వకుంటే

కేసులు.. రూ.50 వేల జరిమానా!

ఫారం-3 సమర్పించని వారిపై హైదరాబాద్ పోలీసుల చర్యలు

ప్రజాపక్షం న్యూస్‌బ్యూరో/హైదరాబాద్

తమ ఇళ్లు, హోటళ్లు, లాడ్జీలు, ఇతర వసతి ప్రాంగణాల్లో బస చేసే విదేశీ పౌరుల వివరాలను నిర్దేశిత ఫారం3 ద్వారా సమర్పించని వారిపై హైదరాబాద్ నగర పోలీసు కమిషనర్ మహేష్ భగవత్ కొరడా ఝుళిపిస్తున్నారు. ఇమ్మిగ్రేషన్ అండ్ ఫారినర్స్ చట్టం 2025 నిబంధనల ఉల్లంఘనపై నగరంలోని నాలుగు పోలీస్‌స్టేషన్ల పరిధిలో మొత్తం పది కేసులు నమోదు చేశారు. వీటిలో ఎనిమిది కేసులను రాజీ చేసే

తరువాయి 12లో

ధాన్యాన్ని పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు

- పౌరసరఫరాల కమిషనర్‌గా నాగిరెడ్డి బాధ్యతల స్వీకరణ
- ధాన్యం కొనుగోళ్లు, మిల్లుల బకాయిలు, రేషన్ పంపిణీపై ప్రత్యేక దృష్టి

03

వచ్చేవారం పుతిన్, ట్రంప్, జిన్‌పింగ్

చరిత్రాత్మక భేటీ

అణ్వాయుధాలు,ఇరాన్ సమస్యలపై చర్చ



వాషింగ్టన్: వచ్చేవారం మూడు ప్రపంచ అగ్రదేశాల నాయకులమధ్య చరిత్రాత్మకమైన సమావేశం జరుగుతుందని వైట్‌హౌస్ ప్రకటించింది.చైనా రాధాని బీజింగ్‌లో నవంబరు 18–19 తేదీలలో ఆసియా–పసిఫిక్ ఆర్థిక సహకార సంస్థ(ఎపెక్) శిఖరాగ్ర సదస్సు సందర్భంగా రష్యా అధ్యక్షుడు వ్లాదిమీర్ పుతిన్,చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్‌లతో ట్రంప్ ఈ చరిత్రాత్మక సమావేశంలో పాలుపంచుకుంటారని వైట్‌హౌస్ అధికార ప్రతినిధి ఒలివియా వేల్స్ చెప్పారు.చైనా దక్షిణప్రాంత షెన్‌జెన్ నగరంలో 21 ఎపెక్ సభ్యదేశాలతో సమావేశం నిమిత్తం బుధవారం రాత్రికే ఆయన ఆ నగరానికి చేరుకుంటారు.గురువారంనాడు జిన్‌పింగ్‌తో ట్రంప్ ద్వైపాక్షిక సమావేశం జరుగుతుంది. 2025లో ట్రంప్

తరువాయి 12లో

ఆన్‌లైన్ ట్రేడింగ్ పేరుతో

రూ.12.31 కోట్ల మోసం!

- అధిక లాభాల ఆశ చూపి వ్యాపారికి టోకరా..
- వాట్సాప్ ద్వారా పరిచయం.. పలు బ్యాంకు ఖాతాలకు నగదు బదిలీ

08



పిజ్జాపై పైనాపిల్ వివాదం



పిజ్జాపై పైనాపిల్ ముక్కలు వేయడానికి నిరాకరించిన ఒక ఇటాలియన్ చెఫ్ ఉద్యోగం కోల్పోయిన ఘటన ఆస్ట్రేలియాలో చర్చనీయాంశంగా మారింది. పిజ్జాలో పైనాపిల్ కలపడం తమ దేశ ఆహార సంస్కృతిని అవమానించడమేనని ఆ చెఫ్ వాదించాడు. అయితే వినియోగదారుల అభిరుచులకు ప్రాధాన్యం ఇవ్వాల్సిందేనని రెస్టారెంట్ యాజమాన్యం స్పష్టం చేసింది. ఆస్ట్రేలియాలోని బ్రిస్బేన్ నగరంలో ఉన్న 'లా కోస్టా' రెస్టారెంట్‌లో డేవిడ్ టాంబురెల్లా అనే ఇటాలియన్ చెఫ్ ప్రధాన వంటవాడిగా పనిచేసేవాడు. ఒక ప్రత్యేక విందుకు వచ్చిన వినియోగదారుడు హామ్ (పంది మాంసం), పైనాపిల్ ముక్కలతో తయారుచేసిన పిజ్జాలను కోరాడు. అయితే టాంబురెల్లా అందుకు నిరాకరించాడు. ఇటాలియన్‌గా తనకు పిజ్జాపై పైనాపిల్ వేయడం సాంస్కృతికంగా అభ్యంతరకరమని చెప్పాడు. ఇలాంటి అభ్యర్థనను ఆయన నాలుగేళ్లలో మూడుసార్లు తిరస్కరించినట్లు ఆస్ట్రేలియా ఫెయిర్ వర్క్ కమిషన్ విచారణలో వెల్లడైంది. చివరకు 2026 మే 20న రెస్టారెంట్ యాజమాన్యం ఆయనను ఉద్యోగం నుంచి తొలగించింది. అయితే పైనాపిల్ వివాదమే తొలగింపునకు ఏకైక కారణం కాదని యాజమాన్యం తెలిపింది. సహోద్యోగులతో వ్యవహరించే తీరు, అనుచిత భాష ఉపయోగించడం, విధి నిర్వహణలో ప్రవర్తన వంటి ఇతర అంశాలనూ ప్రస్తావించింది. దీనిపై టాంబురెల్లా ఆస్ట్రేలియా ఫెయిర్ వర్క్ కమిషన్‌ను ఆశ్రయించి తన తొలగింపును సవాలు చేశాడు. అయితే ఉద్యోగం నుంచి తొలగించిన 21 రోజుల గడువు ముగిసిన తర్వాత ఆయన ఫిర్యాదు దాఖలు చేశాడు. ఆలస్యానికి అసాధారణ కారణాలు ఉన్నాయని కమిషన్ అంగీకరించలేదు. దీంతో ఆయన పిటిషన్‌ను తిరస్కరించింది. ఈ నిర్ణయం ద్వారా ఉద్యోగం నుంచి తొలగించడానికి యాజమాన్యం చెప్పిన కారణాలన్నీ సరైనవని కమిషన్ నిర్ధారించలేదు. ప్రస్తుతం టాంబురెల్లా మరో ఇటాలియన్ రెస్టారెంట్‌లో ప్రధాన చెఫ్‌గా పనిచేస్తున్నాడు. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, ఆ రెస్టారెంట్ మెనూలో పైనాపిల్ పిజ్జాకు చోటు లేదు!

బామ్మగారి సరదా..



జీవితంలో నెరవేరని కోరికలు చాలానే ఉంటాయి. అందులో విచిత్రం లేదు. అన్నీ, దాదాపు వందేళ్ల వయసులో ఒక బామ్మ తన కోరికను బయటపెట్టి అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది. వివరాల్లోకి వెలితే, 2017లో, దాదాపు వందేళ్ల వయసున్న నెదర్లాండ్స్‌కు చెందిన అన్నీ ఒకసారి పోలీస్ లాకప్‌లో ఉండాలనే తన కోరిక బయటపెట్టింది. వెంటనే ఆమె మేనకోడలు నెదర్లాండ్స్‌లోని నిజ్మెగెన్ పోలీసులను సంప్రదించింది. సాధారణంగా పౌరులకు నిర్బంధ విభాగంలోకి ప్రవేశించేందుకు అనుమతి ఉండదు. అయినప్పటికీ, మార్టెన్ అనే పోలీసు అధికారి అన్నీ కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశాడు. పోలీసులు అన్నీని ఇంటి నుంచి పోలీస్ స్టేషన్‌కు తీసుకువెళ్లారు. అక్కడ ఆమె చేతులకు బేడీలు వేశారు. ఆ తర్వాత కొద్దిసేపు ఆమెను ఒక లాకప్ గదిలో ఉంచారు. నిజానికి అన్నీ ఎప్పుడూ ఎలాంటి నేరానికి పాల్పడలేదు. పోలీస్ లాకప్‌లో ఉండే అనుభవం ఎలా ఉంటుందో తెలుసుకోవాలనే సరదా కోరిక మాత్రమే ఉంది. ఆమె కోరిక నెరవేరిన రోజు తీసిన ఫొటోల్లో అన్నీ చేతులకు బేడీలు వేసుకుని ఆనందంగా నవ్వుతూ కనిపించింది. లాకప్ గది లోపల కూడా ఆమె ముఖంలో చిరునవ్వే కనిపించింది. ఆమెకు ఇది జీవితంలో మరచిపోలేని ఒక చిన్న సాహసం. కొత్త అనుభవాలను ఆస్వాదించాలనే ఆసక్తికి వయసు అడ్డంకి కాదని అన్నీ తన సరదా సాహసంతో నిరూపించింది.

భయంగొలిపే 'సీ స్పైడర్స్'



అమెరికాలోని వాయువ్య పసిఫిక్ ప్రాంత సముద్ర జలాల్లో శాస్త్రవేత్తలు రెండు కొత్త 'సీ స్పైడర్' జాతులను గుర్తించారు. పేరులో 'స్పైడర్' (సాలీడు) ఉన్నప్పటికీ, ఇవి మన ఇళ్లలో కనిపించే సాలీడులు కావు. ఇవి సముద్రంలో జీవించే ప్రత్యేకమైన ఆర్థోపోడ్‌లు. ఈ కొత్త జీవుల శరీర నిర్మాణం చాలా విచిత్రంగా ఉంటుంది. పొడవైన కాళ్లు, చిన్న శరీరం, అసాధారణమైన ఆకృతి కారణంగా వాటిని చూసినవారికి హారర్ సినిమాలో కనిపించే చిన్న జీవుల్లా అనిపించవచ్చు. వాటి రూపం భయంకరంగా ఉన్నప్పటికీ, మనుషులకు అవి ప్రమాదకరమైనవి కావు. 'సీ స్పైడర్స్' సాధారణంగా సముద్ర పు అడుగుభాగంలో నివసిస్తూ చిన్న సముద్ర జీవులు, మృదువైన శరీరాలున్న జంతువులు వంటి వాటిని ఆహారంగా తీసుకుంటాయి. వాటి శరీర నిర్మాణం కూడా ప్రత్యేకమైనది. కొన్ని జాతుల్లో అంతర్గత అవయవాల పనుల్లో కాళ్లే ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి.

సునామికి, భూకంపానికీ సంబంధం ఏమిటి?



భూకంపాలు సంభవించిన ప్రతిసారీ, సముద్ర తీర ప్రాంతాల్లో సునామీ హెచ్చరికలు జారీ చేయడం, ముందస్తు చర్యలు చేపట్టడం చూస్తునే ఉన్నాం. భూకంపానికి, సునామికీ మధ్య ఉన్న సంబంధం ఏమిటనే ప్రశ్న ఇలాంటి సందర్భాల్లో తలెత్తడం సహజం. నిజానికి భూకంపాలు, సునామీల మధ్య గాఢమైన సంబంధం ఉంది, కానీ ప్రతి భూకంపం సునామీకి కారణం కాదు. సాధారణంగా సునామీలు సముద్ర గర్భంలో సంభవించే శక్తివంతమైన భూకంపాల వల్ల ఏర్పడుతాయి. ముఖ్యంగా భూమి టెక్టానిక్ ప్లేట్లు పరస్పరం ఢీకొనే ప్రాంతాల్లో సముద్రపు అడుగు భాగం ఒక్కసారిగా పైకిలేచినా లేదా కిందికి దిగినా, ఆ కదలిక సముద్ర జలాన్ని భారీ స్థాయిలో అస్తవ్యస్తంచేస్తుంది. ఈ ఆకస్మిక జల చలనం శక్తివంతమైన అలల శ్రేణిని సృష్టిస్తుంది. వాటినే సునామీ అలలు అంటారు. భూకంపం సంభవించే భూగర్భ స్థానాన్ని హైపోసెంటర్ అంటారు, దాని నేరు గా పైభాగంలో సముద్ర ఉపరితలంపై ఉన్న ప్రాంతం ఎపిసెంటర్. ఎపిసెంటర్ సముద్రంలో ఉండి, భూకంప తీవ్రత సాధారణంగా 7 లేదా అంతకంటే ఎక్కువగా ఉన్నప్పుడు, సునామీ సంభవించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. అయితే కేవలం తీవ్రతే కాదు. భూమి ఉపరితలంలో నిలువు దిశలో జరిగిన కదలిక కూడా ముఖ్యమైనది. సమాంతర పతనం ఎక్కువగా ఉన్న భూకంపాలు సాధారణంగా సునామీని ఉత్పత్తి చేయవు. కానీ నిలువు ఉపరితల మార్పు ఉన్నప్పుడు సముద్ర జల పరిమాణం ఒక్కసారిగా మారి మహా అలలు పుడతాయి. సముద్ర మధ్యలో ఈ అలలు తక్కువ ఎత్తుతో కానీ అత్యంత వేగంతో ప్రయాణిస్తాయి. అప్పుడే అవి విధ్వంసకర, రాకాసి అలలుగా రూపం దాలుస్తాయి. 2004 డిసెంబర్ 26 న భారత మహాసముద్రంలో సంభవించిన భారీ భూకంపం తర్వాత వచ్చిన సునామీ దీనికి ప్రముఖ ఉదాహరణ. సారాంశంగా, సముద్ర గర్భంలో జరిగిన శక్తివంతమైన, నిలువు భూమి కదలిక కలిగిన భూకంపాలే సునామీలకు ప్రధాన కారణం.

– బిఎస్ఎస్ మైత్రేయి

ఒవైసీ–ఆజాద్ కూటమి ప్రభావవంత మవుతుందా?

ఉత్తర ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్నవేళ రాష్ట్రంలో కొత్త కూటమి పొద్దుపొడిచింది. అది హైదరాబాద్ పునాదిగా పని చేస్తూ, దాని ఏకైక ఎంపి అసదుద్దీన్ ఒవైసీ ద్వారా ప్రాతినిధ్యం వహిస్తున్న అఖిలభారత మజ్లీస్ ఎ–ఇత్తెహాదుల్ ముస్లిమీన్(ఎఐఎం ఐఎం), దళిత నాయకుడు చంద్రశేఖర్ ఆజాద్ రావణ్ సొంత పార్టీ ఆజాద్ సమాజ్ పార్టీ(ఎఎస్‌పి) ఈ ఎన్నికల్లో ఐక్యంగా పోటీ చేసేందుకై గురువారం ప్రకటించిన 'సామాజిక్ పరివర్తన్ మోర్చా'. తమ కూటమి అసెంబ్లీలోని 403 సీట్లకు పోటీ చేస్తుందని, ఆజాద్ తమ ముఖ్యమంత్రి అభ్యర్థి అని ఒవైసీ ప్రకటించారు. కాగా తమ కూటమిలో చేరాల్సిందిగా ఇండియా కూటమి ప్రధాన పార్టీలైన సమాజ్‌వాది పార్టీ, కాంగ్రెస్‌లకు ఆజాద్ విజ్ఞప్తి చేయటం చిత్రంగా ఉంది. ఈ పార్టీలు పెద్ద సామాజిక తరగతులకు ప్రాతినిధ్యం వహిస్తున్నట్లు వాటి సామాజిక పునాది తెలియజేస్తున్నందున ఎన్నికల క్షేత్రం ఆసక్తిదాయకంగా మారనుంది. ఎందుకంటే, ఉత్తరప్రదేశ్ జనాభాలో దళితులు 21శాతం, ముస్లింలు 19శాతం – వెరసి 40 శాతం. ఈ సామాజిక తరగతులు ఈ రెండు పార్టీల వెనుక ఐక్యంగా ఉంటే త్రిముఖ పోటీల్లో సాంప్రదాయపార్టీలకు పెనునవాలు తప్పదు. కాని క్షేత్రస్థాయి పరిస్థితులు పూర్తి భిన్నం. అందువల్ల ఈ కొత్త పొత్తు ఏ రాజకీయ సముదాయానికి – బిజెపికా లేక ఇండియా కూటమికా – ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ఉపకారి అవుతుందనే చర్చలు, విశ్లేషణలు సాగుతున్నాయి. 2022లో జరిగిన గత ఎన్నికల్లో రాష్ట్రంలో ఆజాద్ సమాజ్ పార్టీకి ఒక్క శాతం లోపు ఓట్లు వచ్చాయి. ఎఐఎంఐఎం పరిస్థితీ అంతే. కాగా అఖిలేశ్ యాదవ్ నాయకత్వంలోని ప్రతిపక్షం కాంగ్రెస్‌తో, ఇతర చిన్న పార్టీలతో పొత్తు ప్రయత్నాలు చేస్తోంది. యాదవ్ వెనుకబడిన తరగతులు, దళితులు, మైనారిటీలను కలుపుకుని పిడిఏ నినాదంతో బలమైన ఐక్యతను నిర్మించుకున్నారు. బిజెపి విభజనవాదం, దుష్పరిపాలనను, బుల్‌డోజర్ దురంతాలను వ్యతిరేకించే – పైన ప్రస్తావించిన మూడు సామాజిక విభాగాలలోని వారు సమాజ్‌వాదిపార్టీ, కాంగ్రెస్ కూటమిని కోరుకుంటున్నారు. ఇప్పుడు ఒవైసీ, రావణ్‌లు ఆ కూటమినుంచి, అలాగే మాయావతి బిఎస్‌పి నుంచి రెండు పెద్ద సామాజిక తరగతులను విభజించి తాము లబ్ధిపొందాలని ఆశిస్తున్నారు. దేశమంతటా ముస్లింల రాజకీయవాణిగా ఎఐఎంఐఎంను పటిష్టం చేయాలన్న ఒవైసీ కోరిక. అందుకే బిహార్, మహారాష్ట్ర, బెంగాల్ తదితర రాష్ట్రాల్లో ముస్లిం జనాభా కేంద్రీకరించి ఉన్న ప్రాంతాల్లో ఎన్నికలప్పుడు హడావుడి చేసి కొందర్ని పోటీ చేయిస్తుంటాడు. గెలిచిన కొద్దిమందిలో పదవీకాలం ముగిసే వరకు పార్టీని అంటిపెట్టుకుని ఉన్నవారు అరుదు. ఎంఐఎం ఎన్నో కొన్ని ముస్లిం ఓట్లు చీల్చుతున్నందున అది పరోక్షంగా బిజెపికి ప్రయోజనం చేకూర్చుతున్నది. కాగా తన నగీనా నియోజకవర్గం, పశ్చిమ ఉత్తరప్రదేశ్ వెలుపలకు దళిత రాజకీయ పునాదిని విస్తరించాలన్నది చంద్రశేఖర్ ఆజాద్ ఆకాంక్ష. ఒకప్పుడు దళితులకు తిరుగులేని శక్తిగా ఎదిగిన మాయావతి బహుజన్ సమాజ్‌పార్టీ ప్రభావం, ఓటువాటా వరుస ఎన్నికల్లో గణనీయంగా తగ్గింది. మూడుసార్లు ముఖ్యమంత్రిగా ఏలుబడి సాగించిన ఆమెకు ఇప్పుడు అసెంబ్లీలో ఒకే సభ్యుడు ఉన్నాడు. పార్టీలో రెండవస్థానం ఎవరికి ఇవ్వాలో ఆమె గందరగోళంలో ఉన్నట్లు తన మేనల్లుడు ఆకాశ్ ఆనంద్‌ను పలుమార్లు నియమించి, తొలగించిన వైనం తెలియజేస్తోంది. దళితుల్లో మెజారిటీగా ఉన్న జాతవ్‌లు మాయావతి సామాజిక పునాది.దళితులందరికీ తాను నాయకుణ్ణి కావాలన్నది ఆజాద్ ప్రయత్నం. కాంగ్రెస్‌లో బలమైన దళితనేతగా ఎదుగుతాడనుకున్న ఆజాద్ అధిక ఆశలతో సొంతపార్టీ ఏర్పాటు చేసుకున్నాడు. తన పార్టీకి చివరన కన్షీరాం పేరు తగిలించుకున్నా కాలం కలిసి రాలేదు. ఆయన పార్టీకి తానొక్కడే ఎమ్మెల్యే. అందువల్ల ఎన్నికల ముందు ఏర్పడే ఇటువంటి కూటములు ముందునుంచీ తలపడుతున్న, స్థిరపడిన రాజకీయ పార్టీల్లో ఏదో ఒకదానికి నష్టం కలుగజేస్తాయి.

ఉత్తరప్రదేశ్‌లో తిరుగులేదనుకున్న బిజెపికి గత లోక్‌సభ ఎన్నికల్లో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఒకవైపు, ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ శాంతి–భద్రతలు, ప్రభుత్వ స్థలాల ఆక్రమణల తొలగింపు పేరుతో దళితులు, ముస్లింలపై ఎన్‌కౌంటర్లు, బుల్‌డోజర్ల ప్రయోగంతో, రెండోవైపున, ఓట్‌చోరీ ఆరోపణలతో ప్రజావ్యతిరేకత ఎదుర్కొంటున్న బిజెపిని అందరూ కలిసి వచ్చే ఎన్నిక ల్లో ఓడించాల్సి ఉండగా, ముస్లిం, దళితనాయకులిరువురు సొంత కూటమి ప్రకటించటం పరోక్షంగా బిజెపికి సహాయపడుతుంది. ఎంఐఎం ఒకవైపు బిజెపి విభజనవాద విధానాలను వ్యతిరేకిస్తూనే ఎన్నికల్లో ప్రజాతంత్ర శక్తులతో కలవకుండా ప్రతిపక్ష ఓట్లు చీల్చే ఎత్తుగడలవల్ల బిజెపి 'బి' టీంగా ఆరోపణకు గురవుతోంది.

ఎఐఎంఐఎం, ఆజాద్ సమాజ్ పార్టీ పొత్తు భారతీయ జనతా పార్టీ పాలనలో అన్యాయాలు అనుభవిస్తున్న సామాజిక తరగతుల ఓటర్లపై ఎటువంటి ప్రభావం చూపబోదని, దళితులు, ముస్లింలు, ఒబిసిలు, ప్రగతిశీల శక్తుల ఓట్లు చీల్చటానికి బిజెపి ప్రయత్నిస్తుందని ప్రజలు ముందునుంచే ఊహిస్తున్నారని సమాజ్‌వాదిపార్టీ, కాంగ్రెస్ నాయకులు వ్యాఖ్యానించటం గమనార్హం. అన్యాయం, అణిచివేత, విధ్వంసాలకు ప్రతీక అయిన బుల్‌డోజర్లను చూపి ఓట్లు అడుగుతున్న ముఖ్యమంత్రి యోగికి ఓటర్లు గర్వభంగం చేయకమానరు. ●

'ఆలస్యం చేస్తే... తర్వాత చింతించి లాభం లేదు'



డాక్టర్ అరుణ్ మిత్రా

భారతదేశం గూర్చి చర్చించేటప్పుడు, ప్రాథమికంగా విరుద్ధమైన రెండు భావజాలాలు ఇప్పుడు నేరుగా సంఘర్షణలో ఉన్న వాస్తవాన్ని గుర్తించాలి. ఒకటి ద్వేషం, విభజన, హింసపై వృద్ధి చెందుతున్నది. రెండవది సెక్యులరిజం, ప్రేమ, సామరస్యం, న్యాయమైన, సమసమాజ నిర్మాణం కోరుకుంటున్నది. అందువల్ల, ఈ రెండు భావజాలాల స్రవంతుల మధ్య ఘర్షణను మాత్రమే పరిశీలిస్తే సరిపోదు. ప్రస్తుతం అధికారంలో ఉన్న ఆర్ఎస్ఎస్ తోడ్పాటు పొందుతున్న మోదీ ప్రభుత్వం విధానాలు, రాజకీయ దృక్పథం గురించి కూడా పరిశీలించాలి.ఇందుకు గానుమనం అంతర్జాతీయంగా, మన దేశంలోపల సంభవిస్తున్న పరిణామాలను పరిశీలించటం అవసరం.

అమెరికాలో మధ్యంతర ఎన్నికల ఫలితాలు డోనాల్డ్ ట్రంప్‌ను గట్టి దెబ్బకొట్టాయి. ప్రతినిధుల సభ, సెనేట్ రెండింటిలోనూ డెమోక్రటిక్ పార్టీ తన స్థితిని పటిష్టం చేసుకుంది. ఇది ట్రంప్ తన విధానాల్లో అనేకం ముందుకు నెట్టటాన్ని కష్టం చేస్తుంది: ఆయన చర్యలను ప్రతిఘటించేందుకు ఎక్కువ అవకాశం కల్పిస్తుంది. ట్రంప్ ఇప్పుడు లేమ్–డక్ (లాంఛనప్రాయ) ప్రెసిడెంట్‌గా అభివర్ణించబడుతున్నాడు. అయితే ఆయనకున్న వీటో అధికారం విస్మరించరానిది. ఎన్నికల్లో ఆయనకు ఎదురుదెబ్బకు కారణమైన అనేక అంశాల్లో ఆయన మితవాద విధానాలకు ప్రజల నుంచి పెరుగుతున్న ప్రతిఘటన ముఖ్యమైంది. ఆశ్రిత పక్షపాత విధానాలకు ప్రతిఘటన కూడా అందులో ఉంది. రాజకీయ అధికారం – బడా వ్యాపారవర్గం మధ్య బంధం నుంచే ఆశ్రిత పక్షపాతం ఉద్భవిస్తుంది. మిచిగన్‌లో ముస్లిం డెమోక్రటిక్ అభ్యర్థి అబ్దుల్ సయీద్‌ను ఓడించేందుకు భారీగా వెచ్చించిన ధనం ఆ బంధానికి నిదర్శనం. అయినా వారి ప్రయత్నాలు విఫలమైనాయి.

అదేవిధంగా, బ్రెజిల్‌లో ఇటీవలి ఎన్నికల్లో తమ తొత్తు ఫ్లెయిర్ బోల్సనారో విజయం కోసం అమెరికా అధ్యక్షుడు చేయని ప్రయత్నం లేదు. పెద్ద ఎత్తున ధనం వెచ్చించినా, మీడియాపై, టెక్నాలజీపై పలుకుబడి ఉపయోగించినా – ఆ ప్రయత్నాలు విఫలమైనాయి. ట్రేడ్‌యూనియన్ నాయకుడు లూయిజ్ ఇనాసియో లులా డ సిల్వా బ్రెజిల్ అధ్యక్షునిగా మరోసారి ఎన్నికైనారు. బోల్సనారో గెలిచి ఉంటే బ్రెజిల్ ఆర్థిక విధానాల్లో, రాజకీయ దృక్పథంలో పెద్ద మలుపు వచ్చి ఉండేది. బ్రిక్స్ వంటి సంస్థలు బలహీనపడేవి. అమెరికా పొరుగున ఒక పెద్ద దేశం అమెరికా నుంచి ఒత్తిడి ఉన్నప్పటికీ స్వతంత్ర రాజకీయ పంథా అనుసరించటం చిన్న విషయం కాదు.

బ్రెజిల్ ఒంటరి ఉదాహరణ కాదు. సెర్బియాలో కూడా యువతరం ప్రజాస్వామిక సమీకరణ, ఎన్నికల్లో పాల్గొనటం ద్వారా, 14ఏళ్లుగా నిరంకుశ, అవినీతి పాలన సాగిస్తున్న అధ్యక్షుడు అలెగ్జాండర్ ఉసిక్‌ను ఓడించారు. బల్గేరియాలో కూడా ప్రభుత్వం మారింది. ఈలోపు ఫ్రాన్స్, అల్బేనియా, జర్మనీ, ఇంకా అనేక ఐరోపా దేశాల్లో యువకులు, కార్మికులు తమ హక్కుల కోసం, ప్రజా సంక్షేమ చర్యల కోసం, ప్రజాతంత్ర సంస్థల పరిరక్షణ కోసం పెద్ద సంఖ్యలో వీధుల్లోకి వస్తున్నారు.

భారతదేశం కూడా అటువంటి పరిణామాలే చూస్తున్నది. పోలీసులు తీవ్రమైన నిర్బంధ చర్యలకు ఒడిగట్టినప్పటికీ, యువతరం జంతర్‌మంతర్ వద్ద భారీ ప్రదర్శనలు జరిపింది.లక్షల మంది పాల్గొన్నారు. అణచివేత చర్యలను ఎదుర్కొన్నారు. ఇండియా కూటమి బ్యానర్ కింద ప్రతిపక్షపార్టీలు ప్రజాస్వామ్య పరిరక్షణ బాధ్యత తీసుకున్నాయి. పాలక పార్టీ ఫాసిస్టు ధోరణులను సవాలు చేస్తున్నవి. ఓట్ చోరీకి వ్యతిరేకంగా ముఖ్యంగా నవంబర్ 1న రాంలీలా మైదాన్‌లో జనసమీకరణ గొప్పగా విజయవంతమైంది. ప్రజాస్వామిక రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, ప్రగతిశీల మేధావులు – తాము దేశాన్ని ఏ దిశగా తీసుకెళ్ళాలనుకుంటున్నారో ఇప్పుడు స్పష్టంగా ఎంచుకోవాలి. ఇండియా కూటమిలో భాగస్వాములుగా ఉన్న పార్టీలు మహా సంపన్నుల ప్రయోజనాల కోసం పనిచేస్తున్న ప్రభుత్వాన్ని అధికారం నుంచి దించేందుకు ఐక్యతను పటిష్టం చేసుకోవాలి. దాని కార్పొరేట్ (విదేశీ, స్వదేశీ) అనుకూల విధానాలకు, సమాజాన్ని విభజించి దేశ భిన్నత్వాన్ని, ఐక్యతను, సమగ్రతను విచ్ఛిన్నం చేసే విధానాలకు వ్యతిరేకంగా నిరంతరం, నిలకడగా పోరాటం చేయాలి. నితీశ్ కుమార్, చంద్రబాబునాయుడు ప్రజల తీర్పుకు ద్రోహం చేయకుండా ఉన్నట్లయితే మోదీ ప్రభుత్వం 2024 ఎన్నికల్లోనే అధికారం కోల్పోయేది. రాజకీయంగా ఎన్ని కుతంత్రాలు చేసినా ఈ ప్రభుత్వం వచ్చే ఎన్నికల్లో తిరిగి అధికారంలోకి రావటం కష్టం అనే సూచనలు కనిపిస్తున్నాయి.

> *సంకుచిత రాజకీయ లేదా ఎన్నికల పరిగణనల కారణంగా రానున్న ఎన్నికల్లో ఐక్యతను ప్రదర్శించటంలో ప్రతిపక్షం విఫలమైతే, ఫాసిస్టు శక్తులు తిరిగి అధికారంలోకి వస్తే, మార్టిన్ నీమొల్లర్ ప్రసిద్ధమైన పదాలు బాధాకరంగా ప్రాసంగికమవుతాయి: ''వారు (నాజీ సైనికులు) ముందుగా సోషలిస్టుల కోసం వచ్చారు. నేను సోషలిస్టును కానందున నేను మాట్లాడలేదు. ఆ తర్వాత ట్రేడ్ యూనియనిస్టుల కోసం వచ్చారు – నేను ట్రేడ్ యూనియనిస్టును కానందున మాట్లాడలేదు. తర్వాత యూదుల కోసం వచ్చారు – నేను యూదును కాదు కాబట్టి మాట్లాడలేదు. ఆ తర్వాత వారు నా కోసం వచ్చారు – నా కోసం మాట్లాడటానికి అక్కడ ఎవ్వరూ లేదు.''*

అయితే ఈ శక్తుల ప్రమాదాన్ని తక్కువ అంచనా వేయరాదు. వాటికి వ్యతిరేకంగా ఎన్ని ర్యాలీలు, ప్రదర్శనలు, బహిరంగ సభలు నిర్వహించినా ఈ శక్తులతో నిర్ణయాత్మక పోరాటం ఎన్నికల్లో చేయాల్సి ఉంటుంది. అందువల్ల 2027 ఆరంభంలో అసెంబ్లీ ఎన్నికలు జరిగే రాష్ట్రాల్లో ఎన్నికల వ్యూహాలపై ఇండియా కూటమి తక్షణం సీరియస్‌గా చర్చలు ప్రారంభించాలి. పెద్ద పార్టీలు సంకుచిత రాజకీయ గణాంకాలకు అతీతంగా చిన్న పార్టీలను కలుపుకు పోయే సర్దుబాటు చూపాలి. కలిసికట్టుగా పనిచేయటం, అందర్నీ వెంట తీసుకుపోవటం తక్షణావసరం.

ఇండియా కూటమి ఎన్నికల ఏర్పాటు దశను దాటి విశ్వసనీయమైన ప్రత్యామ్నాయంగా ఆవిర్భవించాలి. భారతదేశ విదేశాంగ విధానం, దేశీయ ఆర్థిక విధానాలు, సామాజిక న్యాయం, లింగ సమానత్వం, వ్యవసాయం, విద్య, ఆరోగ్యం, ఉపాధి తదితర కీలక అంశాలపై సమగ్రమైన ప్రత్యామ్నాయ కార్యక్రమం రూపొందించాలి. ఈ కార్యక్రమాన్ని మీటింగులు, సమావేశాలకు పరిమితం చేయకుండా ప్రతి ఒక్కరి వద్దకు తీసుకెళ్లాలి, విస్తృతంగా ప్రచారం ఇవ్వాలి. ఇండియా కూటమి భాగస్వామ్య పార్టీల్లో అనేక ఆకాంక్షలు, అభిప్రాయాలు ఉంటాయి. అయితే వాటన్నిటినీ సమన్వయపరిచి దేశ విస్తృత ప్రయోజనాల దృష్ట్యా స్థూల ఏకాభిప్రాయంతో కనీస ఉమ్మడి కార్యక్రమం రూపొందించాలి.

ఈ పోరాటంలో విజయం కచ్చితంగా సాధ్యమే. అయితే ఎడతెగని ప్రయత్నం, రాజకీయ పరిపక్వత, అన్నిటికీ మించి ప్రయోజనం మమేకత అవసరం. అంతర్జాతీయ రాజకీయ దృశ్యంలో మార్పు వస్తున్నది. మనదేశంలో కూడా మోదీ ప్రభుత్వ ప్రభావం క్రమంగా తగ్గుతున్నది. అన్నిటికన్నా ముఖ్యంగా యువతరం రాజకీయ దృక్పథం, ఆలోచనలో సానుకూలమైన మార్పు వస్తున్నది. పెరుగుతున్న ప్రజాస్వామిక చైతన్యం ఆశాభావానికి ముఖ్యమైన వనరు. ఈ చైతన్యాన్ని ప్రోదిచేయటం, ఉమ్మడి కనీస కార్యక్రమం ద్వారా ప్రజాతంత్ర శక్తుల ఐక్యతను, ప్రతిఘటనను పటుతరం చేయటం, ప్రజల్లో పెరుగుతున్న అసంతృప్తిని శక్తివంతమైన ప్రజాతంత్ర ఉద్యమంగా పరివర్తన గావించటం ఇప్పటి అవసరం. ఈ అవకాశం చేజారటాన్ని మనం అనుమతించరాదు.

అమెరికా కార్పొరేట్ రంగంలో 'గూఢచర్య ప్రేమాయణం' కలకలం

అతిపెద్ద అమెరికన్ కంపెనీ ఎన్‌విడియా సిఇఒగా ఒక వెలుగువెలిగిన జెన్సెన్ హుయాంగ్ అదృష్టం వారం రోజుల్లోనే తిరగబడింది. ఆయన గత బుధవారం తన సిఇఒ పదవికి, బోర్డ్ సభ్యత్వానికి రాజీనామా చేశారు. తాత్కాలిక సిఇఒగా ఉపాధ్యక్షురాలు కొలెట్ క్రెస్ నియమితులైనారు. ఈ ఆకస్మిక పరిణామాలకు కారణం – చైనా యువతి అలైస్ లీతో ఆరోపించబడిన జెన్సెన్ వివాహేతర సంబంధం. ఆమె చైనా గూఢచారి అనే అభియోగం. ఆమెకు జెన్సెన్ తమ చిప్ కంపెనీ సాంకేతిక రహస్యాలు వెల్లడించి ఉంటారనే అనుమానం. వారిరువురి సంబంధం వెల్లడైనాక 4 ట్రిలియన్ డాలర్ల ఎన్‌విడియా కంపెనీ షేర్ ధరలు గణనీయంగా పడిపోయాయి. లక్షల కోట్ల సంపద ఆవిరైంది. పారిశ్రామిక ప్రపంచంలో ఇటువంటివి కొత్తకాకపోయినా 'గూఢచర్యం' ఆరోపణ హైటెక్ పరిశ్రమలో, అమెరికా భద్రతా వ్యవస్థలో కలకలం సృష్టించింది. అసలేం జరిగింది?

ఇది అమెరికా–సోవియట్ యూనియన్‌ల మధ్య ప్రచ్ఛన్న యుద్ధకాలంలోలాగా ఆశ్చర్యం గొలిపే గూఢచారి కథ.

ఒక గూఢచారి గోప్యంగా వచ్చారు – ఆమె ఎవరో ఏమిటో ధృవీకరణ జరిగేలోపే డిటెక్టివ్ కథల్లో లాగా చీకటిలోకి అదృశ్యమైంది. ఒక చైనా జాతీయురాలు ఆకస్మికంగా తెరపైకి వచ్చింది; ప్రపంచంలో అత్యంత విలువైన కంపెనీ ముఖ్య కార్యనిర్వహణాధికారి, దాని వ్యవస్థాపకుల్లో ఒకరైన జెన్సెన్ హుయాంగ్ హృదయం దోచుకుంది.

జెన్సెన్ హుయాంగ్ జీవితంలోకి ఏదో అసాధారణ ఉనికి సంభవించినట్లు దాదాపు సంవత్సరంగా అనుమానాలు సూచిస్తున్నాయి. ఆ అందమైన చైనా కార్పొరేట్ ఎగ్జిక్యూటివ్ యువతి అట్లాంటిక్‌లో పలు చోట్ల ఉన్నతస్థాయి కార్పొరేట్ సమావేశాలు, పరిశ్రమ రహస్య సంభాషణల సమయంలో జెన్సెన్‌తో ఉన్నట్లు కనిపించారా?



సింగపూర్, తైవాన్‌లలో పరిశ్రమ సమావేశాల్లో జెన్సెన్ హుయాంగ్ పక్క సీట్లో ఆయన కన్నా ఎంతో పిన్న వయస్కురాలైన స్త్రీ కూర్చోవటం కనిపించింది. ఆ తర్వాత తైపేలో జెన్సెన్ సీనియర్ల స్థాయి అతిథులకు ఇచ్చిన డిన్నర్ నుంచి ఆయన కారులో వెళ్లిపోవటం ఫోటోలు తీశారు. ఆయన సహచరిగా ఉన్న హుయాంగ్ లీ అనే స్త్రీ ఉన్నతస్థాయిలో ఉన్నట్లు ధృవీకరణ జరిగింది. ఇంకా లోతుగా వాకబు చేయగా, హుయాంగ్ లీ గూర్చి మరికొన్ని విషయాలు తెలిశాయి. హుయాంగ్ లీ అంత కుముందు చైనీస్ జర్నలిస్టుగా పనిచేశారు. త్వరలోనే ఫైనాన్స్ పరిశ్రమలో ఎగ్జిక్యూటివ్‌గా మారారు. ఆ తర్వాత హై టెక్నాలజీ క్లౌడ్ కంప్యూటింగ్ కంపెనీ, 7 రోడ్స్‌లో కీలకమైన వ్యక్తిగా అవతారమెత్తారు. అత్యంత క్లిష్టమైన డిజిటల్ గేమ్స్ అభివృద్ధిలో నైపుణ్యంగల కంపెనీ అది. ఇందు కు ఉన్నతస్థాయి సెమీకండక్టర్లు అవసరం. అత్యున్నత స్థాయి చిప్‌మేకర్స్ వద్దనే అవి లభ్యమవుతాయి. తదుపరి కథ ప్రచ్ఛన్నయుద్ధం కాలంలో లీ క్యారీ నవల్లోని మిస్టరీని తలపిస్తోంది. గేమింగ్ కంపెనీ పేరు మెగాస్పీడ్ డేటా సర్వీసెస్ కంపె

దేశ నిర్మాణంలో గిగ్ వర్కర్ల భాగస్వామ్యం కీలకం



- రూ.5 లక్షల ప్రమాద బీమా.. రూ.10 లక్షల ఆరోగ్య బీమా
- ప్రతి లావాదేవీపై ఒక శాతం భవిష్యత్ భద్రతకు జమ
- రెస్ట్ జోన్‌లు, ప్రత్యేక బోర్డు, గుర్తింపు కార్డులు
- తెలంగాణ గిగ్ వర్కర్ల సామాజిక భద్రత సంక్షేమ పథకం ప్రారంభోత్సవంలో రాహుల్ గాంధీ

ప్రజాపక్షం న్యూస్ బ్యూరో/హైదరాబాద్ : గిగ్ కార్మికులకు భద్రత, భరోసా కల్పించే దిశగా తెలంగాణ ప్రభుత్వం కీలక అడుగు వేసింది. ప్రమాదం జరిగినప్పుడు ఆర్థిక ఇబ్బందులు ఎదురుకాకుండా రూ.5 లక్షల ప్రమాద బీమా, రూ.10 లక్షల ఆరోగ్య బీమా కల్పించడంతోపాటు, భవిష్యత్ భద్రత కోసం ప్రతి లావాదేవీపై ఒక శాతం మొత్తాన్ని జమ చేసే విధానంతో ప్రత్యేక సంక్షేమ చట్టాన్ని తీసుకొచ్చింది. ఈ చట్టం అమలుకు కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ శనివారం హైదరాబాద్‌లోని జయభేరి గ్రౌండ్‌లో శ్రీకారం చుట్టారు. ముందుగా మాదాపూర్ శిల్పారామం నుంచి సభ ప్రాంగణం వరకు వేలాది మంది గిగ్ వర్కర్లతో కలిసి రాహుల్ గాంధీ బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, టిపిసిసి అధ్యక్షులు బి.మహేష్‌కుమార్ గౌడ్, పలువురు మంత్రులు, తెలంగాణ గిగ్ అండ్ ప్లాట్‌ఫామ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు షేక్ సలావుద్దీన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో రాహుల్ గాంధీ ప్రసంగిస్తూ దేశ నిర్మాణంలో గిగ్ వర్కర్ల భాగస్వామ్యం కీలకమని పేర్కొన్నారు. గిగ్ వర్కర్లకు ప్రమాద బీమా, ఆరోగ్య బీమాతోపాటు హైదరాబాద్‌తో సహా రాష్ట్రంలోని అన్ని నగరాల్లో వైఫై సౌకర్యంతో కూడిన విశ్రాంతి కేంద్రాలు (రెస్ట్ జోన్‌లు) ఏర్పాటు చేయనున్నట్లు రాహుల్ గాంధీ తెలిపారు. డెలివరీలు, రైడ్‌లు, ప్రతి లావాదేవీకి సంబంధించిన పూర్తి వివరాలు కార్మికుల మొబైల్ ఫోన్‌లలో అందుబాటులో ఉండేలా డేటాపై హక్కు కల్పిస్తున్నట్లు చెప్పారు. ప్రతి డెలివరీ, లావాదేవీపై ఒక శాతం మొత్తాన్ని గిగ్ వర్కర్ల భవిష్యత్ భద్రత కోసం ప్రత్యేక బోర్డులో జమ చేసే విధానం తీసుకొస్తున్నట్లు వెల్లడించారు. అనంతరం ఆ మొత్తాన్ని కార్మికుల బ్యాంకు ఖాతాలకు చేరేలా చర్యలు చేపడతామన్నారు. గిగ్ వర్కర్లకు పింఛన్, సామాజిక భద్రత కల్పించాలని, వారిని కేవలం కార్మికులుగా కాకుండా భాగస్వాములుగా చూడాలన్నదే కాంగ్రెస్ విధానమని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు.

గిగ్ వర్కర్లు బానిసలనేది బిజెపి భావజాలం..

'21వ శతాబ్దంలో రెండు రకాల భావజాలాలు ఉన్నాయి. ఒక భావజాలం బిజెపి, ఆర్ఎస్ఎస్‌లది. వారు గిగ్ వర్కర్లను వెట్టి చాకిరీ చేసే కూలీలుగా మార్చాలని కోరుకుంటున్నారు. వారు 24 గంటలు పని చేయాలని, వారి రక్తం, చెమట చిందించాలని, ప్రమాదాల్లో గాయపడాలని, దెబ్బలు తినాలని, చనిపోవాలని, అణచివేయబడాలని వారు కోరుకుంటున్నారు, కానీ పూర్తి లాభం మాత్రం బిలియనీర్లకు దక్కాలి. అంబానీ, అదానీలకు దక్కాలి, ఉబర్, ఓలాలకు దక్కాలి, వారి కష్టానికి తగిన ఫలితం, ప్రయోజనం వారికి దక్కకూడదు అని వారు అనుకుంటున్నారు' అని పేర్కొన్నారు. 'రెండో భావజాలం కాంగ్రెస్ పార్టీది, నా భావజాలం. గిగ్ వర్కర్లు ఈ దేశానికి పునాది. కార్మికులు ఈ దేశానికి పునాది, ఆధారం. ఇది ఒక భాగస్వామ్యం. గిగ్ వర్కర్లను భాగస్వాములుగా చేయాలని, వారిని రక్షించాలని మేం కోరుకుంటున్నాం. వారికి భద్రత, రక్షణ కల్పించాలని మేం భావిస్తున్నాం. ఇవే ఆ రెండు భావజాలాలు. ఒకవైపు గిగ్ వర్కర్లకు అండగా నిలబడిన కాంగ్రెస్ పార్టీ వారికి బీమా ఇస్తోంది, ప్రతి లావాదేవీలో వారి కోసం డబ్బును ఖాయం చేస్తోంది, వారికి విశ్రాంతి తీసుకునే స్థలాన్ని ఇస్తోంది, వారిని భాగస్వాములుగా చేయడానికి ప్రయత్నిస్తోంది' అని అన్నారు. 'గిగ్ వర్కర్లు భయపడాల్సిన పని లేదు. తెలంగాణ ప్రభుత్వం, రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మొత్తం గిగ్ వర్కర్లకు అండగా నిలబడ్డాయి. మేము గిగ్ వర్కర్లను భాగస్వాములుగా చేస్తాం. గిగ్ వర్కర్ల కుటుంబాల విద్య, ఆరోగ్యం పూర్తి బాధ్యతను తీసుకోవడానికి ప్రయత్నిస్తాం. మేం చేయగలిగినంత సహాయం చేస్తాం. గిగ్ వర్కర్లు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు' అని రాహుల్ గాంధీ భరోసా ఇచ్చారు. గిగ్ వర్కర్లు తమకు పూర్తి మద్దతు ఇచ్చారని ఆయన తెలిపారు.

హామీని నిలబెట్టుకున్నాం: సిఎం రేవంత్‌రెడ్డి

భారత్ జోడో యాత్ర సందర్భంగా రాహుల్ గాంధీ గిగ్ వర్కర్లకు ఇచ్చిన హామీని తెలంగాణ ప్రభుత్వం అమలు చేసిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రత్యేక చట్టంతోపాటు గిగ్ వర్కర్ల కోసం ప్రత్యేక బోర్డు, గుర్తింపు కార్డులు, ప్రత్యేక నంబర్లు అందించే విధానం తీసుకొచ్చామని తెలిపారు. ప్రతి గిగ్ వర్కర్‌కు రూ.5 లక్షల జీవిత బీమా, ఆరోగ్యశ్రీ ద్వారా రూ.10 లక్షల ఆరోగ్య బీమా కల్పిస్తున్నట్లు చెప్పారు. నవంబర్ 14న మాజీ ప్రధాని నెహ్రూ జయంతి సందర్భంగా రాహుల్ గాంధీ చేతుల మీదుగా ఈ చట్టం అమలుకు శ్రీకారం చుట్టడం ఆనందంగా ఉందన్నారు. గిగ్ వర్కర్లకు చట్టబద్ధమైన రక్షణ కల్పించడంలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.

కార్మికుల సంక్షేమానికి పెద్దపీట: మంత్రి వివేక్

రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ మేరకు గిగ్ వర్కర్ల సంక్షేమం, భద్రత కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక చట్టాన్ని తీసుకొచ్చిందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. కార్మికుల హక్కులు, గౌరవం, సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని చెప్పారు. గిగ్ వర్కర్లకు చట్ట బద్ధమైన రక్షణ కల్పించడం ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. కార్యక్రమంలో ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క, టిపిసిసి అధ్యక్షుడు బి.మహేష్‌కుమార్ గౌడ్, తెలంగాణ గిగ్ అండ్ ప్లాట్‌ఫామ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు షేక్ సలావుద్దీన్, పలువురు మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, గిగ్ వర్కర్లు పాల్గొన్నారు.



సమస్యలకు పరిష్కారాలే ప్రగతిశీల రాజకీయాలకు పునాది

- ఎఐ నియంత్రణ, గిగ్ వర్కర్ల హక్కులు, పర్యావరణ పరిరక్షణపై అంతర్జాతీయ ప్రతినిధుల చర్చ

ప్రజాపక్షం న్యూస్ బ్యూరో/హైదరాబాద్ : ప్రజల దైనందిన సమస్యలకు ఆచరణాత్మక పరిష్కారాలు చూపుతూ, మారుతున్న సామాజిక పరిస్థితులకు అనుగుణంగా వినూత్న ఆలోచనలను అమలు చేసినప్పుడే ప్రగతిశీల రాజకీయాలు బలోపేతమవుతాయని వివిధ దేశాల రాజకీయ ప్రతినిధులు అభిప్రాయపడ్డారు. భారత్ సమ్మిట్‌లో భాగంగా శనివారం నిర్వహించిన 'ఇన్నోవేటివ్ ఐడియాస్ ఫర్ ప్రోగ్రెసివ్స్' ప్యానెల్ చర్చకు ప్రవీణ్ చక్రవర్తి మోడరేటర్‌గా వ్యవహరించారు. నార్వే, థాయిలాండ్, ఈక్వెడార్, బ్రెజిల్ ప్రతినిధులు తమ దేశాల రాజకీయ అనుభవాలను పంచుకున్నారు. ఈక్వెడార్‌కు చెందిన వెరోనికా మాట్లాడుతూ ప్రజాస్వామ్య ఉద్యమాలు క్షేత్ర స్థాయి నుంచే ప్రారంభం కావాలని, రాజ్యాంగ రూపకల్పనలో మహిళలు, విద్యార్థులు, పర్యావరణవేత్తలు, ఉపాధ్యాయుల భాగస్వామ్యం కీలకమని పేర్కొన్నారు. ప్రకృతికి హక్కులు కల్పించడం, మైనింగ్ వల్ల నీటి వనరులకు కలిగే ముప్పుపై ప్రజా ఉద్యమాల ద్వారా ప్రభుత్వ నిర్ణయాలను ప్రభావితం చేసిన ఉదాహరణలను వివరించారు.

నార్వే ప్రతినిధి ఓవిండ్ మాట్లాడుతూ జీవన వ్యయం, ఇంధన ధరలు, ఆరోగ్య సేవల్లో జాప్యం వంటి సమస్యలకు ప్రాధాన్యమిస్తూ ప్రజల అవసరాలకు అనుగుణంగా విధానాలు రూపొందించాలని సూచించారు. థాయిలాండ్‌కు చెందిన కుంతీరా మాట్లాడుతూ ఫ్యూచర్ ఫార్వర్డ్, మూవ్ ఫార్వర్డ్ పార్టీలు రద్దయినా ప్రజా ఉద్యమాన్ని కొనసాగించామని, రాజకీయ పార్టీలతో పాటు ప్రజా సంఘాలు, ఉద్యమాలు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. బ్రెజిల్ ప్రతినిధులు వాట్సాప్, సోషల్ మీడియా ద్వారా ప్రజలను సమీకరించిన ఎన్నికల ప్రచార అనుభవాలను వివరించారు. చర్చలో కృత్రిమ మేధస్సు (ఎఐ) ప్రభావం, దాని నియంత్రణపై ప్రధానంగా చర్చించారు. యువత ఉపాధి అవకాశాలపై ఎఐ ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకొని తగిన నిబంధనలు రూపొందించాలని వక్తలు సూచించారు. డేటా సెంటర్ల వల్ల విద్యుత్, నీటి వినియోగం పెరగకుండా పర్యావరణ పరిరక్షణకు చర్యలు తీసుకోవాలన్నారు. భారత్‌లో సుమారు 1.5 కోట్ల మంది గిగ్ వర్కర్లు ఉండగా, వారి హక్కులు, ఉద్యోగ భద్రత, సామాజిక రక్షణకు విధానాలు అవసరమని పేర్కొన్నారు. వాతావరణ మార్పులు, మైనింగ్, ప్రకృతి వనరుల పరిరక్షణ, వలసలు, సంక్షేమ వ్యవస్థలతో పాటు పార్లమెంటరీ కమిటీలు, స్థానిక సంస్థలు, ప్రజా సంఘాలను విధాన నిర్ణయాల్లో భాగస్వాములను చేయాలని ప్రతినిధులు అభిప్రాయపడ్డారు. ప్రజల గొంతుకకు ప్రాధాన్యమిస్తూ నిరంతరం క్షేత్రస్థాయిలో పనిచేసినప్పుడే ప్రగతిశీల రాజకీయాలకు ప్రజాదరణ పెరుగుతుందని స్పష్టం చేశారు.

సమాఖ్య స్ఫూర్తికి కేంద్రం తూట్లు



- 'భారత్ సమ్మిట్' చర్చాగోష్ఠిలో వక్తల ధ్వజం
- నిధుల కోత, బిల్లుల తొక్కివేతతో రాష్ట్రాల హక్కులకు విఘాతం

ప్రజాపక్షం న్యూస్ బ్యూరో/హైదరాబాద్ : దేశ రాజ్యాంగ మౌలిక సూత్రమైన 'సహకార సమాఖ్య' (కోఆపరేటివ్ ఫెడరలిజం) విధానాన్ని కేంద్ర ప్రభుత్వం కాలరాస్తోందని పలువురు మేధావులు, రాజకీయ నేతలు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. నిధుల కేటాయింపులో వివక్ష, గవర్నర్ల ద్వారా రాష్ట్ర బిల్లుల తొక్కివేత, లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన (డీ లిమిటేషన్) వంటి చర్యలు రాష్ట్రాల స్వయంప్రతిపత్తికి పెను ప్రమాదంగా మారాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. 'భారత్ సమ్మిట్–2026'లో భాగంగా శనివారం 'తెలంగాణ అభ్యుదయం సహకార సమాఖ్య పాలన' అనే అంశంపై జరిగిన చర్చాగోష్ఠిలో వక్తలు కేంద్రాన్ని నిలదీశారు.

సమాఖ్యకు సుప్రీంకోర్టే రక్షణ: ప్రొఫెసర్ గణేష్ దేవీ

సమావేశంలో ప్రముఖ సామాజికవేత్త, రచయిత ప్రొఫెసర్ గణేష్ దేవీ మాట్లాడుతూ అంబేద్కర్, నెహ్రూల దార్శనికతతో రూపుదిద్దుకున్న భారత సమాఖ్య వ్యవస్థ ప్రస్తుతం ప్రమాదంలో పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రాల ఆదాయ వనరులను కేంద్రం కట్టడి చేస్తోందని, రాష్ట్ర జాబితాలోని ప్రాథమిక విద్య, పరీక్షల నిర్వహణలోనూ అనవసరంగా జోక్యం చేసుకుంటోందని విమర్శించారు. ఈ విషయంలో తెలంగాణ విద్యా విధానం ఆదర్శంగా నిలుస్తోందని ప్రశంసించారు.

రాజ్యాంగం ప్రకారం సమాఖ్య వ్యవస్థకు సుప్రీంకోర్టే అసలైన రక్షణగా నిలుస్తుందన్నారు. 'ఒకే దేశం ఒకే ఎన్నిక' వంటి అంశాలు తెరపైకి వచ్చినప్పుడే న్యాయస్థానాలు స్వచ్ఛందంగా జోక్యం చేసుకుని అడ్డుకోవాల్సిందని అభిప్రాయపడ్డారు. ఆర్టికల్ 370 రద్దు సమాఖ్య స్ఫూర్తికి తగిలిన పెద్ద దెబ్బ అని, లోక్‌సభ స్థానాలు పెంచడం కంటే రాజ్యసభను బలోపేతం చేసే దిశగా సంస్కరణలు ఉండాలని ఆయన సూచించారు.

'కిల్ స్విచ్'లతో ఎన్నికల వ్యవస్థలో కేంద్రీకరణ: ఆదిత్య మెహతా

విశ్రాంత ఐఎఎస్ అధికారి ఆదిత్య మెహతా మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణ రాష్ట్రాల పరిధిలోని అంశమైనప్పటికీ, సాంకేతికత పేరుతో కేంద్రం చేతిలో 'కిల్ స్విచ్' ఉండేలా వ్యవస్థలను మార్చడం సమాఖ్య వ్యవస్థను బలహీనపరచడమేనని వ్యాఖ్యానించారు. పంచాయతీరాజ్ సంస్థలకు నిధులు, విధులు బదిలీ చేయడంలో రాష్ట్రాలు వెనుకాడుతున్నాయని, దీనివల్ల క్షేత్ర స్థాయి వికాసం ఆగిపోతోందని ఆయన చెప్పారు. లోక్‌సభ స్థానాలను పెంచితే పార్లమెంటులో

ఎంపిల ప్రాధాన్యం తగ్గిపోతుంది : మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి

సమావేశంలో నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ''ప్రజలతో ఎన్నుకోబడిన అసెంబ్లీ ఆమోదించిన బిల్లులను గవర్నర్లు ఆమోదించకుండా తొక్కిపెడితే రాష్ట్రాలకు దిక్కెవరు? తమిళనాడు గవర్నర్ వ్యవహారంలో సుప్రీంకోర్టు గడువు విధిస్తూ ఇచ్చిన తీర్పును ఆ తర్వాత వెనక్కి తీసుకోవడం సమాఖ్య వ్యవస్థకు తీవ్ర ముప్పుగా పరిణమించింది. డీలిమిటేషన్ పేరుతో లోక్‌సభ స్థానాలను 542 నుంచి 840కి పెంచితే పార్లమెంటులో ఎంపిల ప్రాధాన్యం తగ్గిపోతుంది. ఇప్పుడే 542 మందిలో ఎంపిలకు మాట్లాడే అవకాశం దక్కడం లేదు. సీట్లు పెంచితే అధికార కేంద్రీకరణ పెరిగి, రాష్ట్రాల శక్తి నిర్వీర్యమవుతుంది'' అని ఆయన హెచ్చరించారు. కేంద్రం వరి, మొక్కజొన్న వంటి పంటలకు కనీస మద్దతు ధర (ఎంఎస్‌పి) ప్రకటించి చేతులు దులుపుకుంటోందని విమర్శించారు.

గిరిజనుల హక్కులను కాలరాస్తున్నారు: జార్ఖండ్ మంత్రి శిల్పి నేహా

జార్ఖండ్ మంత్రి శిల్పి నేహా టిర్కీ మాట్లాడుతూ తమ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం రూ.1.36 లక్షల కోట్ల బొగ్గు రాయల్టీ బకాయి పడిందని తెలిపారు. ఎంఎండిఆర్ చట్ట సవరణ ద్వారా బొగ్గు గనులపై కేంద్రమే నేరుగా పన్నులు విధించేలా మార్పులు చేయడం వల్ల జార్ఖండ్‌కు ఏటా రూ.10 వేల కోట్ల నష్టం వాటిల్లుతోందని చెప్పారు. యుపిఎ హయాంలో ప్రవేశపెట్టిన 'పీసా' చట్టం ద్వారా గిరిజన గ్రామ సభలకు దక్కిన అధికారాలను ప్రస్తుతం ఒడిశాలోని నియంగిరి, ఛత్తీస్‌ఘడ్‌లోని హస్దేవ్ అడవుల విషయంలో కాలరాస్తున్నారని విమర్శించారు.

కాంగ్రెస్ ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ 'వికసిత్ భారత్', 'తెలంగాణ రైజింగ్–2047' లక్ష్యాలు నెరవేరాలంటే కేంద్ర, రాష్ట్రాల మధ్య సమన్వయం అవసరమన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీకి అనుకూలంగా లేని రాష్ట్రాలపై నిధులు, జలాల పంపిణీలో వివక్ష చూపడం తగదని హితవు పలికారు. కార్యక్రమానికి ఆలిండియా ప్రొఫెషనల్స్ కాంగ్రెస్ (ఎఐపిసి) చైర్మన్, మాజీ ఎంపి మధు యాష్కి గౌడ్ సమన్వయకర్త (మోడరేటర్)గా వ్యవహరించారు.

యువత రాజకీయాల్లోకి రావాలి

- మంత్రి అజారుద్దీన్



ప్రజాపక్షం న్యూస్ బ్యూరో/హైదరాబాద్: దేశ భవిష్యత్తును నిర్దేశించడంలో యువత కీలక పాత్ర పోషించాలని, ఇందుకు పెద్ద ఎత్తున రాజకీయాల్లోకి రావాలని రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ పిలుపునిచ్చారు. రాజకీయాల్లోకి వచ్చే వారు నిరంతర అధ్యయనం ఎంతో ముఖ్యమని, సమాజంలో మంచిచెడులను విశ్లేషించుకునేందుకు ప్రాథమిక విద్య అవసరమని సూచించారు. 'భారత్ సమ్మిట్'లో భాగంగా హైదరాబాద్‌లోని హైటెక్స్‌లో రెండో రోజు శనివారం ''తెలంగాణ అభ్యుదయం ,యువత, రాజకీయాలు'' అనే అంశంపైన చర్చాగోష్ఠి నిర్వహించారు. ఈ చర్చకు యువజన కాంగ్రెస్ ఇన్‌చార్జ్ మనీష్ శర్మ సమన్వయ కర్తగా వ్యవహరించారు. ఈ సందర్భంగా అజారుద్దీన్ మాట్లాడుతూ క్రీడాకారుని కంటే రాజకీయ నాయకునిగానే దేశంలోని విభిన్న ప్రాంతాలు, ప్రజల సమస్యలను లోతుగా తెలుసుకునే అవకాశం తనకు లభించిందన్నారు. ఇటీవల కాలంలో యువత ప్రజా సమస్యలపై స్పందిస్తూ వీధుల్లోకి రావడం ఆరోగ్యకరమైన పరిణామమని అభిప్రాయపడ్డారు. గతంతో పోలిస్తే క్రికెట్లో మౌలిక సదుపాయాలు మెరుగుపడ్డాయని, అయితే హాకీ, ఫుట్‌బాల్ వంటి ఇతర క్రీడలకు, ముఖ్యంగా గ్రామీణ, జిల్లా స్థాయి క్రీడాకారులకు మరింత ప్రోత్సాహం అవసరమన్నారు. ఆర్థిక ఇబ్బందులు, కుటుంబ బాధ్యతల కారణంగా ఎందరో ప్రతిభావంతులైన క్రీడాకారులు మధ్యలోనే ఆటలకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వారికి హైదరాబాద్లో వసతి, ప్రయాణ ఖర్చులు, మెరుగైన శిక్షణ అందిస్తే అద్భుతాలు సృష్టిస్తారన్నారు.

క్రీడలు ఉపాధి మార్గం: జితేందర్ రెడ్డి

క్రీడలను కేవలం వినోదంగా కాకుండా యువత అభివృద్ధి, ఉపాధి కల్పన, నాయకత్వ లక్షణాలను పెంపొందించే సాధనంగా తెలంగాణ ప్రభుత్వం చూస్తోందని ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి జితేందర్ రెడ్డి తెలిపారు. గత ప్రభుత్వం క్రీడలకు కేవలం రూ.50, రూ 100 కోట్లు మాత్రమే కేటాయిస్తే, ప్రస్తుత ప్రభుత్వం ఏకంగా రూ.650 కోట్ల బడ్జెట్‌ను కేటాయించిందన్నారు.

విద్యార్థి ఎన్నికలతోనే భావి నాయకులు: ఎంపి అనిల్ కుమార్ యాదవ్

కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో విద్యార్థి సంఘాల ఎన్నికలను తప్పనిసరి చేయాలని రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్ డిమాండ్ చేశారు. పాఠశాల స్థాయి నుంచే ఎన్నికల ప్రక్రియపై అవగాహన కల్పిస్తే విద్యార్థులు స్థానిక, జాతీయ సమస్యలను అర్థం చేసుకోవడంతో పాటు భవిష్యత్తులో సమర్థవంతమైన రాజకీయ నాయకులుగా ఎదుగుతారని అభిప్రాయపడ్డారు.

చట్టసభల్లో యువతకు చోటు దక్కాలి: ఎంపి వంశీకృష్ణ గడ్డం

యువత తమ కలలను సాకారం చేసుకునేందుకు సమాన అవకాశాలు, నైపుణ్య శిక్షణ ఎంతో అవసరమని పెద్దపల్లి ఎంపి వంశీకృష్ణ గడ్డం అన్నారు. చట్టసభలు, కీలక నిర్ణయాలు తీసుకునే వేదికల్లో యువత గళం వినిపించేలా ప్రోత్సహించాలని కోరారు.

లోక్‌సభలో యువ ఎంపిల ప్రాతినిధ్యం తగ్గడం ఆందోళనకరం: బ్రిజేంద్ర సింగ్

ఎఐసీసీ ఉపాధ్యక్షుడు బ్రిజేంద్ర సింగ్ మాట్లాడుతూ 1957లో లోక్‌సభలో 25–40 ఏళ్ల వయసున్న ఎంపీలు 34 శాతం ఉండగా, 2024 నాటికి 11 శాతానికి తగ్గిందని ఆందోళన వ్యక్తం చేశారు. విశ్వవిద్యాలయాల్లో విద్యార్థి ఎన్నికలు తగ్గడం వల్లనే కొత్త నాయకత్వం రావడం లేదన్నారు.

అమరవీరుల స్ఫూర్తితో ఉద్యమాలు ఉధృతం



- పెరుగుతున్న కమ్యూనిస్టుల ప్రభావాన్ని తట్టుకోలేని పాలకులు
- మేకల రవి సంతాప సభలో సిపిఐ నేతలు పల్లా, కూనంనేని

ప్రజాపక్షం/వరంగల్ : అమరవీరుల స్ఫూర్తితో ఉద్యమాలను ఉధృతం చేయాలని సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పిలుపునిచ్చారు. శనివారం వరంగల్ నగరం శివ నగర్‌లోని రామాలయ కళ్యాణ మండపంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు, మాజీ జిల్లా కార్యదర్శి మేకల రవి సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా మేకల రవి చిత్ర పటానికి పల్లా వెంకట్ రెడ్డి, కూనంనేని సాంబశివరావు, రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు తదితరులు ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం సిపిఐ వరంగల్ జిల్లా కార్యదర్శి షేక్ బాష్ మియా అధ్యక్షతన జరిగిన సంతాప సభలో పార్టీ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ అమరవీరుల స్ఫూర్తితో కార్మిక, కర్షక హక్కుల పరిరక్షణ కోసం రాబోయే రోజుల్లో ఉద్యమాలను మరింత ఉధృతం చేయాలని సూచించారు. బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం, భూస్వామ్య దోపిడీకి వ్యతిరేకంగా ప్రాణాలర్పించిన భారత కమ్యూనిస్టు పార్టీ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని, ఈ క్రమంలో వరంగల్ జిల్లాలో 40 ఏండ్లుగా నిస్వార్థంగా ఒకే జెండా కింద పనిచేసిన మేకల రవి మృతి పార్టీకి తీరని లోటు అని అన్నారు. పేదలను సమీకరించి భూ పోరాటాలు నిర్వహించి భూకబ్జాదారులను, అనేక కేసులను ఎదుర్కొని అనేక కాలనీలు నిర్మించి పేదలకు సిపిఐ నాయకత్వంలో ఇండ్ల స్థలాలు ఇప్పించారని కొనియాడారు. రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ నేడు దేశ వ్యాప్తంగా కమ్యూనిస్టుల ఉద్యమాలకు ప్రాధాన్యత పెరిగిందని, ప్రజలకు కమ్యూనిస్టుల పట్ల, వారి పోరాటాల పట్ల అభిమానం పెరుగుతున్నదని చెప్పారు. రాష్ట్రంలో ఆర్టిపిసి ఎన్నికలలో గెలుపొందిన ఎంప్లాయీస్ యూనియన్ ప్రభావాన్ని తగ్గించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తున్నదని అన్నారు. రేపు జరిగే కార్పొరేషన్ ఎన్నికల్లో కూడా సిపిఐని గెలిపించటానికి కృషి చేయాలని కోరారు. వరంగల్ నగరంలో అనేక కాలనీల నిర్మాణంలో ఎంతో పట్టుదలతో ముందుకు సాగిన మేకల రవి పేదలకు ఇండ్ల స్థలాలు ఇప్పించడంలో ప్రధాన భూమిక పోషించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.విజయసారథి, కర్రె భిక్షపతి, నేదునూరి జ్యోతి, సీనియర్ నాయకులు టి.వెంకట్రాములు, రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్, తోట మల్లికార్జున రావు, తోట భిక్షపతి, జిల్లా సహాయ కార్యదర్శులు పనాస ప్రసాద్, దండు లక్ష్మణ్, సిపిఎం నాయకులు దుర్గయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు సిలువేరు శ్రీనివాస్, మేకల రవి సతీమణి రేణుక, కుమార్తెలు వైష్ణవి, శ్వేత పాల్గొన్నారు.

ధాన్యం పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు

- పౌరసరఫరాల కమిషనర్‌గా నాగిరెడ్డి బాధ్యతల స్వీకరణ
- ధాన్యం కొనుగోళ్లు, మిల్లుల బకాయిలు, రేషన్ పంపిణీపై ప్రత్యేక దృష్టి


ప్రజాపక్షం న్యూస్ బ్యూరో/హైదరాబాద్ : ప్రభుత్వ ధాన్యం ప్రతి గింజకూ లెక్క ఉండాలని, మిల్లులకు అప్పగించిన ధాన్యాన్ని పక్కదారి పట్టించినా, తప్పుడు లెక్కలు చూపినా కఠిన చర్యలు తప్పవని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ నూతన కమిషనర్ వై. నాగిరెడ్డి స్పష్టం చేశారు. రైతుల ప్రయోజనాలను కాపాడుతూ ధాన్యం కొనుగోళ్లు సజావుగా నిర్వహించడం, కొనుగోలు చేసిన ధాన్యాన్ని త్వరగా మిల్లులకు తరలించడం, నిల్వలపై పారదర్శక లెక్కలు నిర్వహించడం తన ప్రాధాన్యతలని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్‌గా, పౌరసరఫరాల సంస్థ వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్‌గా, తూనికలు కొలతల శాఖ కంట్రోలర్‌గా వై.నాగిరెడ్డి శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడిన ఆయన.. ధాన్యం కొనుగోళ్లలో సరైన తూకం, పారదర్శక రికార్డులు, రైతులకు సకాలంలో చెల్లింపులు జరిగేలా చూడాలని ఆదేశించారు. ప్రజాపంపిణీ వ్యవస్థను మరింత బలోపేతం చేసి అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. రేషన్ కార్డుల్లో తప్పుల సవరణ, కొత్త దరఖాస్తుల పరిష్కారాన్ని వేగవంతం చేయడంతో పాటు నిత్యావసర సరుకుల అక్రమ నిల్వలు, బ్లాక్ మార్కెటింగ్‌ను అరికడతామన్నారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ పంపిణీలో అక్రమాలు జరగకుండా పర్యవేక్షిస్తామని పేర్కొన్నారు. తూనికలు, కొలతల్లో మోసాలకు తావులేకుండా పెట్రోల్ బంకులు, ప్యాకేజీ వస్తువులపై తనిఖీలు చేపడతామన్నారు. అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని, తప్పుడు నివేదికలు, నిర్లక్ష్యం, ఉద్దేశపూర్వక జాప్యాన్ని సహించబోమని స్పష్టం చేశారు. రైతులు, రేషన్ కార్డుదారులు, వినియోగదారుల ప్రయోజనాలే లక్ష్యంగా పారదర్శకత, జవాబుదారీతనంతో శాఖ పనిచేయాలని నాగిరెడ్డి సూచించారు.

విద్యార్థి సంఘాలతో సిఎం చర్చించాలి

- ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మణికంఠ రెడ్డి, కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ డిమాండ్

**ప్రజాపక్షం న్య

హక్కులపై బాలలకు అవగాహన



ప్రజాపక్షం/మందమర్రిः బాలబాలికలు తమ హక్కులపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ఎలాంటి సమస్యలు ఎదురైనా భయపడకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యా యులు, అధికారుల దృష్టికి తీసుకురావాలని జిల్లా పంచాయతీ అధికారి కిషన్ సూచించారు. శనివారం బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని మందమర్రి మండలం పొన్నారం గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో సర్పంచ్ పెంచాల మధు అధ్యక్షతన ప్రత్యేక బాల గ్రామసభ నిర్వహించారు. తొలుత జిల్లా పంచాయతీ అధికారి కిషన్ విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి బాలల దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. బాలల హక్కులు, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు సంబంధించిన చట్టాలు, బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థా లు, బాల నేరస్థుల చట్టం తదితర అంశాలపై విద్యార్థులకు వివరించారు. బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపు నిస్తూ విద్యార్థులు, హాజరైన వారితో బాల్య వివాహాల నిరోధక ప్రతిజ్ఞ చేయించారు.ఉపసర్పంచ్ అమృత, పంచాయతీ కార్యదర్శి హరీష్, వార్డు సభ్యులు సంకె శ్రీనివాస్, సూరిమిళ్ల పద్మ, వంశీ, విద్యా కమిటీ చైర్మన్ గోగు సుమలత, పాఠశాల ఉపాధ్యాయులు, ఫీల్డ్ అసిస్టెంట్ ఈద లింగయ్య, అంగన్‌వాడీ టీచర్లు రజిత, విద్యార్థులు, పాల్గొన్నారు.

జర్నలిస్టుల సంక్షేమానికి కాంగ్రెస్ సర్కార్ అండ

ప్రజాపక్షం/జైపూర్ः జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల పరిరక్షణకు రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం, పార్టీ అండగా నిలుస్తుందని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చల్ల విశ్వంభర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం జైపూర్ మండల కేంద్రంలో టియుడబ్ల్యుజె–ఐజెయు జిల్లా కార్యవర్గ సభ్యుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు, జైపూర్ జర్నలిస్టు జెఎసి చైర్మన్ దుస్స అవినాష్ భూమన్నను కాంగ్రెస్ నాయకులు శాలువాతో సత్కరించారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో జర్నలిస్టుల పాత్ర కీలకమన్నారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు, గృహ నిర్మాణం, ప్రెస్‌క్లబ్ భవనం తదితర సమస్యలను ప్రజాప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని కాంగ్రెస్ నాయకులు హామీ ఇచ్చారు. తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్న యూనియన్ నాయకులకు, జర్నలిస్టులకు అవినాష్ భూమన్న కృతజ్ఞతలు తెలుపుతూ, జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు కూన భాస్కర్, అంజనగౌడ్, ఉపసర్పంచ్ ఇరిగిరాల శ్రవణ్, నాయకులు అంబాలా సంపత్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నరేంద్రాచార్య స్వామి దర్శన ఏర్పాట్లు పరిశీలించిన ఎమ్మెల్యే



ప్రజాపక్షం /కాగజ్‌నగర్ः జగద్గురువులు నరేంద్రాచార్య స్వామి ఆశీస్సులు పొందేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలిరావాలని సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు పిలుపునిచ్చారు. సోమవారం జరగనున్న జగద్గురువులు నరేంద్రాచార్య స్వామి దర్శన కార్యక్రమం నేపథ్యంలో శనివారం కాగజ్‌నగర్ పట్టణంలోని సిర్పూర్ పేపర్ మిల్లు గ్రౌండ్‌లో సభా ప్రాంగణం, మండప ఏర్పాట్లను కాగజ్‌నగర్ డిఎస్పి వహిదుద్దీన్‌తో కలిసి ఆయన పర్యవేక్షించారు.సిర్పూర్ నియోజకవర్గం నుంచే కాకుండా పక్కనే ఉన్న ఆసిఫాబాద్, మహారాష్ట్ర నుంచి కూడా భక్తులు భారీగా తరలివస్తారని పేర్కొన్నారు. ఇబ్బందులు కలగకుండా దర్శన ఏర్పాట్లతో పాటు పార్కింగ్, ఇతర మౌలిక సౌకర్యాలను కల్పిస్తున్నామని తెలిపారు. రూరల్ సిఐ కుమారస్వామి, పీఠ నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ భారత్ సమ్మిట్‌లో కాంగ్రెస్ ఇన్‌చార్జి ఆడే గజేందర్



ప్రజాపక్షం/నేరడిగొండ: హైదరాబాద్‌లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన అంతర్జాతీయ భారత్ సమ్మిట్ 2026 సదస్సులో బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ఆడే గజేందర్ పాల్గొన్నారు. 70 దేశాల ప్రతినిధులు హాజరైన ఈ సదస్సులో ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం, ఆర్థిక అభివృద్ధి, యువత భవిష్యత్తు, మహిళా సాధికారత, పర్యావరణ పరిరక్షణ తదితర అంశాలపై జరిగిన చర్చల్లో పాల్గొని అంతర్జాతీయ అభివృద్ధి నమూనాలను తెలుసుకునే అవకాశం లభించిందని ఆయన పేర్కొన్నారు. నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం

ఎంపిఒ గంగాసాగర్ రెడ్డి

ప్రజాపక్షం/నేరడిగొండ: నేరడిగొండ మండలం లక్కంపుర ఆశ్రమ బాలికల పాఠశాలను శనివారం ఎంపిడిఓ గంగాసాగర్ రెడ్డి తనిఖీ చేసి విద్యార్థుల భోజన నాణ్యతను పరిశీలించారు. ఆరోగ్య పాఠశాల ప్రాముఖ్యతను వివరించి, ఉపాధ్యాయులకు తగు సూచనలు చేశారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. పంచాయతీ కార్యదర్శి సునీల్ కుమార్, సర్పంచ్ సుజాత గంగాధర్, గ్రామస్థులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో బాలల దినోత్సవ వేడుకలు

ప్రజాపక్షం/దిలావర్‌పూర్ ः దిలావర్‌పూర్ మండల కేంద్రంతో పాటు గుండంపల్లి గ్రామంలో సర్పంచ్ రమణారెడ్డి,అంగన్వాడీ కేంద్రంలో అంగన్‌వాడీ టీచర్ కళ ఆధ్వర్యంలో శనివారం బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. భారత తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన ఈ వేడుకల్లో చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ముందుగా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పిల్లలకు వివిధ ఆటలు,పోటీలు నిర్వహించడంతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. చిన్నారులు తమ ప్రతిభను ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు.

అర్హులైన వారికి పెన్షన్ అందేలా కృషి

ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి

ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ ः నిర్మల్ నగరంలోని ఎఫ్ఎస్‌సీఎస్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన నూతన చేయూత పెన్షన్ల మంజూరు ఉత్తర్వుల పంపిణీ కార్యక్రమానికి బీజేఎల్పీ నేత,నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి హాజరై, అర్హులైన లబ్ధిదారులకు పెన్షన్ మంజూరు ఉత్తర్వులను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి గారు మాట్లాడుతూ పెన్షన్లు అందక ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న వృద్ధులకు నూతన పెన్షన్ల మంజూరుతో ఎంతో ఊరట లభించిందని అన్నారు. అయితే ఇంకా అనేకమంది అర్హులైన లబ్ధిదారులకు పెన్షన్లు అందాల్సి ఉందని పేర్కొన్నారు.కేవలం కుటుంబంలో కారు ఉందని, కుమారుడికి ఉద్యోగం ఉందనే కారణాలతో అర్హులైన వృద్ధులకు పెన్షన్లు నిరాకరించడం సరైన విధానం కాదని అన్నారు. కుమారుడికి ఉద్యోగం ఉన్నంత మాత్రాన తల్లిదండ్రులను పోషిస్తున్నాడని భావించలేమని,అనేక కుటుంబాల్లో వృద్ధ తల్లిదండ్రులు తమ అవసరాల కోసం ఇబ్బందులు పడుతున్నారని వివరించారు.ఈ సమస్యలన్నింటినీ అసెంబ్లీ వేదికగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్లు అందేలా తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పెన్షన్లు రాని అర్హులైన లబ్ధిదారుల సమస్యలను ప్రభుత్వం మరోసారి పరిశీలించి, వారికి న్యాయం చేయాలని కోరుతానని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్ అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్యే ఇంద్రకరణ్ రెడ్డి,మేడిసేమ్మ రాజు,కౌన్సిలర్స్ గంజి రాజు ,విట్టల్ ,సాత్విక్, అర్జున్,ఈశ్వర్,మనీషా శశాంక్,సురేందర్ నాయకులు జమాల్,అనిల్,హరీష్,నగర అధ్యక్షులు సాయి,భరత్,అధికారులు, పాల్గొన్నారు



బాధిత కుటుంబానికి సిఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

ప్రజాపక్షం/రామాయంపేట: అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందిన కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును కాంగ్రెస్ పార్టీ నాయకులు అందజేశారు. మండల పరిధిలోని ఆర్.వెంకటాపూర్ గ్రామానికి చెందిన వై.రాజిరెడ్డి (బంగ్లా) ఇటీవల అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందారు. వైద్య ఖర్చుల నిమిత్తం 25వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును శనివారం గ్రామ సర్పంచు వెంకుగారి ఉమా సంజీరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బండారి మహేందర్‌రెడ్డి, ఉపసర్పంచ్ అనురాధ నరేష్‌లు బాధితునికి అందజేశారు. వార్డు సభ్యులు రేవతి గట్టయ్య, నాగరాణి రాజాగౌడ్, అక్షిత అంతోష్, కుమార్‌సాగర్‌లు పాల్గొన్నారు.



అందని మిషన్ భగీరథ నీళ్లు గ్రామస్తుల అవస్థలు



ప్రజాపక్షం/పెంబి ः పెంబి గ్రామ పంచాయతీ పరిధిలో మిషన్ భగీరథ తాగునీరు రాక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నీటి సమస్యపై ఇప్పటికే పలు మార్లు వార్తలు ప్రచురితమైనప్పటికీ సంబంధిత అధికారులు కనీసం స్పందించడం లేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రోజువారీ అవసరాలకు నీళ్లు లేక తీవ్ర అవస్థలు పడుతున్నామని వారు తెలిపారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని హిందీ గ్రామ ప్రజలు కోరుతున్నారు.

రహదారులపై ధాన్యం ఆరబెట్టి ప్రమాదాలు సృష్టించొద్దు

ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ హెచ్చరిక



ప్రజాపక్షం/పాపన్నపేట : రహదారులపై ధాన్యం ఆరబెట్టి వాహనదారుల ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టవద్దని పాపన్నపేట ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ రైతులకు సూచించారు. రహదారులు వాహనాల రాకపోకల కోసమేనని, ధాన్యం ఆరబెట్టేందుకు కాదని స్పష్టం చేశారు. రహదారులపై ధాన్యం ఆరబెట్టి ప్రమాదాలకు కారణమైతే సంబంధిత వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శనివారం యూసుఫ్‌పేట వద్ద రహదారిపై ధాన్యం ఆరబెడుతున్న రైతులకు ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ అవగాహన కల్పించి పలు సూచనలు చేశారు. రహదారులపై ధాన్యం కుప్పలు పోయ డం, ధాన్యం ఆరబెట్టడం వల్ల వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయంకలుగుతుందని తెలిపారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో రహదారిపై ఆరబెట్టిన ధాన్యం వాహనదారులకు సరిగా కనిపించక ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. ద్విచక్ర వాహనదారులు ధాన్యంపై ప్రయాణించే క్రమంలో అదుపుతప్పి కిందపడితే ప్రాణాపాయం సంభవించే ప్రమాదం ఉందని పేర్కొన్నారు.పంటను కాపాడుకునే క్రమంలో ఇతరుల ప్రాణాలకు ముప్పు కలిగించవద్దని రైతులకు హితవు పలికారు. రహదారులకు దూరంగా పొలాల్లో లేదా ఇతర అనువైన ప్రదేశాల్లోనే ధాన్యం ఆరబెట్టుకోవాలని సూచించారు. రహదారులపై ధాన్యంఆరబెట్టిప్రమాదాలకు కారణమైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు. సూచనలు పాటిస్తూ రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించాలని ఆయన కోరారు. ప్రాణ భద్రతను దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ బాధ్యతగావ్యవహరించాలని కోరారు.

యాసంగిలో ఆరుతడి పంటల వైపు రైతులు!

జిల్లా వ్యవసాయ అధికారి అసం రవి, ఉద్యానవన అధికారి శ్రీధర్ పిలుపు



ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ ः రాబోయే యాసంగి 2026 సీజన్‌లో వరి సాగును పూర్తిగా నివారించి,తక్కువ నీటితో పండే ఆరుతడి పంటలను సాగు చేయాలని జిల్లా వ్యవసాయ అధికారి అసం రవి, జిల్లా ఉద్యానవన,పట్టు పరిశ్రమ అధికారి శ్రీధర్ రైతులకు పిలుపునిచ్చారు.ఎల్ నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశాలు,భూగర్భ జలాలు తగ్గిపోతున్న నేపథ్యంలో రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని సూచించారు.శనివారం రాష్ట్ర వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి ఆధ్వర్యంలో నిర్వహించిన దృశ్య మాధ్యమ సమావేశం నిర్మల్ మండలం అక్కాపూర్ రైతు వేదికలో వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులతో పంటల మార్పిడిపై సమీక్ష నిర్వహించారు. వరి పంటకు అధిక నీరు అవసరమవుతుందని,సాగునీటి కొరతను దృష్టిలో పెట్టుకుని యాసంగిలో వరి సాగు విస్తీర్ణాన్ని సున్నాకు పరిమితం చేసే లక్ష్యంతో ప్రభుత్వం చర్యలు చేపడుతోందని తెలిపారు.వరికి బదులుగా శనగ, జొన్న, మొక్కజొన్న, కుసుమ, సజ్జ, పెసర, మినుము, పొద్దుతిరుగుడు, నువ్వులు వంటి పంటలను సాగు చేయాలని సూచించారు. నేల స్వభావం,నీటి లభ్యతను బట్టి కూరగాయలు, ఉద్యానవన పంటలను కూడా సాగు చేయవచ్చని పేర్కొన్నారు.ఆరుతడి పంటలు, కూరగాయల సాగుపై ఆసక్తి ఉన్న రైతులు గ్రామ వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించి పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. పంటల మార్పిడి వివరాల నమోదుకు ప్రభు త్వం ప్రత్యేక అంతర్జాల అనువర్తనాన్ని అందుబాటులోకి తీసుకురానుందని తెలిపారు.రైతులకు అవసరమైన విత్తనాలు, వ్యవసాయ పరికరాలను రాయితీపై అందించే అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఎపిడి నిర్మల్, సహాయ వ్యవసాయ సంచాలకులు రాజశేఖర్ రెడ్డి, వ్యవసాయ అధికారులు వసంతరావు (నిర్మల్), వినోద్ (సోన్),వలువురు వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

బాలల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక వేదిక

నవంబర్ 16న మెదక్ కలెక్టరేట్‌లో పిల్లల ప్రజావాణి

ప్రజాపక్షం/మెదక్ : బాలల హక్కుల పరిరక్షణతో పాటు వారి సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకు ఈ నెల 16న మెదక్ సమీకృత కలెక్టరేట్ లో ప్రత్యేకంగా పిల్లల ప్రజావాణి నిర్వహించనున్నట్లు మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ తెలిపారు. కలెక్టరేట్‌లో ప్రత్యేక డెస్క్ ఏర్పాటు చేసి బాలల నుంచి వినతులు, ఫిర్యాదులు స్వీకరించనున్నట్లు తెలిపారు.బాలలపై హింస వంటి సమస్యలపై సంబంధిత శాఖల అధికారులు స్పందించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటారని చెప్పారు. ఫిర్యాదుల స్వీకరణలో పిల్లల గోప్యత, భద్రతకు ప్రాధాన్యత ఇస్తామని, బాలలు తమ సమస్యలను స్వేచ్ఛగా తెలియజేసి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ కోరారు.

తెలంగాణ ఉద్యమకారుడు ఆడెపు మృతి

ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సంతాపం



ప్రజాపక్షం/నేరడిగొండ: నేరడిగొండ మండలం కుమారి గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ పిఏసిఎస్ ఉపాధ్యక్షుడు ఆడెపు హనుమయ్య శుక్రవారం రాత్రి మృతి చెందారు. శనివారం ఆయన అంతక్రియలు ఘనంగా నిర్వహించారు. హనుమయ్య మృతి పట్ల బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఉద్యమంలో ఆయన సేవలను కొనియాడుతూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

బాలల సంరక్షణకు ప్రత్యేక ఏర్పాట్లు

మున్సిపల్ చైర్‌పర్సన్ రాధిక భూపతిరాజు



ప్రజాపక్షం/మెదక్ : మెదక్ జిల్లా కేంద్రంలోని నూతన బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన చైల్డ్ హెల్ప్‌లైన్ డెస్క్(1098), ఫీడింగ్ రూమ్, రక్షణ, సంరక్షణ అవసరమైన పిల్లల కోసం శిశు గృహాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ కానుగు రాధిక భూపతిరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా చాచా నెహ్రూ జయంతి, బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని బాలసదనం చిన్నారులతో కలిసి వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పిల్లల సంరక్షణ కోసం గృహాన్ని ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నరేష్ గౌడ్, డీఆర్‌డీఓ అంబాదాస్ రాజేశ్వర్, మెదక్ సీఐ మహేష్, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు ఉప్పలయ్య, బాలచంద్రం, సూపరింటెండెంట్ పద్మలత, జిల్లా బాలల సంరక్షణ అధికారి నాగరాజు పాల్గొన్నారు.

భార్య చనిపోయినట్లు నకిలీ ధృవపత్రాలతో ప్లాట్ విక్రయం




ప్రజాపక్షం/ఆర్మూర్ ः కట్టుకున్న భార్య బతికుండగానే ఆమె చనిపోయినట్లు నకిలీ మరణ ధృవీకరణ పత్రాన్ని సృష్టించి ఆమె పేరుపై ఉన్న విలువైన స్థలాన్ని అక్రమంగా బదిలీ చేసి విక్రయించిన భర్తను ఆర్మూర్ పోలీసులు శనివారం అరెస్ట్ చేశారు. డాక్యుమెంట్ రైటర్‌గా పని చేస్తున్న వ్యక్తి తనకున్న అనుభవాన్ని ఆసరాగా చేసుకుని ఈ మోసానికి పాల్పడినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. ఆర్మూర్ పోలీసుల తెలిపిన ప్రకారం మండలంలోని పెర్కిట్ గ్రామానికి చెందిన దేశాయిపేట రవి (45)కి 2017లో గీతాంజలితో వివాహమైంది. వీరికి మోక్షిత్ అనే కుమారుడు ఉన్నాడు. కుటుంబ కలహాల నేపథ్యంలో భార్యాభర్తలు విడిపోయి వేర్వేరుగా ఉంటున్నారు. గీతాంజలి తన కుమారుడితో కలిసి ఇంటి వద్ద నివసిస్తోంది. ఆర్మూర్ పట్టణంలోని కోటార్మూర్ ప్రాంతంలో సర్వే నెంబర్లు 212/అ, 212/ఆ పరిధిలోని లేఅవుట్‌లో ప్లాట్ నెం. 4 లో గీతాంజలి పేరు మీద ఉన్న సుమారు 267 గజాల స్థలాన్ని విక్రయించి లబ్ధి పొందాలని రవి పథకం రచించినట్లు పోలీసులు తెలిపారు. తన డాక్యుమెంట్ రైటర్ అనుభవాన్ని ఉపయోగించుకుని తన కార్యాలయంలోని కంప్యూటర్ ద్వారా భార్య చనిపోయినట్లు నకిలీ మరణ ధృవీకరణ పత్రాన్ని తయారుచేసినట్లు పేర్కొన్నారు. అనంతరం ఇద్దరు ప్రభుత్వ ఉద్యోగుల సమక్షంలో మరణ వాంగ్మూల ధృవీకరణ పత్రాలు పొందటంతో పాటు అప్పటి తహసీల్దార్ కార్యాలయం నుంచి కుటుంబ సభ్యుల ధృవీకరణ పత్రాన్ని కూడా తీసుకున్నట్లు పోలీసుల ప్రకటనలో వెల్లడించారు. ఈ పత్రాలను ఆధారంగా చేసుకుని ఇద్దరు సాక్షుల సమక్షంలో 2025లో ఆర్మూర్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో భార్య పేరు మీద ఉన్న స్థలాన్ని తన తల్లి లక్ష్మీ బాయి పేరుపై గిఫ్ట్‌డీడ్ రూపంలో బదిలీ చేయించాడు. అనంతరం ఆ స్థలాన్ని మరో వ్యక్తికి రూ.15 లక్షలకు సేల్‌డీడ్ ద్వారా విక్రయించినట్లు పోలీసులు తెలిపారు. అంతేకాకుండా సిఎం సహాయ నిధి పొందే ఉద్దేశ్యంతోనూ కుటుంబ సభ్యుల ధృవీకరణ పత్రాన్ని వినియోగించేందుకు ప్రయత్నించినట్లు పోలీసుల ప్రకటనలో పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన ఆర్మూర్ పోలీసులు నిందితుడు దేశాయిపేట రవిని నవంబర్ 14న అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపర్చినట్లు ఎస్‌హెచ్ఓ చంద్రశేఖర్ విలేకరుల సమావేశంలో వెల్లడించారు.

పత్రాల పరిశీలన తప్పనిసరి ः ఆస్తుల కొనుగోలు, విక్రయాల సమయంలో సంబంధిత ధృవపత్రాలు, యాజమాన్య హక్కులు, 7 కుటుంబ సభ్యుల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ ఘటన మరోసారి గుర్తు చేస్తోంది. ఎస్ఐ రజనీకాంత్, కానిస్టేబుల్ రాములు పాల్గొన్నారు.

విద్యార్థుల భవిష్యత్తుకు ఉపాధ్యాయులే దిక్సూచీలు

ఎంపి గోడం నగేష్



ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ ः విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్ది, వారిని ఉన్నత శిఖరాలకు చేర్చడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని ఆదిలాబాద్ ఎంపి గోడం నగేష్ అన్నారు. సమాజానికి మంచి పౌరులను అందించడంలో ఉపాధ్యాయుల సేవలు వెలకట్టలేనివని కొనియాడారు.నిర్మల్ పట్టణంలోని ఆర్‌కే కన్వెన్షన్ హాల్‌లో టిఆర్ఎస్ఎంఎ నిర్మల్ జిల్లా ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన 'గురు శ్రేష్ఠ–2026' ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాల ప్రదానోత్సవం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ఆదిలాబాద్ ఎంపి గోడం నగేష్,ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్,మున్సిపల్ చైర్మన్ అప్పాల కావ్య, వైస్ చైర్మన్ అప్పాల గణేష్, టిఆర్ఎస్ఎంఎ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు యాదగిరి శేఖర్‌రావు, రాష్ట్ర కోశాధికారి జైసింహ గౌడ్, కోట కరీంనగర్ కాలేజ్ చైర్మన్ అంజిరెడ్డి, ఢిల్లీ డిఫెన్స్ అకాడమీ చైర్మన్ సతీష్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యారంగంలో విశేష సేవలందించిన ఉత్తమ ఉపాధ్యాయులకు 'గురు శ్రేష్ఠ–2026' పురస్కారాలను అందజేసి ఘనంగా సత్కరించారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు కేవలం పాఠ్యాంశాలనే బోధిం చే వారు మాత్రమే కాదని, వారి జీవితాలకు దిశానిర్దేశం చేసే మార్గదర్శకులని అన్నారు. విద్యతో పాటు మంచి విలువలు, క్రమశిక్షణ, సామాజిక బాధ్య త, నైతికతను విద్యార్థుల్లో పెంపొందించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యాబోధనలో నూతన పద్ధతులను అనుసరిస్తూ విద్యార్థుల ప్రతిభను వెలికితీయాలని సూచించారు.ఉపాధ్యాయులు తమ విధులను సమర్థవంతంగా నిర్వహించేందుకు పలు సూచనలు, మెలకువలను వివరించారుఉపాధ్యాయుల్లోఉత్సాహాన్ని నింపడంతో పాటు విద్యారంగ అభివృద్ధికి దోహదపడతాయని అభిప్రాయపడ్డారు.టీఆర్ఎస్ ఎంఏ నిర్మల్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి శ్రీనివాస్ గౌడ్, కార్యదర్శి పడాల ప్రభాకర్,రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ పి.ను ధాకర్‌రెడ్డి,రాష్ట్ర ఇసి సభ్యులు షబ్బీర్ అహ్మద్, మల్లేష్, మనోహర్ స్వామి,నిర్మల్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు అయ్యన్నగారి శ్రీధర్, శ్యాం ప్రకాష్, ఖానాపూర్ డివిజన్ అధ్యక్ష,కార్యదర్శులు వాసు,మధిర శ్రీనివాస్,కడెం అధ్యక్ష, కార్యదర్శులు గంగాధర్,వినీత,హాజరయ్యారు.

రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలు ప్రారంభం

ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి

ప్రజాపక్షం/హత్నూర ः హత్నూర మండల పరిధిలోని జడ్ హెచ్ ఎస్ దౌల్తాబాద్ పాఠశాలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ 70 వ రాష్ట్ర స్థాయి వాలీబాల్ టోర్నమెంటును శనివారం సునీత లక్ష్మారెడ్డి ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్రంలోని ఉమ్మడి పది జిల్లాల నుండి అండర్ 14 జిల్లా స్థాయి క్రీడాకారులను సుమారు 350 మంది పాల్గొన్నాడం సంతోషకరమన్నారు. విద్యుత్ తో పాటు క్రీడలు అవసరమని అన్నారు. క్రీడాలలో గెలుపోటములు సహజమేనని మానసిక ఉల్లాసానికి ఎంతగానో దోహదపడతాయని ఆమె అన్నారు. క్రీడాలకు ప్రత్యేక కోట ద్వారా ఉద్యోగ అవకాశాలు లబిస్తాయని ఆమె పేర్కొన్నారు. క్రీడాకారులు మంచి నైపుణ్యాన్ని సాదించి తమ తమ జిల్లాలకు మంచి పేరు ప్రతిష్ట తీసుకురావాలని ఆమె సూచించారు. ఎస్‌జి ఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్ ఎంఈఓ వెంకట నరసింహులు, సర్పంచ్ వావిలాల సంగీత నర్సింలు ,ఉప సర్పంచ్ పటేల్ శేఖర్, గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు రామచంద్రారెడ్డి ,మాజీ లేబర్ వేల్ఫేర్ బోర్డు చైర్మన్ దేవేందర్‌రెడ్డి ,మాజీ జడ్పిటీసీ ఆశయ్యగౌడ్ సంఘం జిల్లా అధ్యక్షులు వీరేశంగౌడ్, సర్పంచులు శ్రీహరి మల్లేశం ,నవీన్‌గౌడ్, ఎల్లయ్య, మాజీ యూత్ ప్రెసిడెంట్ కిషోర్, మదు, మాజీ సర్పంచ్ కృష్ణ యాదవ్, నాయకులు నరసింహ రెడ్డి, ఇబ్రహీం ,అజ్మత్‌అలీ, ఆగమయ్య, నామ్యనాయక్ ఉదయ్ కిరణ్, పీఈటీలు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

పిడిఎస్ బియ్యం అక్రమ రవాణాను అడ్డుకున్న పోలీసులు

రైస్‌మిల్ యజమాని అరెస్ట్



ప్రజాపక్షం/వీణవంక: కోరకల్ గ్రామంలోని వాసవి ఎంటర్‌ప్రైజెస్ వద్ద ఈటిఎఫ్ హైదరాబాద్ అధికారులకు అందిన సమాచారం మేరకు తనిఖీలు నిర్వహించగా ఎపి 09 టిఎ 9411 వాహనంలో అక్రమంగా తరలిస్తున్న 23.80 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. విచారణలో వాహన డ్రైవర్ కుర్ర తిరుపతి (ఏ1) వివిధ గ్రామాల నుంచి పిడిఎస్ బియ్యాన్ని కిలోకు రూ.20 చొప్పున కొనుగోలు చేసి కోరుకల్ గ్రామానికి చెందిన వాసవి రైస్ మిల్ యజమాని నార్ల వెంకటేశ్వర్లు (ఏ2) కు కిలోకు రూ.25 చొప్పున విక్రయిస్తున్నట్లు వెల్లడైంది. ఎ2 ఆ బియ్యాన్ని కోళ్ల ఫారాలకు కిలోకు రూ.30 చొప్పున విక్రయిస్తున్నట్లు విచారణలో తేలింది. ఈ కేసులో నిందితుడు నార్ల వెంకటేశ్వర్లును వీణవంక పోలీసులు అరెస్ట్ చేసి న్యాయస్థానంలో హాజరు పరిచి రిమాండ్‌కు తరలించారు. గతంలో నిందితుడు నార్ల వెంకటేశ్వర్లు వీణవంక పోలీస్ స్టేషన్‌లో ప్రభుత్వానికి చెందిన 12,914.86 క్వింటాళ్ల ధాన్యం విలువ రూ.41683097 దుర్వినియోగం, మోసం, నిత్యావసర వస్తువుల చట్ట ఉల్లంఘనకు సంబంధించిన కేసులో నిందితుడుగా ఉన్నాడు. అదే తరహా నేరాలకు పాల్పడుతున్న నేపథ్యంలో ప్రస్తుత కేసులో రిమాండ్ కు తరలించినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం పేదలకు ఉచితంగా అందిసంచే రేషన్ బియ్యాన్ని అక్రమంగా కొనుగోలు చేసి విక్రయించే వారిపై కఠినమైన చర్యలు తప్పవని వీణవంక ఎస్సై ఐ.ఆవుల తిరుపతి హెచ్చరించారు.

కరీంనగర్‌లో అల్లర్లు సృష్టించేందుకు కుట్ర

అదనపు కలెక్టర్, కమిషనర్‌లకు బిజెపి కార్పొరేటర్ల ఫిర్యాదు



ప్రజాపక్షం/కరీంనగర్: కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ అనుమతి లేకుండానే ఈద్గా వద్ద రిటైనింగ్ వాల్ కట్టి, మొక్కలు నాటి మత విద్వేషాలు రగిలించాలని కుట్ర చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బిజెపి కార్పొరేటర్లు శనివారం జిల్లా అదనపు కలెక్టర్ అశ్వనీ తానాజీ వాకడే, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ను కోరారు. ఈ మేరకు వినతి పత్రం అందజేశారు. కరీంనగర్ 1 టౌన్ పోలీస్ స్టేషన్ ముందున్న ఈద్గా వద్ద కొందరు వ్యక్తులు గత మూడు రోజుల క్రితం (2026 నవంబర్ 11న) రిటైనింగ్ వాల్ కట్టేందుకు కంకర, ఇసుకను తీసుకొచ్చి జెసిబితో పనులు ప్రారంభించారని ఫిర్యాదు చేశారు. అక్కడే మొక్కలు నాటాలని యత్నించారని పేర్కొన్నారు. ఈ పనులకు మున్సిపల్ కార్పొరేషన్ అనుమతి లేదని, కనీసం అనుమతి కూడా కోరలేదని గుర్తు చేశారు. హిందూ, ముస్లిం వర్గాల మధ్య మత విద్వేషాలు రగిలించి గొడవలు సృష్టించేందుకు కుట్ర చేసినట్లు కన్పిస్తోందని అనుమానం వ్యక్తం చేశారు. ఇందులో బీఆర్ఎస్ పార్టీకి చెందిన ముఖ్య నేత హస్తం ఉన్నట్లు భావిస్తున్నట్లు తెలిపారు. తప్పుడు సమాచారాన్ని వ్యాపింపజేసి కరీంనగర్ లో గొడవలు సృష్టించి విద్వేషాలు రగిలించి బిజెపిని బదనాం చేయడమే లక్ష్యంగా సదరు వ్యక్తులు ఈ కుట్రకు తెరదీసినట్లు ఆరోపించారు. వెంటనే పోలీసులు జోక్యం చేసుకుని ఏ ఉద్దేశంతో ఈ కుట్రకు తెరదీశారో సమగ్ర విచారణ జరపాలని కోరారు. మత విద్వేషాలు రగిలించి కరీంనగర్ లో అల్లర్లు సృష్టించాలని కుట్ర చేసిన వ్యక్తులపై తక్షణమే నాన్ బెయిలెబుల్ కేసులు నమోదు చేసి అరెస్ట్ చేయాలని కోరారు. బిజెపి కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్, కార్పొరేషన్ విప్ బోయినిపల్లి ప్రవీణ్ రావు, కార్పొరేటర్లు బండ రమణారెడ్డి, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గుజ్జ శ్రీను, ఉప్పరపల్లి శ్రీనివాస్ తదితరులు అదనపు కలెక్టర్, పోలీస్ కమిషనర్ ను కలిసిన వారిలో ఉన్నారు.

దేశాన్ని వ్యతిరేకించే శక్తులను ఆహ్వానించడం కాంగ్రెస్ వైఖరికి నిదర్శనం

బిజెపి జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి



ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల: తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి పెట్టుబడుల ఆకర్షణ పేరుతో నిర్వహిస్తున్న భారత్ సమ్మిట్ కు భారతదేశాన్ని వ్యతిరేకించే శక్తులను ఆహ్వానించడం కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని తెలియజేస్తోందని బిజెపి రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి విమర్శించారు. శనివారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బిజేపి రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి నిరసనగా నల్ల జెండాలతో ఆందోళన నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మను ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావడం అభివృద్ధి సాధించడం లక్ష్యంగా భారత్ సమ్మిట్ నిర్వహిస్తున్నామని చెబుతున్నారని గతంలో నిర్వహించిన గ్లోబల్ సమ్మిట్ వారా రాష్ట్రానికి ఎన్ని పెట్టుబడులు వచ్చాయో ఎన్ని పరిశ్రమలు ఏర్పాటయ్యాయో, ఎంత మందికి ఉపాధి కల్పించారో ప్రజలకు స్పష్టంగా వివరించాలని డిమాండ్ చేశారు. దేశ ప్రతిష్టను దెబ్బతీసే శక్తులకు అంతర్జాతీయ వేదిక కల్పించడం ఎంతవరకు సమంజసమని నిలదీశారు. ఈ కార్యక్రమంలో సంటి మహేశ్, ఆడెపు రవీందర్, తిరుపతి రెడ్డి, శ్రీనివాస్, శీలం రాజు, శ్రీకాంత్, యాదగిరి, అన్నాడి జలపతి రెడ్డి, కిరణ్ నాయక్, బిజెపి రాష్ట్ర మున్సిపల్ కౌన్సిలర్లు, సర్పంచులు, యువమోర్చా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థుల సంతోషమే దేశ భవిష్యత్తుకు పునాది: ఎస్ఓ స్వప్న

ప్రజాపక్షం/ముత్తారం: పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రత్యేకాధికారిణి జి. స్వప్న మాట్లాడుతూ విద్యార్థుల సంతోషమే దేశ భవిష్యత్తుకు పునాది అని అన్నారు. ప్రతి విద్యార్థిని చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని ఆమె ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థినులలో ఆనందోత్సాహాలను నింపేలా వివిధ సాంస్కృతిక, వినోద కార్యక్రమాలను నిర్వహించారు. విద్యార్థినులు ప్రదర్శించిన నృత్యాలు, పాటలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ వేడుకలలో పాఠశాల ఉపాధ్యాయ బృందం,బోధనేతర సిబ్బందితో విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

అర్హులందరికీ పెన్షన్లు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు..
నూతన 'చేయూత' పింఛన్ల పంపిణీ
రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు



ప్రజాపక్షం/సుల్తానాబాద్ : సుల్తానాబాద్ పట్టణంలోని నీరుకుల్ల రోడ్డులో గల ఎస్.వి.ఆర్ ఫంక్షన్ హాల్ లో శనివారం రోజున నూతన చేయూత పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి సుల్తానాబాద్ మున్సిపల్ పరిధితో పాటు మండలంలోని 27 గ్రామ పంచాయతీలకు చెందిన అర్హులకు మండలంలోని స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి పెన్షన్ పత్రాలను రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణారావు లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులందరికీ పెన్షన్లు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అన్నారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేదలు, మహిళలు, చేనేత గీత తదితర వృత్తిదారుల సంక్షేమానికి మొదటి ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. గతంలో పింఛన్ల కోసం ఏళ్ల తరబడి నిరీక్షించి ఇబ్బందులు పడ్డ అక్కాచెల్లెళ్లకు, సోదరులకు ఈరోజు ఊరట కలిగిస్తూ మండల వ్యాప్తంగా మొత్తం 1041 మందికి నూతన పింఛన్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు. మండలంలో 755 లబ్ధిదారులు 410 వికలాంగులు, 155 ఒంటరి మహిళలు, 48 మంది గీతా కార్మికులు, వితంతువులు 130, చేనేత 12 మంది లబ్ధిదారులకు పత్రాలను నిచ్చారు. మున్సిపల్ పరిధిలో 286 మంది లబ్ధిదారులు వికలాంగులు 57 మంది ఒంటరి మహిళలు 17 గీత కార్మికులు 20, చేనేత 4, వితంతువులు 158 మందికి పత్రాలను అందజేశారు. లబ్ధిదారులు ఎంపికలో అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ యంత్రాంగం సమర్థవంతంగా పనిచేసి అర్హులైన పేదలందరికీ న్యాయం చేయగలిగామని సంతృప్తి వ్యక్తం చేశారు. వివిధ కారణాల చేత తిరస్కరణకు గురైన వారికి త్వరలోనే అందులో అర్హులైన వారిని గుర్తించి అందిస్తామన్నారు. చిన్న చిన్న సాంకేతిక కారణాలతో పింఛన్లు రాకుండా పోయాయని, అటువంటి వారు ఏమాత్రం ఆందోళన చెందవద్దని కోరారు. మీ బిడ్డగా, మీ ఎమ్మెల్యేగా 100% పర్యవ్ చేసి, రీసర్వే ద్వారా ఆ లోపాలను సరిదిద్ది భవిష్యత్తులో పింఛన్ ఇప్పించే పూర్తి బాధ్యత నాదే అని పునరుద్ఘాటించారు. గతంలో 9 సంవత్సరాలు అధికారంలో ఉన్న వారు ఏమాత్రం పెన్షన్లు అందించిన దాఖలాలు లేవని వివరించారు. త్వరలో సహజ మరణానికి సైతం ఐదు లక్షల రూపాయల పెన్షన్ను అందించే విధంగా 3000 కోట్లు ఖర్చు చేసి బీమాను అందించే ప్రయత్నం చేస్తున్నామని వివరించారు. గ్రామాల్లో పింఛన్ల కోసం ఎదురుచూస్తున్న వృద్ధులకు రాబోయే మార్చు,ఏప్రిల్ నెల నుంచి కొత్త ప్రక్రియ ప్రారంభించి, 34 నెలల వ్యవధిలో ప్రతి గ్రామంలో నూటికి నూరు శాతం అర్హులకు పింఛన్లు అందిస్తామని తెలిపారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన మాట ప్రకారం అర్హులైన వారందరికీ పింఛన్లు మంజూరు చేసిన అనంతరం, ప్రస్తుతం ఇస్తున్న రూ. 2,000 పింఛన్ మొత్తాన్ని ప్రభుత్వం భవిష్యత్తులో మరింత పెంచి ఇస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారును ల్తానాబాద్ మండలానికి మొదటి విడతలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్లలో (రూ. 5 లక్షల ఆర్థిక సాయం) తో దాదాపు 800 మంది పేద ప్రజలు ఇప్పటికే ఇండ్ల నిర్మాణాలు ప్రారంభించి పూర్తి చేసుకుంటున్నారని, ఇచ్చిన మాట ప్రకారం పేదల సొంతింటి కలను నెరవేరుస్తున్నామని పేర్కొన్నారు. అనంతరం లబ్ధిదారులకు ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులతో కలిసి ధ్రువీకర పత్రాలను అందించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, రవీందర్, ప్రకాష్ రావు, దామోదర్‌రావు, దివ్య దర్శన్ రావు, మున్సిపల్ కౌన్సిలర్లు, సింగిల్ విండో చైర్మన్లు, మండలంలోని సర్పంచులు, రమేష్, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

కాకతీయ స్మార్ట్‌కిడ్స్‌లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



ప్రజాపక్షం/కరీంనగర్ టౌన్: కరీంనగర్ కట్టరాంపూర్‌లోని కాకతీయ స్మార్ట్‌కిడ్స్ పాఠశాలలో పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని బాలల దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో జరిగిన స్వయం పరిపాలన దినోత్సవంలో విద్యార్థులు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఇతర సిబ్బంది పాత్రలను పోషించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తరగతులు నిర్వహించడంతోపాటు పాఠశాల బాధ్యతలను చేపట్టారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ గున్నాల క్రాంతి కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రమశిక్షణ, సంస్కారం, సృజనాత్మకత నాయకత్వ లక్షణాలను అరవర్చుకోవాలని ఆకాంక్షించారు. పాఠశాల ప్రిన్సిపాల్ గున్నాల అర్చన విద్యార్థులకు బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరూ తమలోని ప్రతిభను గుర్తించి ఉన్నత లక్ష్యాలను చేరుకోవడానికి కృషి చేయాలని సూచించారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

ప్రజాపక్షం/బెజ్జంకి: వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతుల సద్వినియోగం చేసుకోవలని పిఏసిఎస్ చైర్మెన్ ఒగ్గు దామోదర్, ఎఎంసి చైర్మెన్ శిరీష అనిల్‌లు అన్నారు. శనివారం మండల పరిధిలోని కల్లెపల్లి, గుండారం, పెరుకబండ, తిమ్మాయిపల్లి, గాగిళ్ళాపూర్, లక్ష్మీపూర్, వడ్లూర్ గ్రామాల్లో పిఏసిఎస్, ఐకెపి సంఘాల ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు లింగాల శ్రీనివాస్, ఏఎంసి వైస్ చైర్మెన్ పర్శ సంతోష్, కవిత రత్నాకర్ రెడ్డి, పులి రమేష్, సురేష్, జానకి రాజు, మోహన్ , కర్రావుల స్వప్న మల్లేశం, తాళ్ళపల్లి భీమయ్య, డైరెక్టర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

సిఎం బహిరంగ సభకు ముమ్మర ఏర్పాట్లు

సభకు వచ్చేవారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలి
కలెక్టర్ హైమావతి



ప్రజాపక్షం/సిద్దిపేట: సిద్దిపేట జిల్లా కేంద్రంలోని నాగదేవత గుడి ముందు భాగంలోని నందాల వెంకట లక్ష్మి గార్డెన్ వెనకాల బైపాస్ మరియు చిన్నగుండవెల్లి రోడ్ కి ఆనుకొని దాదాపు 16 ఎకరాల విస్తీర్ణంలో బహిరంగ సభ నిర్వహణ పనులను శనివారం జిల్లా కలెక్టర్ హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ..ముఖ్యమంత్రి భారీ బహిరంగ సభ ప్రాంగణం మొత్తం ట్రాక్టర్, డోజర్లతో లెవెలింగ్ పనులు ముమ్మరంగా కొనసాగుతున్నట్లు తెలిపారు. చదును చేసే ప్రక్రియలో పలు సూచనలు చేశారు, ఈ పనులను రేపటి లోగా పూర్తి చెయ్యాలని అధికారులను ఆదేశించారు. భారీ బహిరంగ సభ వేదిక, వివిఐపి లు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజలు, మీడియా కోసం ఏర్పాటు చేయవలసిన ఏర్పాట్లు పగడ్బందీగా చేయాలని, సభకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా వీఐపిలు, అధికారుల వాహనాల పార్కింగ్, బందోబస్తు నిర్వహణ ప్రక్రియ ప్రణాళిక ప్రకారం ఏర్పాట్లు చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ప్రత్యేక గ్యాలరీల భారీ కేడింగ్, విద్యుత్ సౌకర్యానికి ఇబ్బంది కాకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట ఆర్డీవో సదానందం, తహసిల్దార్ కిరణ్, పోలీస్ శాఖ అధికారులు, రెవెన్యూ, ఆర్‌అండ్ బి, విద్యుత్, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సన్న బియ్యం పేరుతో నాసిరకం బియ్యం సరఫరా!

రాళ్లు, ముక్కిపోయిన గింజలు, సగానికి పైగా నూకలేనని లబ్ధిదారుల ఆవేదన



ప్రజాపక్షం/కోరుట్ల: పేద ప్రజలకు నాణ్యమైన సన్న బియ్యం అందిస్తున్నామని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గొప్పగా ప్రచారం చేసుకుంటున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో పరిస్థితి అందుకు భిన్నంగా ఉందని రేషన్ లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రేషన్ దుకాణాల ద్వారా పంపిణీ చేస్తున్న బియ్యంలో ముక్కిపోయిన గింజలు, రాళ్లు, మెరిగలు ఉండటంతో పాటు సగానికి పైగా నూకలు వస్తున్నాయని ఆరోపిస్తున్నారు. దీంతో ప్రభుత్వం అందిస్తున్న బియ్యం వంటకు పనికిరాకుండా పోతున్నాయని వాపోతున్నారు. ప్రభుత్వం పేదల ఆహార భద్రత కోసం రేషన్ బియ్యం పంపిణీ చేస్తున్నప్పటికీ, నాణ్యత లోపిస్తే ఆ పథకం అసలు లక్ష్యం దెబ్బతింటుందని లబ్ధిదారులు అభిప్రాయపడుతున్నారు. సన్న బియ్యం పేరుతో నాసిరకం బియ్యం సరఫరా చేయడం వల్ల పేద కుటుంబాలకు ఆశించిన ప్రయోజనం కలగడం లేదని పేర్కొంటున్నారు. బియ్యం సేకరణ నుంచి గోదాములకు తరలింపు, రేషన్ దుకాణాలకు పంపిణీ చేసే వరకు ప్రతి దశలో నాణ్యతా ప్రమాణాలను కచ్చితంగా పరిశీలించాలని కోరుతున్నారు. మధ్యలో దళారులు కల్తీకి పాల్పడకుండా రెవెన్యూ ఉన్నతాధికారులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వాలు ప్రచారానికే పరిమితం కాకుండా పేదలకు నిజమైన నాణ్యత కలిగిన సన్న బియ్యం అందించేలా చర్యలు తీసుకోవాలని, నాసిరకం బియ్యం సరఫరాకు బాధ్యులైన వారిపై విచారణ జరిపి కఠిన చర్యలు చేపట్టాలని రేషన్ లబ్ధిదారులు కోరుతున్నారు. పేదలకు అందించే రేషన్ బియ్యం నాణ్యతలో రాజీ లేకుండా అధికారులు చర్యలు తీసుకుంటారా? అన్నది వేచి చూడాల్సి ఉంది.

లక్షల్లో ముడుపులు.. లక్షణంగా ఇసుక దందా!



ప్రజాపక్షం/మల్లాపూర్: వాతావరణ మార్పులతో వర్షాలు తక్కువ శాతం నమోదు కావడంతో గోదావరి వాగులు వంకలలో నిలువ ఉన్న ఇసుకను ఇబ్బడి ముబ్బడిగా తవ్వుతుండడంతో భూగర్భ జలాలు అడుగంటి పోతు కళ్ళ ముందే కష్టకాలం కనిపిస్తున్న మండలంలో మాత్రం ఇసుక అక్రమ దందా అరికట్టలేకపోతున్నారు సంబంధిత అధికారులు. నీటిని పొదుపుగా వాడుకోవాలంటూ ప్రభుత్వం అధికారులతో చేపడుతున్న ప్రత్యేక అవగాహన సదస్సులు గానే మిగిలిపోతున్నాయి. ఇసుక అక్రమ రవాణా తో గోదావరి, వాగులలో, నిల్వఉన్న నీరు అడుగంటి పోతుందని వచ్చే పుష్కరాలకు నీరు కరువయే పరిస్థితి తలెత్తుతుందని సమీప ప్రాంతాల ప్రజలు మొత్తుకుంటున్న అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు. మండల వ్యాప్తంగా 50 కి పైగా ఇసుక అక్రమ రవాణా చేసే ట్రాక్టర్లు ప్రతినెల లక్షల్లో ముడుపులు అందజేయడమే ఇసుక అక్రమ దందాకు ప్రధాన కారణంగా అయ్యుండొచ్చు అని ప్రజలు మాట్లాడుకుంటున్నారు. అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరిస్తే తప్ప రానున్న రోజుల్లో భూగర్భ జలాలు మరింత అడుగంటిపోయి తాగునీరుకు ఇబ్బందులు ఏర్పడే అవకాశం కళ్ళముందే కనిపిస్తుంది. ఇదంతా చాలదన్నట్టు మరికొన్ని గ్రామాల్లో బహిరంగ వేలం పాటలు నిర్వహించిన పోలీసులు గాని, రెవెన్యూ అధికారులు కానీ వారిని వారించి అదుపు చేయకపోవడం కోసమేరుపు. ఇలా అక్రమ టెండర్లు దక్కించుకున్న నిర్వాహకులు కుప్పలు తెప్పలుగా ఇసుకను పోసి రాత్రి వేళ భారీ వాహనాలైన లారీలలో తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్న మామూలే అనే విధంగా తయారయ్యారు మండలాధికార యంత్రాంగం. ఉన్నత స్థాయి అధికారులు ఇసుక అక్రమ రవాణాపై ఉక్కు పాదం మోపితే తప్ప మండలంలో అరికట్టే అధికారులే కరువయ్యారు.

బాలల భద్రత అందరి బాధ్యత


అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే



ప్రజాపక్షం/కరీంనగర్: బాలల భద్రత, సంక్షేమానికి సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే సూచించారు. పిల్లలు తమ హక్కులు, రక్షణ పట్ల అవగాహన కలిగి ఉండాలని, ఎలాంటి సమస్యలు ఎదురైనా భయపడకుండా సంబంధిత అధికారులకు తెలియజేయాలని అన్నారు. బాలలకు సురక్షితమైన వాతావరణం కల్పించడంతోపాటు వారి ప్రతిభను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి అధ్యక్షతన శుక్రవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే చిన్నారులకు పలు సూచనలు చేశారు. అనంతరం పాల కుటీర్ సంక్షేమ ట్రస్టు ఆధ్వర్యంలోని చైల్డ్ కేర్ ఇన్‌స్టిట్యూషన్‌కు మరో ఐదేళ్ల పాటు గుర్తింపు పొడిగింపు ధ్రువీకరణ పత్రాన్ని అందజేశారు. సంస్థ నిర్వహణ, పనితీరు, చిన్నారులకు కల్పిస్తున్న సౌకర్యాలపై సంతృప్తి వ్యక్తం చేశారు. బేటీ బచావో.. బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా భేటీ జన్మోత్సవ్ కిట్లను అందించారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్‌పర్సన్ ధనలక్ష్మి, కమిటీ సభ్యులు, ఎంప్లాయ్‌మెంట్ ఆఫీసర్ తిరుపతిరావు, డీసీపీఓ పర్వీన్, మహిళా శిశు సంక్షేమ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పారమితలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

ప్రజాపక్షం/కొత్తపల్లి : కరీంనగర్‌లోని పారమిత విద్యా సంస్థల్లో బాలల దినోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా, ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రాంగణాలు విద్యార్థుల ఆనందోత్సాహాలతో కళకళలాడాయి. భారత తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని నిర్వహించిన ఈ వేడుకల్లో విద్యార్థుల సృజనాత్మకతను వెలికితీయడంతో పాటు వారిలో ఆనందోత్సాహాలను నింపే లక్ష్యంతో పాఠశాల ప్రాంగణాల్లో ప్రత్యేక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకోసం ఫుడ్ ఫెస్టివల్, క్విజ్ పోటీలు, వివిధ రకాల వినోదభరితమైన ఆటలు, సరదా కార్యక్రమాలు నిర్వహించారు. పోటీల్లో విజేలకు బహుమతులు అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలల చైర్మన్ డా.ఇ.ప్రసాద రావు విద్యార్థులందరికీ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, వినోద్ రావు, రాకేశ్, వియుఎం ప్రసాద్, హన్మంతరావు, ప్రధానోపాధ్యాయులు బాలాజీ, ప్రశాంత్, కవిత, శ్రీకర్, గోపికృష్ణ, సమన్వయకర్తలు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



'ఆల్ఫోర్స్'లో ఘనంగా జాతీయ బాలల దినోత్సవ వేడుకలు

ఆల్ఫోర్స్ విద్యా సంస్థల చైర్మన్ డా.నరేందర్ రెడ్డి

ప్రజాపక్షం/కొత్తపల్లి : దేశ తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని కరీంనగర్‌లోని వావిలాలపల్లి ఆల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ నెక్స్ట్‌తోపాటు విద్యా సంస్థల్లో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా విద్యా సంస్థల చైర్మన్ డా.వి.నరేందర్ రెడ్డి మాట్లాడుతూ నెహ్రూ జయంతిని జాతీయ బాలల దినోత్సవంగా జరుపుకోవడం మనందరికీ గర్వకారణమని అన్నారు. నెహ్రూకు చిన్న పిల్లలంటే అమితమైన ప్రేమ ఉండేదని గులాబీ పువ్వు అంటే ఎంతో ఇష్టమని అందుకే పిల్లలు ఆయనను ప్రేమగా చాచా అని పిలిచేవారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ , ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

జీవిత విషయాలను తెలిపేది గ్రంథాలయం

ప్రజాపక్షం/సిద్దిపేట: గ్రంథాలయాలు జీవిత విషయాలను నేర్పిస్తాయని, తెలియజేస్తాయని, ప్రతి ఒక్కరూ గ్రంథాలయానికి ప్రతిరోజు ఒక గంట సమయమైన కేటాయించాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దరిపల్లి చంద్రం అన్నారు. 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా శనివారం జిల్లా గ్రంథాలయంలో వారోత్సవాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వివిధ పాఠశాలల విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వం గ్రంథాలయాలను పట్టించుకోలేదని, సీఎం రేవంత్ రెడ్డి విద్య అభివృద్ధిలో భాగంగా గ్రంథాలయాలను అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. జిల్లాలో 17 గ్రంథాలయలు ఉండగా కేవలం 5, 6 గ్రంథాలయాలు మాత్రమే నిర్వహణలో ఉన్నాయని, నేను బాధ్యతలు స్వీకరించిన తర్వాత అన్ని గ్రంథాలయాలను వినియోగంలోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. గ్రంథాలయంలో 14,893 మంత్రి సభ్యులు ఉన్నారని, ప్రతి ఒక్కరు కూడా వందరూప

తెలంగాణ ప్రభుత్వం
జిల్లా కలెక్టర్, వరంగల్
రూఢి ప్రకటన
ఫారం - VII

(సబ్ రూల్ -1 రూల్-25, సెక్షన్ -19(1) చట్టం - 30/2013 ప్రకారం)

వరంగల్ జిల్లా రాజ పత్రము
నెం. 67/వరంగల్/2026, **తేది: 10.11.2026**

శ్రీయుత జిల్లా కలెక్టర్, వరంగల్ వారి ఉత్తర్వు నెం. జి./1191/2026, **తేది: 10.11.2026**

ఆర్.సి.నెం.బి /951/2026 **తేది: .09.2026**

జిల్లా కలెక్టర్, వరంగల్ వారి ఆదేశానుసారం ఈ దిగువ నిర్దిష్టపరచిన వరంగల్ జిల్లాలోని రాయపర్తి మండలములోని కొండూర్ గ్రామములో ఉన్న భూమి విస్తీర్ణం **ఎ. 49.32 1/4 గుంటలు** ప్రజా ప్రయోజనం నిమిత్తం అనగా నష్కల్ ప్రధాన కాలువకు 3R-1L-7L, 5R-1L-7L, 4R-1L-7L మరియు 1L-6L-7L డిస్ట్రిబ్యూటర్ కొరకు ఈ దిగువ చూపిన భూమి అవసరము అయి ఉన్నదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము / జిల్లా కల్లెక్టర్, వరంగల్ గారు భావించినారు. కావున ఇట్టి రూడి ప్రకటన జారిచేయనైనది.

కావున, వరంగల్ జిల్లాలోని రాయపర్తి మండలములోని కొండూర్ గ్రామములలో ఉన్న ప్రతిపాదిత భూమి మొత్తం విస్తీర్ణం **ఎ. 49.32 1/4 గుంటలు** ఎక్కువ లేదా తక్కువ స్టాండర్డ్ కొలత గల భూమి అవసరమయి ఉన్నదని బావించి, ఇట్టి రూడి ప్రకటన చేయబడుతుంది.

షెడ్యూల్

గ్రామం: కొండూర్ మండలం: రాయపర్తి జిల్లా: వరంగల్

3R-1L-7L డిస్ట్రిబ్యూటరీ నష్కల్ కెనాల్ కి.మీ. 0.000 నుండి 2.050 వరకు

క్రమ సంఖ్య	సర్వే నెం.	యాజమాన్య స్వభావం	భూమి రకం	సేకరించవలసిన విస్తీర్ణం (ఎ.గుం.)	భూమికి సంబంధించిన వ్యక్తుల వివరాలు	వాస్తవ స్వాధీన దారు ఎంజాయ్‌మెంట్ ప్రకారం	విస్తీర్ణం	చెట్లు / కట్టడములు
1	575	పట్టా	మెట్ట	0-31	Md.లాతిన్నిసా తండ్రి బషీరుద్దీన్ కాయిత నర్సయ్య తండ్రి ఐలయ్య కాయిత రాజుయాదవ్ తండ్రి సింహాద్రి జున్న నాగరాజు తండ్రి మల్లయ్య పుట్ట దూడయ్య తండ్రి సాయిలు జున్న రాజు తండ్రి మల్లయ్య దాసరి అశోక్ తండ్రి రామచంద్రు కాయిత రాజుయాదవ్ తండ్రి సింహాద్రి కాయిత శ్రీరాములు తండ్రి ఐలయ్య మొహమ్మద్ యూసఫ్ తండ్రి ఖాన్ బషిరుద్దీన్	పుట్ట దూడాలు తండ్రి సాయిలు	0-21 1/2	
						కాగిత రాజు యాదవ్ తండ్రి సింహాద్రి	0-09 1/2	
					విస్తీర్ణం		0-31	
2	540	పట్టా	మెట్ట	1-01 1/2	కాయిత సమ్మయ్య తండ్రి సోమయ్య కాయిత రాజుయాదవ్ తండ్రి సింహాద్రి దాసరి అశోక్ తండ్రి రామచంద్రు పుట్ట దూడయ్య తండ్రి సాయిలు కాయిత యకంబ్రం	కాగిత రాజు యాదవ్ తండ్రి సింహాద్రి	1-01 1/2	
3	539	పట్టా	మెట్ట	1-01	తండ్రి గట్టయ్య దాసరి అబ్బయ్య తండ్రి రామచంద్రు దాసరి అశోక్ తండ్రి రామచంద్రు	దాసరి అబ్బయ్య తండ్రి రామచంద్రు	0-01	
						దాసరి అశోక్ తండ్రి రామచంద్రు	0-29	26-టేకు 03-పైప్‌లైన్
						దాసరి రాములు తండ్రి రామచంద్రు	0-11	
					విస్తీర్ణం		1-01	
4	538	పట్టా	మెట్ట	0-06	దాసరి రాములు తండ్రి రామచంద్రు	దాసరి అశోక్ తండ్రి రామచంద్రు	0-06	
5	537	పట్టా	మెట్ట	0-28	దాసరి ఎల్లమ్మ భర్త కుమార్ దాసరి రామచంద్రయ్య తండ్రి సోమయ్య	దాసరి రామచంద్రయ్య తండ్రి సోమయ్య	0-17	1-పైప్‌లైన్ 2-టేకు 1-తాటిచెట్టు
						దాసరి శ్రీకాంత్ తండ్రి కుమార్	0-11	
					విస్తీర్ణం		0-28	
6	531	పట్టా	మెట్ట	0-10	దాసరి శ్రీకాంత్ తండ్రి కొమరి దాసరి ఎల్లమ్మ భర్త కొమరి మహ్మద్ యాకుబ్ తండ్రి నాసర్ మహమ్మద్ సయ్యద్ పాష తండ్రి నజర్ M.d ఘంషావాలి తండ్రి హుస్సేన్ దాసరి రామచంద్రయ్య తండ్రి సోమయ్య	గుగులోత్ శ్రీనివాస్ తండ్రి వెంకటమల్లు	0-10	
7	535	ప్రభుత్వ	మెట్ట	2-10	మారుపెల్లి యాకయ్య దాసరి అబ్బయ్య తండ్రి రామచంద్రు Md. లతీఫ్ షరీఫ్ తండ్రి బషీరుద్దీన్ Md. యుసుఫ్ తండ్రి ఖాన్ బషీరుద్దీన్ పూస యాకయ్య తండ్రి ఎల్లయ్య దేశబోయిన ఉప్పలయ్య తండ్రి నాగయ్య మరపల్లి వెంకటయ్య తండ్రి చంద్రయ్య పోగు ధనమ్మ భర్త క్రిష్ణదాసు కాయిత యకమ్మ భర్త వెంకన్న గూడెల్లి నర్సయ్య మామిడిపల్లి అంబరీష రావు తండ్రి హన్మంతరావు మారుపెల్లి అయిలయ్య తండ్రి సాయిలు Md. నజిరహ్మాద్ తండ్రి అబ్దుల్ నబీర్ మహ్మాద్ హుస్సేన్ తండ్రి ఉస్మాన్ చిదిరాల సాంబయ్య మహమ్మద్ గులాం తండ్రి అబ్దుల్ నబి గుండె యాకయ్య తండ్రి సాయిలు మానుకోండూరు తండ్రి వీరబ్రహ్మాచారి బ్రామయ్య శీల కోంరయ్య తండ్రి నర్సయ్య Md. అమీరోద్దీన్ తండ్రి లతీఫ్ చిదురాల అయోద్య Md. అఫ్జల్ మహ్మాద్ రహీమోదీన్ తండ్రి ఉస్మాన్ గంగారపు కోంరయ్య Md. మదార్ తండ్రి మౌలాన Md. యకుబ్ అల్లి తండ్రి హుస్సేన్ పూస కృష్ణమూర్తి తండ్రి అయిలయ్య ప్రభుత్వ భూమి మారుపెల్లి యాకయ్య భూక్యా రామోజి బట్టు భద్రు తండ్రి దూమ పోలె కోంరయ్య తండ్రి పెద్దబుచ్చయ్య Md.సయ్యద్దల్లి బోనగిరి దేవేందర్ తండ్రి నారాయణ పులి వెంకటయ్య మందాటి చెంద్రయ్య గడిల రామయ్య మురళి దేశబోయ్న లచ్చయ్య Md. సతీమొద్దీన్ జిట్టబోయిన బోందాలు చిదురాల సోమనర్సయ్య కంచరి రామకిష్టయ్య గుగ్గోతు మంగ్యా వసరాం బోజ్యా గుగ్లోతు టూక్యా పూస అయిలయ్య గుగ్లోతు తుల్యా లింగంపెల్లి కోంరయ్య తండ్రి మల్లయ్య ఈగ రాఘువులు గూడెల్లి యాకయ్య బర్ల అచ్చయ్య Md. అబ్దుల్లా సుంకరబోయిన లక్ష్మి తండ్రి దాసరి రాంచంద్రం గుడూరు నారాయణ మామిడిపెల్లి అంజయ్య మారుపెల్లి అయిలయ్య నిమ్మల దూడయ్య మారుపెల్లి చెంద్రయ్య	దాసరి శ్రీకాంత్ తండ్రి కుమార్	0-11	
						గుగులోత్ సోమన్న తండ్రి చంద్రు	0-04	
						భూక్య దేవ తండ్రి తావుర్	0-20 1/2	
						గుగులోత్ నెహ్రూ తండ్రి వెంకటమల్లు	0-10	
						గుగులోత్ సోమన్న తండ్రి చంద్రు	0-09	
						గుగులోత్ సుధాకర్ తండ్రి చంద్రు	0-09	
						గుగులోత్ శ్రీనివాస్ తండ్రి వెంకటమల్లు	0-06	
						గుగులోత్ లక్ష్మి తండ్రి తిరుపతి	0-12 1/2	
						గుగులోత్ శ్రీనివాస్ తండ్రి వెంకటమల్లు	0-06	
						రోడ్డు	0-02	
					విస్తీర్ణం		2-10	
8	533	పట్టా	మెట్ట	0-26	భట్టు అమీన భర్త బాష్య Md బషీర్ తండ్రి అలిజన్ భట్టు రెడ్యా తండ్రి భాష	Md బషీర్ తండ్రి అలిజన్	0-16	3-తాటిచెట్లు 1-పైప్‌లైన్
						భట్టు అమీనా భర్త బాష	0-04 1/2	1-పైప్‌లైన్
						భట్టు రెడ్యా తండ్రి భాషా	0-05 1/2	1-పైప్ లైన్
					విస్తీర్ణం		0-26	
9	532	పట్టా	మెట్ట	0-23	అమీనా భర్త బాష్య భట్టు రాందన్ తండ్రి భాష	రోడ్డు	0-04	
						భట్టు రాందన్ తండ్రి భాష	0-11	1-పైప్ లైన్
						భట్టు రెడ్యా తండ్రి భాష	0-08	3- వేప చెట్లు
					విస్తీర్ణం		0-23	
10	511	పట్టా	మెట్ట	0-27	దోలి మాధవి భర్త సారంగం దోలి ఎల్లమ్మభర్త కొమురయ్య చేతి రేణుక భర్త ప్రవీణ్ గుగులోతు సోమన్న తండ్రి చంద్రబాను దోలి యాకయ్య తండ్రి పిచ్చయ్య దోలి రంగ తండ్రి పిచ్చయ్య లేల్ల శ్రీలత భర్త శ్రీనివాసులు గుగులోత్ జ్యోతి భర్త సోమన్న పుస రేణుక భర్త సోమయ్య సిరంగం లింగమ్మ భర్త చంద్రయ్య భూక్య కవిత భర్త భాస్కర్	రోడ్డు	0-02	
						దోలి సారంగం	0-02 1/2	
						భూక్య కవిత భర్త సుధాకర్	0-08 1/2	
						గుగులోత్ సోమన్న తండ్రి చంద్రు	0-14	1-పైప్ లైన్
					విస్తీర్ణం		0-27	
11	503	పట్టా	మెట్ట	0-03	దోలి యాకయ్య తండ్రి పిచ్చ య్య చిన్నాల రాజేశ్వరి తండ్రి ఉడుత రామచంద్రయ్య ఉడుత రామచంద్రయ్య తండ్రి సోమయ్య దోలి కొమురయ్య తండ్రి సాయిలు దోలి రంగ తండ్రి పిచ్చయ్య	ఉడుత రామ చంద్రు తండ్రి సోమయ్య	0-03	
12	510	పట్టా	మెట్ట	1-05	ఉడుత మహేష్ తండ్రి సాయిలు ఉడుత సాయిలు తండ్రి దుడయ్య ఉడుత దుడయ్య తండ్రి వీరయ్య ఉడుత రామచంద్రయ్య తండ్రి సోమయ్య ఉడుత స్వరూప తండ్రి రామచంద్రు ఉడుత దుడమ్మ తండ్రి దుడయ్య మహ్మద్ రహీం పాష తండ్రి అబ్బాసలి ఉడుత అశోక్ కుమార్ తండ్రి గట్టుమల్లు	Md రహీం పాషా తండ్రి అబ్బాస్ అలీ	0-02	
						ఉడుత రామ చంద్రయ్య తండ్రి సోమయ్య	0-16 1/2	1-పైప్‌లైన్ 2-మామిడి చెట్లు 1-కోకోనట్ 1-నిమ్మచెట్టు
						ఉడుత అశోక్ తండ్రి గట్టుమల్లు	0-02 1/2	1-పైప్‌లైన్ 2-మామిడి చెట్లు
						ఉడుత దుడయ్య తండ్రి వీరయ్య	0-06	1-పైప్‌లైన్
					విస్తీర్ణం		1-05	
13	506	పట్టా	మెట్ట	1-01	మహ్మ ద్ పర్జన భర్త యాకుబ్ పాష మహ్మ ద్ యాకుబ్ పాషా తండ్రి అబ్దుల్ సలాం మహ్మ ద్ అక్బర్ పాషా తండ్రి అబ్దుల్ సలాం మహ్మ ద్ రెహన భర్త అంకుశావాలి రుబిన భర్త కబీర్ మహ్మద్ అఫియ సబాహాట్ భర్త యాకుబ్ పాషా మహ్మ ద్ రెహన భర్త నబిసాబ్ మహ్మ ద్ సలీమా భర్త నబి సాబ్ మహ్మ ద్ అజీం పాషా తండ్రి మహబూబ్ పాషా అఫీన్ భర్త సాకలి ముస్తఫా మహ్మద్ అహ్మ ద్ పాష తండ్రి సత్తార్ మహ్మద్ కబీర్ తండ్రి ఉస్మాన్ మొహమ్మ ద్ అంకుశావలి తండ్రి అబ్దుల్ రెహమాన్ పంతంగి ఎల్లాగౌడ్ తండ్రి కొంరయ్య ఉడుత రామచంద్రయ్య తండ్రి సోమయ్య మహమ్మ ద్ అబ్దుల్ రహమాన్ తండ్రి అంకుస్ మహ్మ ద్ పర్జన భర్త యాకుబ్ పాష మహ్మ ద్ జమీల బేగం భర్త అబూబకర్	ఉడుత స్వరూప భర్త రామ చంద్రయ్య	0-16 1/2	6-తాటి చెట్లు
						Md రుబీన భర్త కబీర్	0-09 1/2	9-తాటి చెట్లు
						Md అజీం పాషా తండ్రి మొహమ్మద్ పాషా	0-07	3-తాటి చెట్లు
						Md ఫర్జాన భర్త యాకుబ్ పాషా	0-02 1/2	6-తాటి చెట్లు, పైప్ లైన్
						రోడ్డు	0-03 1/2	
						యాట స్వరూప	0-02	1-చింత చెట్టు, 1-నమిలి నార చెట్టు
					విస్తీర్ణం		1-01	
14	498	పట్టా	మెట్ట	0-22	మహ్మ ద్ సలాం తండ్రి అంకుస్ యట ఐలయ్య తండ్రి సోమయ్య మహ్మ ద్ అక్బర్ పాషా తండ్రి అబ్దుల్ సలాం మహ్మ ద్ అతఉల్ల తండ్రి సాహెబ్ హుసేన్ మహ్మ ద్ రెహన భర్త నబిసాబ్ మహ్మద్ యాకుబ్ పాషా తండ్రి అబ్దుల్ సలాం సంతోష్ కుమార్ మండల తండ్రి మల్లయ్య మండ ల మల్లయ్య తండ్రి యాకయ్య మండల సుధాకర్ తండ్రి మల్లయ్య మహ్మ ద్ పర్వాన తండ్రి యాకుబ్ పాష యాట తిరుపతి తండ్రి సోమయ్య Md జాబ్బార్ తండ్రి సలాం యట సోమయ్య తండ్రి ఐలయ్య ఉడుత యాకయ్య తండ్రి దుడయ్య మహ్మ ద్ ఖాసిం తండ్రి సాహెబ్ ఉసేన్ మహ్మ ద్ అబ్దుల్ రషీద్ తండ్రి శామశోద్దీన్	యాట స్వరూప	0-03	
						Md సలీం తండ్రి అంకుస్	0-11	3-తాటి చెట్లు, 1-పైప్ లైన్
						యాట తిరుపతి తండ్రి సోమయ్య	0-08	
						యాట ఐలయ్య తండ్రి సోమయ్య		
					విస్తీర్ణం		0-22	
15	490	పట్టా	మెట్ట	0-06	యట సోమయ్య తండ్రి ఐలయ్య యట ఐలయ్య తండ్రి సోమయ్య ఉబ్బ ని రమేష్ తండ్రి వెంకటి ఉబ్బ ని ప్రసాద్ తండ్రి లక్ష్మ య్య ఉబ్బని శ్రీధర్ తండ్రి లక్ష్మ య్య యాట స్వరూప భర్త రవి ఉబ్బని నర్సింహ తండ్రి సాయిలు ఉబ్బని శ్రీనివాస్ తండ్రి సాయిలు ఉబ్బని రవి తండ్రి సాయిలు మహ్మద్ సలీమ తండ్రి మహ్మ ద్ అలిజాన్ ఉబ్బని వెంకటయ్య తండ్రి సాయిలు మహ్మద్ సయ్యద్ అలీ తండ్రి ఎర్ర యాకుబ్ ఉబ్బని జానకిరామ్ తండ్రి మనోహర్ ఉబ్బని సత్యనారాయణ తండ్రి లక్ష్మ య్య	యాట తిరుపతి తండ్రి సోమయ్య	0-06	
						యాట ఐలయ్య తండ్రి సోమయ్య		
					విస్తీర్ణం		0-06	
	మొత్తం : 11-00 1/2							

5R-1L-7L డిస్ట్రిబ్యూటరీ నష్కల్ కెనాల్ కి.మీ. 0.000 నుండి 0.640(TE) వరకు

క్రమ సంఖ్య	సర్వే నెం.	యాజమాన్య స్వభావం	భూమి రకం	సేకరించవలసిన విస్తీర్ణం (ఎ.గుం.)	భూమికి సంబంధించిన వ్యక్తుల వివరాలు	వాస్తవ స్వాధీన దారు ఎంజాయ్‌మెంట్ ప్రకారం	విస్తీర్ణం	చెట్లు / కట్టడములు
1	77	పట్టా	మెట్ట	1-04	తాళ్ళపెల్లి సుమతి భర్త పురుపోత్తం రావు అన్నమనేని దేవేందర్ రావు తండ్రి సత్య నారాయణరావు తాండ్ర మంజుల భర్త ప్రమోద్ కుమార్ రావు అన్నంనేని యుగేందర్ తండ్రి సత్యనారాయణ	పిన్నింటి జానకి రామా రావు తండ్రి మాధవ రావు	1-04	80 - మామిడి చెట్లు
2	78	పట్టా	మెట్ట	0-22	పిన్నింటి సోమలక్ష్మి భర్త జానకి రామారావు పోలినేని మమత భర్త శ్రీధర్ తాండ్ర మంజుల భర్త ప్రమోద్ కుమార్ రావు	పిన్నింటి జానకి రామారావు తండ్రి మాధవ రావు	0-22	25 - మామిడి చెట్లు
3	81	పట్టా	మెట్ట	0-06	గుడూరు జగన్నా దం తండ్రి కొనేరు మామిడి లక్ష్మి కాంత తండ్రి లక్ష్మి నారాయణ కల్వగిరి రాజు తండ్రి సోమయ్య కల్వగిరి శ్రీను తండ్రి సోమయ్య	మామిడి రాజు	0-66	
4	82	పట్టా	మెట్ట	0-29 1/2	రామారావు రమేష్ తండ్రి బిక్షపతి రామారపు ఎల్లమ్మ భర్త బిక్షపతి రామారావు వెంకటమ్మ భర్త కిష్టయ్య	రామరపు ఎల్లమ్మ భర్త బిక్షపతి	0-06	
						రామరపు వెంకటమ్మ భర్త కిష్టయ్య	0-13 1/2	
					విస్తీర్ణం		0-29 1/2	
5	83	పట్టా	మెట్ట	0-32	వేల్పుల అయిలమ్మ భర్త రామయ్య ఒరుగంటి సునీత భర్త యాకయ్య	ఒరుగంటి సునీత భర్త యాకయ్య	0-32	3 - కొబ్బరి చెట్లు
6	84	పట్టా	మెట్ట	0-17	గొల్లపెల్లి వీరాస్వా మి తండ్రి సాయిలు గొల్లపెల్లి యాకయ్య రవి తండ్రి సాయిలు	గొల్లపెల్లి యాకయ్య గొల్లపెల్లి వీరాస్వా మి	0-17	
					విస్తీర్ణం		0-17	
7	85	పట్టా	మెట్ట	0-15 1/2	గొల్లపెల్లి వీరాస్వామి తండ్రి సాయిలు గొల్లపెల్లి యాకయ్య రవి తండ్రి సాయిలు	గొల్లపెల్లి యాకయ్య గొల్లపెల్లి వీరాస్వా మి	0-15 1/2	
					విస్తీర్ణం		0-15 1/2	
8	86	పట్టా	మెట్ట	1-15	ఆకారపు సంధ్యా రాణి భర్త సుధాకర్ కల్వగిరి రాజు తండ్రి సోమయ్య కల్వ గిరి శ్రీను తండ్రి సోమయ్య కల్వగిరి ఉప్ప లయ్య తండ్రి ఆగయ్య మమిడి లక్ష్మి నరాయణ తండ్రి నస్సూర్	కల్వగిరి శ్రీను తండ్రి సోమయ్య	0-15	1-పైప్ లైన్, 8-టేకు చెట్లు
						కల్వగిరి రాజు తండ్రి సోమయ్య కల్వగిరి ఉప్పలయ్య తండ్రి సర్వయ్య	0-31	
						పిన్నింటి జానకి రామారావు	0-09	
					విస్తీర్ణం		1-15	
9	87	పట్టా	మెట్ట	1-07	పిన్నింటి జానకిరామా రావు తండ్రి మాధవ రావు తాండ్ర మంజుల భర్త ప్రమోద్ కుమార్ రావు	పిన్నింటి జానకి రామారావు తండ్రి మాధవ రావు	1-07	14- మామిడి చెట్లు
10	101	పట్టా	మెట్ట	0-23	జక్కు ల మహేష్ తండ్రి వెంకటయ్య దానబోయిన కుమారస్వామి తండ్రి బిక్షపతి దానబోయిన రేణుక భర్త మహేష్ పిన్నింటి నరేష్ కుమార్ రావు తండ్రి వసంతరావు దానబోయిన పాపయ్య తండ్రి బిక్షపతి దానబోయిన బిక్షపతి తండ్రి పాపయ్య దానబోయిన యాకయ్య తండ్రి బిక్షపతి	పిన్నింటి నరేష్ కుమార్ రావు తండ్రి వసంత రావు	0-20	200 - జామాయిల్
						దానబోయిన కుమార్ తండ్రి బిక్షపతి	0-03	
					విస్తీర్ణం		0-23	
11	102	పట్టా	మెట్ట	1-05	పిన్నింటి వసంతరావు తండ్రి మాదవరావు దానబోయిన రాంనర్సమ్మ భర్త పాపయ్య పిన్నింటి లలిత భర్త వసంత రావ్ దానబోయిన యాకయ్య తండ్రి బిక్షపతి దానబోయిన కుమారస్వామి తండ్రి బిక్షపతి	దానబోయిన పాపయ్య తండ్రి బిక్షపతి	0-12	
						దానబోయిన యాకయ్య తండ్రి బిక్షపతి	0-15 1/2	
						దానబోయిన కుమార్ తండ్రి బిక్షపతి	0-17 1/2	
					విస్తీర్ణం		1-05	
12	104	పట్టా	మెట్ట	0-33	పిన్నింటి వసంతరావు తండ్రి మాదవరావు పిన్నింటి లలిత భర్త వసంత రావ్	పిన్నింటి వసంతరావు తండ్రి మాదవరావు	0-33	45- మామిడి చెట్లు
13	140	పట్టా	మెట్ట	0-05	కుందూరు రత్నాకర్ రెడ్డి తండ్రి వాసుదేవరెడ్డి కుందూరు కృష్ణారెడ్డి తండ్రి వాసుదేవరెడ్డి తక్కలపల్లి ప్రశాంత్ తండ్రి కాంతరావు రంగినేని సింధుర భర్త శ్రీనివాస్ రావు	తక్కల పల్లి కాంత రావు	0-05	40 - జామాయిల్
14	141	పట్టా	మెట్ట	0-33 1/2	గుండె కొంరయ్య తండ్రి వీరయ్య	గుండె కొమురయ్య తండ్రి వీరయ్య	0-33 1/2	
15	142	పట్టా	మెట్ట	0-05 1/2	పిన్నింటి లలిత భర్త వసంత రావ్ మిన్కూరి శారద తండ్రి రాంరెడ్డి పిన్నింటి వసంతరావు తండ్రి మాదవరావు సామల మౌనిక భర్త శ్రీకాంత్ రెడ్డి	మినుకురి శారద భర్త రామి రెడ్డి	0-05 1/2	
16	148	పట్టా	మెట్ట	1-22	M రాంరెడ్డి తండ్రి సోమిరెడ్డి ఈరెడ్డి యాకుబ్ రెడ్డి తండ్రి వెంకట్ రెడ్డి ఈరెడ్డి మంజుల భర్త దేవేందర్ రెడ్డి	మినుకురి రాం రెడ్డి	0-10 1/2	1-పైప్‌లైన్ 1-ట్రాన్స్‌ఫార్మర్ 5-కొబ్బరి చెట్లు
						ఈరెడ్డి యాకుబ్ రెడ్డి	0-19	1-పైప్‌లైన్
						మినుకురి రాం రెడ్డి	0-14	
						ఈరెడ్డి మంజుల భర్త దేవేందర్ రెడ్డి	0-01 1/2	2-టేకు చెట్లు
						ఈరెడ్డి యాకుబ్ రెడ్డి	0-17	
					విస్తీర్ణం		1-22	
17	158	పట్టా	మెట్ట	1-02	పిన్నింటి రామ రావు తండ్రి చొక్కరావు మర్ర రామ్ ప్రసాద్ తండ్రి రాజేందర్ నాగపురి రామలింగయ్య తండ్రి వెంకటయ్య నాగపురి నరేష్ తండ్రి ఉప్పలయ్య నాగపురి ఉప్ప లయ్య తండ్రి వెంకటయ్య	మర్ర శ్వేత	0-02	
						నాగ పురి రామ లింగం	1-00	
					విస్తీర్ణం		1-02	
18	159	పట్టా	మెట్ట	1-09	ఎనబోతుల మల్లేశం తండ్రి సోమయ్య ఎనబోతుల దేవేందర్ తండ్రి సోమయ్య	ఎనబోతుల దేవేందర్ తండ్రి సోమయ్య	0-19	
						ఎనబోతుల మల్లేశం తండ్రి సోమయ్య	0-30	1-పైప్‌లైన్
					విస్తీర్ణం		1-09	
19	187	పట్టా	మెట్ట	0-33 1/2	పెండ్లి వెంకటయ్య తండ్రి ఉప్పలయ్య వంగురి స్వామి తండ్రి యాకయ్య పెండ్లి యాకయ్య తండ్రి ఉప్పలయ్య వంగురి ఏసు తండ్రి యాకయ్య కుర రాజయ్య తండ్రి వీరయ్య లేదెళ్ళ వెంకయ్య తండ్రి అబ్బయ్య	వొంగురు ఏసు	0-01	
						పెండ్లి వెంకన్న	0-04 1/2	
						పెండ్లి యాకయ్య	0-11	
						ఒగురు స్వామి	0-10 1/2	
						రామరపు యాకయ్య తండ్రి దూలయ్య	0-06 1/2	
					విస్తీర్ణం		0-33 1/2	
20	188	పట్టా	మెట్ట	0-22	తొగారి లావణ్య భర్త సాంబరాజు తొగరు రాధిక భర్త శివకుమార్ రామారపు యాకయ్య తండ్రి దూడయ్య రామరపు పిచ్చయ్య తండ్రి సాయిలు	తొగారు లావణ్య భర్త సాంబ రాజు	0-20 1/2	
						రోడ్డు	0-01 1/2	
					విస్తీర్ణం		0-22	
21	193	పట్టా	మెట్ట	0-39	పోలె యాదగిరి తండ్రి అయిలయ్య పోలె కుమారస్వామి తండ్రి అయిలయ్య పోలే అయిలయ్య తండ్రి ఉప్పలయ్య పాలె కుమార్ తండ్రి ఉప్పలయ్య శృతి శ్రీరామ్ తండ్రి గౌరి శెట్టి వెంకట్ నాగరాజు	తొగరు సాంబశివ రాజు	0-06	
						పోలే కుమార్ తండ్రి ఉప్పలయ్య	0-04	
						పోలే ఐలమల్లు	0-05	
						పోలే యాదగిరి	0-15	
						శృతి శ్రీరామ్	0-09	15- పామాయిల్
					విస్తీర్ణం			
22	194	పట్టా	మెట్ట	0-08	తొగరు సాంబరాజు తండ్రి మల్లయ్య పోలే అయిలయ్య తండ్రి ఉప్పలయ్య తొగరు కొంరయ్య తండ్రి దూడయ్య తొగరు కిట్టి తండ్రి కొమురయ్య తొగరు రాజు తండ్రి కొమురయ్య పాలే కుమార్ తండ్రి ఉప్పలయ్య	తొగరు కొమురయ్య తండ్రి దూలయ్య	0-01	
						తొగరు రాజు తండ్రి కొమురయ్య	0-04 1/2	
						తొగరు సాంబశివ రాజు	0-02 1/2	
					విస్తీర్ణం		0-08	
23	196	పట్టా	మెట్ట	0-25	శృతి శ్రీరామ్ తండ్రి గౌరిశెట్టి వెంకట్ నాగరాజు	శృతి శ్రీరామ్	0-25	40- పామాయిల్
24	197	పట్టా	మెట్ట	0-30 1/2	పోలె పెద్ద స్వరూప భర్త బుచ్చయ్య గుజె ఎల్లమ్మ భర్త కొంరయ్య పోలె చిన్న స్వరూప భర్త బుచ్చయ్య	పోలె స్వరూప	0-05	
						పోలె అనిత భర్త రాకేష్	0-10 1/2	
						పోలే పెదులు	0-05 1/2	6-టేకు చెట్లు
						పోలే చిన్న బుచ్చయ్య	0-09 1/2	
							0-30 1/2	
25	198	పట్టా	మెట్ట	0-21 1/2	పోలే అనిత భర్త రాకేష్ పొలె సహదేవు తండ్రి కొమురుమల్లు పోలె చిన్న స్వరూప భర్త బుచ్చయ్య పోలె పెద్ద స్వరూప భర్త బుచ్చయ్య నాగపురి జయసుధ భర్త నర్సయ్య	గాజె ఎల్లమ్మ	0-12	
						నాగపురి రామ లింగం	0-02	
						జక్కుల ఐలయ్య	0-07 1/2	
					విస్తీర్ణం		0-21 1/2	
26	202	పట్టా	మెట్ట	0-31 1/2	నాగపురి విజయ్ కుమార్ తండ్రి రామలింగం నాగపురి ఎల్లగౌడ్ తండ్రి రామలింగం జక్కుల లక్ష్మి భర్త అయిలయ్య అన్నంనేని స్నెలాబ్ రావు తండ్రి మోహన్ రావు నాగపురి రామలింగయ్య తండ్రి వెంకటయ్య జక్కుల ఎల్లయ్య తండ్రి పాపయ్య కొమ్ము స్వరూప భర్త కొమురయ్య జక్కుల అయిలయ్య తండ్రి పాపయ్య జక్కుల కొంరయ్య తండ్రి పాపయ్య పోలె పెద్ద స్వరూప భర్త బుచ్చయ్య అన్నమనేని చందు తండ్రి భీంరావు అన్నమనేని శ్రవణ్ తండ్రి భీంరావు నాగపురి జయసుధ భర్త నర్సయ్య	జక్కుల అయిలయ్య	0-03 1/2	
						నాగ పురి రామ లింగం	0-07 1/2	
						జక్కుల అనిల్	0-06	
						జక్కుల కొము రయ్య	0-12 1/2	
						అన్నమనేని స్నెలాబ్ రావు	0-02	
					విస్తీర్ణం		0-31 1/2	
27	320	పట్టా	మెట్ట	0-10	గుంటుక యాకయ్య తండ్రి ఉప్పలయ్య అన్నంనేని స్నెలాబ్ రావు తండ్రి మోహన్ రావు కొమ్ము స్వరూప భర్త కొమురయ్య జక్కుల అయిలయ్య తండ్రి పాపయ్య కొమ్ము కొమురయ్య తండ్రి సుబ్బయ్య గుంటుక సోమయ్య తండ్రి మల్లయ్య జక్కుల కొంరయ్య తండ్రి పాపయ్య జక్కుల యకమ్మ భర్త కొమురయ్య గుంటుక యాకయ్య తండ్రి సోమయ్య గుంటుక ఉప్పలయ్య తండ్రి మల్లయ్య కొమ్ము నాగమ్మ భర్త సుబయ్య అన్నమనేని చందు తండ్రి భీంరావు అన్నమనేని శ్రవణ్ తండ్రి భీంరావు	రోడ్డు	0-02	
						గుంటక ఏకాంబరం గుంటుక మల్లేష్ తండ్రి సాయిలు	0-05	
						గుంటుక యాకయ్య	0-03	
					విస్తీర్ణం		0-10	
28	321	పట్టా	మెట్ట	0-36 1/2	గుంటుక భాస్కర్ తండ్రి బిక్షపతి గుంటుక బిక్షపతి తండ్రి యాకయ్య గుంటుక సాయిలు తండ్రి చినమల్లయ్య గుంటుక నాగరాజు తండ్రి వెంకటయ్య గుంటుక యాకాంబ్రం తండ్రి సాయిలు గుంటుక ఉప్పలయ్య తండ్రి మల్లయ్య గుంటక వెంకటయ్య తండ్రి పెద్దమల్లయ్య గుంటుక హరీష్ తండ్రి బిక్షపతి గుంటుక సైదమ్మ తండ్రి యాకయ్య గుంటుక మహేందర్ తండ్రి వెంకటయ్య గుంటుక మల్లేష్ తండ్రి సాయిలు	అన్నం నేని స్నెలాబ్ రావు	0-15	
						కొమ్ము కొము రయ్య	0-08 1/2	
						గుంటుక యాకయ్య	0-13	
					విస్తీర్ణం		0-36 1/2	
29	322	పట్టా	మెట్ట	0-13 1/2	గుంటుక రామ భర్త ఐలయ్య గుంటుక మల్లేష్ తండ్రి సాయిలు గుంటుక యాకాంబ్రం తండ్రి సాయిలు గుంటుక సమ్మయ్య తండ్రి కొమురయ్య గుంటుక అయిలయ్య తండ్రి సోమయ్య గుంటక రాజు తండ్రి సారయ్య గుంటుక నాగరాజు తండ్రి వెంకటయ్య గుంటుక మహేందర్ తండ్రి వెంకటయ్య గుంటక ప్రభావతి తండ్రి సమ్మయ్య గుంటుక యాకయ్య తండ్రి ఉప్పలయ్య ప్రాజెక్టు గుంటుక సైదమ్మ భర్త యాకయ్య	గుంటుక యాకయ్య	0-13 1/2	
					విస్తీర్ణం		0-13 1/2	
30	323	పట్టా	మెట్ట	1-19	పండెబోయిన వెంకటేశ్వర్లు తండ్రి ఉప్పలయ్య పండెబోయిన ఉప్పలయ్య తండ్రి వీరయ్య కాపిడి రవీందర్ రెడ్డి తండ్రి రాం రెడ్డి కాపిడి శ్రీపాల్ రెడ్డి తండ్రి రాం రెడ్డి ప్రాజెక్టు పండెబోయిన సమ్మక్క భర్త ఉప్పలయ్య గుంటుక శ్యాంసుందర్ తండ్రి సారయ్య పండెబోయిన అనిత భర్త దుర్గయ్య గుంటుక లింగమ్మ భర్త బిక్షపతి గుంటుక సారమ్మ భర్త సారయ్య	గుంటుక శ్యామ్ సుందర్ తండ్రి సారయ్య, పండెబోయిన అనిత భర్త దుర్గయ్య, గుంటుక సారమ్మ తండ్రి సారయ్య, గుంటుక లింగమ్మ భర్త బిక్షపతి, పండెబోయిన వెంకటేశ్వర్లు తండ్రి ఉప్పలయ్య	1-19	
					విస్తీర్ణం		1-19	
31	802	పట్టా	మెట్ట	0-39	పెండ్లి రమేష్ తండ్రి కొమురయ్య మిన్కూరి మోహన్ రెడ్డి తండ్రి సోమిరెడ్డి కాసారపు సృజన రెడ్డి భర్త రాంరెడ్డి మిన్కూరి దామోదర్ రెడ్డి తండ్రి సోంరెడ్డి పెండ్లి నరేష్ తండ్రి కొమురయ్య పెండ్లి ఎల్లయ్య తండ్రి పీరయ్య గుండె నర్సయ్య తండ్రి కొంరయ్య పెండ్లి శ్రీను తండ్రి కొమురయ్య	మినుకురి దామోదర్ రెడ్డి, పెండ్లి నరేష్, పెండ్లి శ్రీను, పెండ్లి రమేష్, పెండ్లి ఎల్లయ్య	0-39	
					విస్తీర్ణం		0-39	
32	803	పట్టా	మెట్ట	1-10 1/2	అర్వానపల్లి మమత భర్త ప్రవీణ్ కుమార్ పట్నం సమ్మయ్య కొంరయ్య పిన్నింటి మధుసూధన్ రావు తండ్రి వెంగల్ రావు	అర్వానపల్లి మమత	0-03 1/2	
						పిన్నింటి మధుసూధన్ రావు	0-03 1/2	
						పట్నం సమ్మయ్య	1-03 1/2	125-టేకుచెట్లు 1-పైప్‌లైన్
					విస్తీర్ణం		1-10 1/2	
33	804	పట్టా	మెట్ట	1-36	పిన్నింటి స్వప్న భర్త మధుసూదన్ రావు అర్వానపల్లి మమత భర్త ప్రవీణ్ కుమార్ అక్కటి నాగేశ్వర్ రావు తండ్రి జగన్నాధం వెన్నమనేని వెంకట్ రావు తండ్రి చలపతి రావు మజ్జిగపు సౌజన్య భర్త శ్రీనివాస్ రెడ్డి బోనస్ యాకయ్య తండ్రి కిష్టయ్య అక్కటి రాఘవేందర్ రావు తండ్రి నాగేశ్వర్ రావు	పిన్నింటి స్వప్న భర్త మధు సూదన్ రావు	0-38	104- మామిడి 200- ఫెన్సింగ్ పోల్స్ 6- లైన్ వైర్ 3- కొబ్బరి చెట్లు
						అర్వాన పల్లి మమత భర్త ప్రవీణ్ కుమార్	0-38	
					విస్తీర్ణం		1-36	
34	805	పట్టా	మెట్ట	0-05 1/2	రొండ్ల సంతోష్ రెడ్డి తండ్రి తిరుపతి రెడ్డి జన్నపురెడ్డి ప్రభాకర్ రెడ్డి తండ్రి వెంకట్రాం నరసింహా రెడ్డి వెన్నామనేని వినోద తండ్రి వెంకట్ రావు శ్రవణ్ కుమార్ రెడ్డి తండ్రి సంగమేశ్వర్ రెడ్డి	బోడ వెంకట రావు	0-05 1/2	
35	807	పట్టా	మెట్ట	2-20 1/2	నిమ్మ రామనిమ్మ భర్త సోమిరెడ్డి గంకిడి శైలజ భర్త మధుకర్ నిమ్మ పుల్లయ్య తండ్రి కనకయ్య నిమ్మ స్వరూప భర్త ధర్మయ్య మిన్కూరి మోహన్ రెడ్డి తండ్రి సోమిరెడ్డి మిన్కూరి దామోదర్ రెడ్డి తండ్రి సోంరెడ్డి అంగడి కొమురయ్య తండ్రి ఏల్లయ్య కాసారపు సృజన రెడ్డి తండ్రి రాంరెడ్డి గంకిడి యాకుబ్ రెడ్డి తండ్రి సోమిరెడ్డి మీన్కూరి నాగరాజు తండ్రి రాంరెడ్డి అంగడి సంతోష్ తండ్రి ఎల్లయ్య రామారావు సాలమ్మ భర్త మల్లయ్య గుండె సంతోష్ తండ్రి రాజయ్య గుండె మోహన్ బాబు తండ్రి రాజయ్య గుండె సురేష్ తండ్రి రాజయ్య	గుండె మోహన్ బాబు, గుండె సంతోష్, గుండె సురేష్	0-39	
						రామరపు సాలమ్మ భర్త మల్లయ్య	0-35	
						అంగడి మల్లయ్య, మినుకురి దామోదర్ రెడ్డి, కాసారపు రామి రెడ్డి, నిమ్మ సత్తెమ్మ భర్త పుల్లయ్య, గంగిడి యాకుబ్ రెడ్డి, నిమ్మ స్వరూప, నిమ్మ శైలజ సోమిరెడ్డి	0-26 1/2	
					విస్తీర్ణం		2-20 1/2	
36	808	ప్రభుత్వ	మెట్ట	6-21 1/2	ల్యాదల్లా యకమ్మ భర్త నర్సయ్య గుండె రామస్వామి తండ్రి నర్సయ్య అంగడి ఎల్లమ్మ భర్త అంగడి ఎల్లయ్య లేదాల్ల వీరయ్య తండ్రి కొంరయ్య కుంట వీరయ్య తండ్రి ఎల్లయ్య ల్యాదల్ల నర్సయ్య తండ్రి యాకయ్య ఉబ్బని రమేష్ తండ్రి వెంకటి నేరెల్లి చంద్రమ్మ భర్త రాజమల్లు ప్రభుత్వ భూమి ల్యాదల్ల నర్సయ్య తండ్రి ముత్తయ్య పెండ్లి వెంకటయ్య తండ్రి ఉప్పలయ్య R. అయిలయ్య తండ్రి దూడయ్య రామారపు ఐలయ్య తండ్రి కొమురయ్య గుంటక అయిలయ్య తండ్రి సోమయ్య నేరేళ్ళ నర్సయ్య తండ్రి వీరయ్య బర్ల బుచ్చయ్య తండ్రి అచ్చయ్య ల్యదల్ల యాకయ్య తండ్రి మారయ్య పంతంగి బిక్షపతి తండ్రి కొమురయ్య చాగంటి రాజయ్య తండ్రి యాకయ్య పట్నం లచ్చయ్య తండ్రి సోమయ్య రామారపు బాబు తండ్రి చాకలి వెంకటమల్లు గుండె పీరయ్య తండ్రి నర్సయ్య నేరెల్లి రాములు తండ్రి సాయిలు గుండె వీరయ్య తండ్రి కొంరయ్య గొల్లపెల్లి లక్ష్మ య్య తండ్రి అర్వపల్లి నేరెల్ల నర్సయ్య తండ్రి మల్లయ్య గంగారపు నర్సయ్య తండ్రి కొమురయ్య గుండె ఎల్లయ్య తండ్రి ముత్తయ్య గంటి బజారు తండ్రి రామయ్య గొల్లపెల్లి అర్వపల్లి తండ్రి బుచ్చయ్య రామారపు బిక్షపతి తండ్రి ఎల్లయ్య పెండ్లి అనిల్ తండ్రి కనుకయ్య ముర్పిరాల వెంకటమల్లు తండ్రి బాలమల్లు మారేపల్లి మల్లేష్ తండ్రి వీరయ్య నేరెల్లి దండయ్య తండ్రి ఎర్ర సాయిలు ఉబ్బని రవి తండ్రి సాయిలు పెండ్లి వెంకటయ్య తండ్రి అయిలయ్య లేదెళ్ళ వెంకయ్య తండ్రి అబ్బయ్య గుండె యాకయ్య తండ్రి సాయిలు మారేపల్లి మల్లేష్ తండ్రి వీరయ్య ల్యాదల్ల సమ్మయ్య తండ్రి వీరయ్య అంగడి సోమయ్య తండ్రి ఎల్లయ్య గుండె సాయిలు తండ్రి కొంరయ్య భాషబోయిన ఉమేష్ తండ్రి రత్నకర్ పెండ్లి ఎల్లయ్య తండ్రి సాయిలు ల్యాదల్ల ఎల్లమ్మ భర్త వెంకటయ్య పెండ్లి వెంకయ్య తండ్రి కొంరయ్య గుండె ఎల్లయ్య తండ్రి ముత్తయ్య మారేపల్లి కొమురయ్య తండ్రి వీరయ్య గుండె సాయిలు తండ్రి వెంకటయ్య లేదెళ్ళ వెంకయ్య తండ్రి అబ్బయ్య గుండె సాయిలు తండ్రి కొంరయ్య మోర్పిరాల సోమయ్య తండ్రి బాలయ్య రామవరం సోమయ్య తండ్రి లింగయ్య లేదాల్ల వెంకటయ్య తండ్రి దూడయ్య చౌద చెంద్రయ్య తండ్రి కిష్టయ్య చాకలి బక్కయ్య తండ్రి బాలయ్య పెండ్లి యెల్లయ్య తండ్రి వెంకటయ్య ల్యాదల్ల ఎల్లయ్య తండ్రి చంద్రయ్య రాంవరం ఎల్లయ్య తండ్రి పెదరామయ్య రామరపు యాకయ్య తండ్రి నర్సయ్య పెండ్లి మల్లయ్య తండ్రి చిన్న అయిలయ్య తండ్రి వెంకటయ్య గుండె నర్సయ్య తండ్రి కొంరయ్య G. సోమనర్సయ్య తండ్రి యాకయ్య బాషబోయిన సోమయ్య తండ్రి సోమయ్య ఆర్ కొంరయ్య తండ్రి చంద్రయ్య కదిరి సోమక్క తండ్రి వీరయ్య నేరేల్ల బిక్షపతి తండ్రి బాలయ్య రామవరం సోమయ్య తండ్రి వీరయ్య రామరపు నర్సయ్య తండ్రి మైసయ్య మోర్పిరాల సోమయ్య తండ్రి బాలయ్య పట్నం కొంరయ్య తండ్రి లచ్చయ్య నేరెల్లి రాములు పట్నం లచ్చయ్య తండ్రి సోమయ్య మొర్పిరాల యాకయ్య తండ్రి బాలయ్య రామారపు వెంకటయ్య తండ్రి దూడయ్య నేరెళ్ళి వీరయ్య తండ్రి బాలయ్య నేరెళ్ల సోమయ్య తండ్రి రామయ్య మచ్చ కోమల భర్త కుమారస్వామి లంబాడి చెక్క తండ్రి నర్సయ్య లేదాల్ల నర్సయ్య తండ్రి రాజమల్లయ్య ఆర్. ఎల్లయ్య తండ్రి మల్లయ్య పంతంగి యాకయ్య తండ్రి ఎల్లయ్య పెండ్లి పూలమ్మ భర్త కొమురయ్య పెండ్లి అయిలయ్య తండ్రి వీరయ్య రాంవరం మల్లయ్య తండ్రి సోమయ్య గుండె జగన్నాధం తండ్రి సాయిలు చెరిపాక సారయ్య తండ్రి నర్సయ్య గుండె సమ్మక్క భర్త రాజయ్య రాంవరంయాకయ్య	పంతంగి యాకయ్య తండ్రి ఎల్లయ్య	1-10	400- జామాయిల్ 1- బోర్‌వెల్
						వెంకట్రావు పట్నం సమ్మయ్య, పంతంగి బిక్షపతి తండ్రి కొమురయ్య, ఉబ్బని నర్సింహ తండ్రి సాయిలు, పెండ్లి రవీందర్	2-15	
						రోడ్డు	0-07	
						పెండ్లి దేవేందర్	0-06	
						మినుకురి దామోదర్ రెడ్డి, పెండ్లి పూలమ్మ భర్త కొమురయ్య	0-02	
						మినుకురి దామోదర్ రెడ్డి, పెండ్లి పూలమ్మ భర్త కొమురయ్య, గుండె మోహన్ బాబు	0-29	
						గుండె సంతోష్, గుండె సురేష్	1-03	
						రామరపు వెంకటయ్య (కుంటి)	0-03	
						అంగడి మల్లయ్య, అంగడి ఉప్పలయ్య, అంగడి సోమయ్య, అంగడి జయమ్మ భర్త పోచయ్య, అంగడి సారమ్మ భర్త సారయ్య	0-26 1/2	

(మిగతా 7వ పేజీలో)

మైక్రోసాఫ్ట్ సేవలు పునరుద్ధరణ

న్యూఢిల్లీ : ఔట్ లుక్, ఇ–మెయిల్, ఇతర కార్యాలయ సేవలకు అంతరాయం కలిగించిన భారీ ప్రపంచవ్యాప్త అంతరాయం తర్వాత శనివారం అన్ని మైక్రోసాఫ్ట్ ఉత్పత్తులు తిరిగి పనిచేయడం ప్రారంభించాయని 'కంపెనీ సర్వీస్ హెల్త్ పేజీ చూపించింది. ఈ సంఘటన పట్ల తాము తీవ్రంగా విచారిస్తున్నామని, నెట్ వర్క్, సామర్థ్య అప్‌గ్రేడ్ సమస్యే దీనికి కారణమని ఆ సంస్థ పేర్కొంది. శనివారం ఉదయం మైక్రోసాఫ్ట్ 365 (వ్యాపారం లేదా ఎంటర్‌ప్రైజ్) వినియోగదారు ఉత్పత్తులతో సహా 'అన్ని ఉత్పత్తులు పనిచేస్తున్నాయి' అని ఆ పేజీలో ఉంది. 'ఈ సంఘటన వల్ల మా వినియోగదారులకు, భాగస్వాములకు కలిగిన అంతరాయానికి మేం తీవ్రంగా చింతిస్తున్నాం. మా సేవలపై వారు ఉంచిన నమ్మకం మాకు తెలుసు.ఆ బాధ్యతను మేం చాలా తీవ్రంగా తీసుకుంటాం'అని మైక్రోసాఫ్ట్ ఒక పోస్టులో పేర్కొంది.

జవహర్‌లాల్ నెహ్రూకు
యావత్ దేశం నివాళి



న్యూఢిల్లీ : భారత తొలి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా శనివారం యావత్ దేశం ఆయనను స్మరించుకుంది. నెహ్రూ చిత్రపటం వద్ద పుష్పగుచ్ఛాల ఉంచి నివాళి అర్పించింది. ప్రధాని నరేంద్రమోదీ, ప్రతిపక్షనే రాహుల్‌గాంధీ, కాంగ్రెస్ సీనియర్ నాయకులను ఘన నివాళి అర్పించారు. దేశానికి నెహ్రూ చేసిన సేవలను కొనయాడారు. తొలి ప్రధానిని ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ ఒక రత్నంగా అభివర్ణించగా, పార్టీ అధినేత మల్లికార్జున్ ఖర్గే ఆధునిక భారతదేశపు వప్రధాన రూపశిల్పి' అని పేర్కొన్నారు. ఖర్గే, కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియా గాంధీ ఆయన స్మారక చిహ్నం వద్ద నివాళులర్పించేందుకు శాంతి వన్‌ను సందర్శించారు. రాజస్థాన్ మాజీ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్‌తో సహా పలువురు కాంగ్రెస్ నాయకులు హాజరయ్యారు. తరువాత ఖర్గే, సోనియా గాంధీ, పాత పార్లమెంట్ భవనమైన సంవిధాన్ సదన్‌లోని సెంట్రల్ హాల్‌లో ఉన్న నెహ్రూ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, ఇతర నాయకులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. 1889 నవంబర్ 14న అలహాబాద్‌లో జన్మించిన నెహ్రూ, స్వాతంత్ర్యం తర్వాత దేశానికి తొలి ప్రధానమంత్రి అయ్యారు. ఆయన 1964 మే 27న న్యూఢిల్లీలో మరణించారు. ఎక్స్ పోస్ట్‌లో నెహ్రూకు నివాళులర్పిస్తూ 'హింద్ రత్నం, భారతదేశపు మొదటి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా వినయపూర్వక స్వరాలు, ఆకాంక్షలను ఆలింగనం చేసుకునే ప్రజాస్వామ్యం మాత్రమే ఏకతాటిపై నిలపగలదని ఆయన గ్రహించారన్నారు. శాంతి వన్‌లో నెహ్రూకు ఘన నివాళులు అర్పిస్తున్నప్పుడు, రాజ్యాంగాన్ని, మన ప్రజాస్వామ్య సంస్థలను, మనల్ని ఏకం చేసే విలువలను పరిరక్షించడానికి, రక్షించడానికి, కాపాడటానికి మన సంకల్పాన్ని పునరుద్ఘాటించాలి అని ఆయన అన్నారు. హిందీలో చేసిన ఖర్గే మరో పోస్టులో నెహ్రూ పాత వీడియోను షేర్ చేశారు. 'దేశపు మొదటి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా మనం నివాళులు అర్పిస్తున్నాము. ఆయన చారిత్రాత్మక కృషి భారతదేశ స్వాతంత్ర్యం తర్వాత ఒక బలమైన, ఆధునిక, ప్రజాస్వామ్య, ప్రగతిశీల దేశానికి పునాది వేసింది' అన్నారు. 'బాలల దినోత్సవం సందర్భంగా పిల్లలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు. ప్రతి బిడ్డకు మంచి విద్య, సమాన అవకాశాలు మరియు వారి కలలను సాకారం చేసుకునే హక్కు లభించేలా చూసేందుకు మన సంకల్పాన్ని పునరుద్ధరించుకుందాం. నెహ్రూ ఆలోచనలు, ఆదర్శాలు ఈనాటికీ మనకు మార్గదర్శకంగా నిలుస్తున్నాయి' అని కాంగ్రెస్ అధ్యక్షుడు తన పోస్ట్‌లో పేర్కొన్నారు.

మతం ఒక దేశానికి ఏకైక ప్రాతిపదిక కాజాలదు

నెహ్రూ-ఆజాద్ భాగస్వామ్యాన్ని కొనియాడిన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేశ్



న్యూఢిల్లీ : భారతదేశం బహుళ మత సమాజం అయినప్పటికీ, ఒక దేశానికి మతం మాత్రమే ఏకైక ఆధారం కాజాలదని కాంగ్రెస్ నాయకుడు జైరామ్ రమేశ్ అన్నారు. కేవలం మత ప్రాతిపదికన పాకిస్తాన్ ఐక్యంగా ఉండదన్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జోస్యం 1971లోనే నిజమైందని ఆయన గుర్తుచేశారు. జవహర్‌లాల్ నెహ్రూ, మౌలానా ఆజాద్ ఇద్దరూ భారతదేశ మిశ్రమ వారసత్వానికి ప్రతీకలని రమేశ్ నొక్కిచెప్పారు. వారిద్దరూ ఆచారాలకు అంతగా కట్టుబడి ఉండకపోయినప్పటికీ, ఆధ్యాత్మిక భావాలు కలిగినవారని, దేశాన్ని ఐక్యంగా ఉంచాలంటే భారతదేశంలోని మతాలు, భాషలు, కులాలు, ప్రాంతాల వైవిధ్యాన్ని గౌరవించి, వేడుకగా జరుపుకోవాలని వారు గుర్తించారని రమేశ్ తెలిపారు. 'మతం ఆధారంగా ఒక దేశాన్ని నిర్మించలేమని మౌలానా నిరంతరం నొక్కిచెప్పారు. 1952 లేదా 1953లో, పశ్చిమ, తూర్పు పాకిస్తాన్‌లుగా విడిపోయిన దేశం కేవలం మత ప్రాతిపదికన ఐక్యంగా ఉండలేదని ఆయన జోస్యం చెప్పారు. 1971లో 'మౌలానా ఆజాద్ చెప్పింది నిజమైంది' అని పత్రికల శీర్షికలు ప్రకటించడంతో ఆ మాట నిజమని రుజువైంది' అని రమేశ్ అన్నారు. 1971లో, పాకిస్తాన్‌పై జరిగిన యుద్ధంలో భారతదేశం విజయం సాధించిన తర్వాత, పూర్వపు తూర్పు పాకిస్తాన్ నుండి స్వతంత్ర బంగ్లాదేశ్ ఆవిర్భవించింది. ఒక దేశానికి మతం ఒక్కటే ఆధారం కాజాలదు అని రమేష్ అన్నారు. నవంబర్ 11 మౌలానా ఆజాద్ జయంతి, నవంబర్ 14 పండిట్ నెహ్రూ జయంతి; మన చరిత్రలో ఈ రెండు రోజులకు ఎంతో ప్రాముఖ్యత ఉందని అందరూ గుర్తించారు. ఆధునిక భారతదేశాన్ని నిర్మించిన వ్యక్తులు— మొదట మౌలానా ఆజాద్, ఆ తర్వాత జవహర్‌లాల్ నెహ్రూ— ఈ తేదీల్లోనే జన్మించారు. 'నేను ఇమ్రాన్ ప్రతాప్‌గఢీని ఒక కోరిక కోరుతున్నాను: మనం నవంబర్ 14ను ఎంతో ఘనంగా జరుపుకుంటాం, అదే విధంగా ప్రతి ఏటా నవంబర్ 11న మౌలానా ఆజాద్ జయంతిని కూడా చాలా గంభీరంగా నిర్వహించాలి.

(6వ పేజీ తరువాయి)

					తండ్రి అగయ్య		
					గుండె సోమయ్య తండ్రి లింగయ్య		
					కుల్ల భాగ్యమ్మ		
					తండ్రి వీరాస్వామి		
					పట్నం కొండయ్య		
					తండ్రి లచ్చయ్య		
					నేరేళ్ళ దగ్గయ్య తండ్రి వీరయ్య		
					రామవరం కుంటి		
					మల్లయ్య తండ్రి కొండయ్య		
					కొమురయ్యతండ్రి		
					పెండ్లి యాకయ్య		
					పెండ్లి వెంకటయ్య		
					తండ్రి ఉప్పలయ్య		
					పట్నం ఉప్పలయ్య తండ్రి పుల్లయ్య		
					పంతంగి యాకయ్య		
					తండ్రి ఎల్లయ్య		
					ల్యడల్ ఎల్లయ్య తండ్రి		
					లేదెళ్ళ వెంకయ్య		
					నెల్లె సోమయ్య తండ్రి రామయ్య		
					పట్నం సమ్మయ్య		
					తండ్రి కొండయ్య		
					ఎదునుతల సరిత		
					భర్త యకస్వామి		
					రామరపు అశోక్		
					తండ్రి మల్లయ్య		
					విస్తీర్ణం		
					తిరుమలాయ రోడ్డు		0-04
					రాయపర్తి రోడ్డు		0-04
మొత్తం : 35-37							35-17
4R-1L-7L డిస్ట్రిబ్యూటరీ నష్యల్ కెనాల్ కి.మీ. 2.642 నుండి 2.918(TE) వరకు							
1	761	పట్టా	మెట్ట	0-36 1/2	రొండ్ల పవన్ కుమార్ రెడ్డి తండ్రి సంగమేశ్వర్ రెడ్డి రొండ్ల సంతోష్ రెడ్డి తండ్రి తిరుపతి రెడ్డి	ముక్కల నరేందర్ రెడ్డి	0-14 1/2
					నల్లతీగల ఎల్లయ్య తండ్రి లక్ష్మి నర్సు		
					వెన్నామనేని వినోద తండ్రి వెంకట్ రావు		
					తొట్ట వీరస్వామి తండ్రి మల్లయ్య	వీరమనేని సత్యనారాయణ రావు	0-15 1/2
					జన్నపురెడ్డి ప్రభాకర్ రెడ్డి తండ్రి వెంకట్రాం నరసింహ రెడ్డి		
					ఉడుత దూడయ్య తండ్రి చిన్న మల్లయ్య		
					ముక్కాల నరేందర్ రెడ్డి తండ్రి భాస్కర్ రెడ్డి		
					తొట రాములు తండ్రి మల్లయ్య	ఉడుత ఎల్లయ్య	0-06 1/2
					ఉడత ఎల్లయ్య తండ్రి చిన్న మల్లయ్య		
					విస్తీర్ణం		0-36 1/2
2	764	పట్టా	మెట్ట	0-13	వీరమనేని వెంకటేశ్వర్ రావు తండ్రి రాజేశ్వర్ రావు రొండ్ల పవన్ కుమార్ రెడ్డి తండ్రి సంగమేశ్వర్ రెడ్డి రొండ్ల సంతోష్ రెడ్డి తండ్రి తిరుపతి రెడ్డి వీరనేని రవీందర్ రావు తండ్రి వెంకట్రావు జన్నపురెడ్డి ప్రభాకర్ రెడ్డి తండ్రి వెంకట్రాం నరసింహ రెడ్డి వీరనేని రాజేశ్వర్ రావు తండ్రి సోమేశ్వర్ రావు దోకుడు బుచ్చమ్మ తండ్రి చంద్రమౌళి వెన్నామనేని వినోద భర్త వెంకట్ రావు	ఉడుత ఎల్లయ్య	0-13
మొత్తం : 1-09 1/2						మొత్తం : 1-09 1/2	
1L-6L-7L డిస్ట్రిబ్యూటరీ నష్యల్ కెనాల్ కి.మీ. 3.043 నుండి 3.375(TE) వరకు							
1	623	పట్టా	మెట్ట	0-36	కర్ర అనంతరెడ్డి తండ్రి పుల్లారెడ్డి	అనుమోలు వెంకట్ రెడ్డి తండ్రి పుల్లారెడ్డి	0-29 1/2	300-కూయాలి
					కర్ర శ్రీనివాస్ రెడ్డి తండ్రి రాంరెడ్డి	కర్ర భాస్కర్ రెడ్డి తండ్రి రాంరెడ్డి	0-06 1/2	10-పాపాలి
					విస్తీర్ణం		0-36	
2	625	పట్టా	మెట్ట	0-19	కర్ర రవీందర్ రెడ్డి తండ్రి రాంరెడ్డి బక్క మౌనిక భర్త శ్రీను బక్క మంజుల భర్త రాములు బక్క సోమయ్య తండ్రి కొమురయ్య	కర్ర భుజేంద్ర రెడ్డి తండ్రి రాంరెడ్డి	0-12	100-టేకు, 20-కొబ్బరి, స్ప్లిట్ ఫ్లెక్సీ ఏకేమ్స్
						బక్క మౌనిక భర్త శ్రీను రోడ్డు	0-04	
							0-03	
					విస్తీర్ణం		0-19	
3	687	పట్టా	మెట్ట	0-06	వెంకట్రావు తాళ్లపల్లి తండ్రి శ్రీనివాస్ రావు కర్ర రవీందర్ రెడ్డి తండ్రి రాంరెడ్డి కర్ర జాన్ సన్ రెడ్డి తండ్రి రవీందర్ రెడ్డి కర్ర కరుణాకర్ రెడ్డి తండ్రి రవీందర్ రెడ్డి కర్ర రోహిత్ రెడ్డి తండ్రి రవీందర్ రెడ్డి కర్ర నిర్మల భర్త ప్రభాకర్ రెడ్డి కర్ర భరత్ బాబు తండ్రి ప్రభాకర్ రెడ్డి కర్ర శరత్ బాబు తండ్రి ప్రభాకర్ రెడ్డి	కర్ర నిర్మల భర్త ప్రభాకర్ రెడ్డి	0-06	1-పైప్ లైన్, 1-వేప, ఫెన్సింగ్
4	688	పట్టా	మెట్ట	0-04 1/4	వెంకట్రావు తాళ్లపల్లి తండ్రి శ్రీనివాస్ రావు కర్ర రవీందర్ రెడ్డి తండ్రి రాంరెడ్డి కర్ర జాన్ సన్ రెడ్డి తండ్రి రవీందర్ రెడ్డి కర్ర కరుణాకర్ రెడ్డి తండ్రి రవీందర్ రెడ్డి కర్ర రోహిత్ రెడ్డి తండ్రి రవీందర్ రెడ్డి	కర్ర రవీందర్ రెడ్డి తండ్రి రవీందర్ రెడ్డి	0-04 1/4	
మొత్తం : 1-25 1/4								
పూర్తి మొత్తం : 49-32 1/4								

ఇట్టి ప్రకటన (డిక్లరేషన్) భూసేకరణలో సముచిత పరిహారము మరియు పారదర్శకత, పునరావాస, పునరాస్థాపన హక్కు చట్టం, 2013 (నెం. 30/2013) లో సెక్షన్ -15 అనుసరించి భూసేకరణ పై ఆసక్తి గల వ్యక్తులు దాకలు చేసిన అభ్యంతరములు / ఆక్షేపణలు విచారించిన మీదట ఈ ప్రకటన జారి చేయడమైనది.

భూసేకరణ కారణంగా నిరాశ్రయం పొందే అవకాశం ఉన్న కుటుంబాలు ఏమి లేవు, ప్రభుత్వ ఆస్తులు ఏమి ఇందులో లేవు, మతపరమైన కట్టడములు కానీ ప్రదేశములు కానీ ఇందులో లేవు మరియు ఎటువంటి కులవృత్తులవారు, చిరు వ్యాపారులు, స్వయం ఉపాధి పొందేవారు కాని ఈ ప్రాజెక్ట్ మూలంగా నష్టపోవడం లేదు. కావున, సెక్షన్ 31 మరియు చాప్టర్ - III, భూసేకరణలో సముచిత పరిహారము మరియు పారదర్శకత, పునరావాస, పునరాస్థాపన హక్కు చట్టం, 2013 (నెం. 30/2013) లోని విషయములు ఈ ప్రాజెక్ట్ కు వర్తించవు.

భూసేకరణ చేపట్టబడిన భూమిలో బొగ్గు, ఇనుము, సున్నపు రాయి మరియు ఖనిజములు, ఇట్టి భూములలో లేదా కొంత భాగము లభ్యమైనచో ఆ ఖనిజములు ప్రాజెక్ట్ నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో వాటిని స్వీకరించబడును, లేనియెడల స్వీకంచబడవు.

పైన చూపిన భూసేకరణ చేయు భూమి యొక్క ప్లాను మరియు వివరములు జిల్లా కలెక్టర్, వరంగల్ మరియు రెవెన్యూ డివిజినల్ అధికారి, వరంగల్ గారి కార్యాలయములో అందుబాటులో ఉంచనైనది. సంబంధిత వ్యక్తులు భూసేకరణకు సంబందించిన భూముల ప్లానును కార్యాలయము పని చేయు దినములలో తనిఖి చేసుకోవచ్చును.

సం/-	సం/-	సం/-
భూసేకరణ అధికారి మరియు, రెవిన్యూ డివిజినల్ అధికారి, వరంగల్	అదనపు కలెక్టర్, (రెవెన్యూ) వరంగల్	జిల్లా కలెక్టర్, వరంగల్

DIPR RO NO. 1157/LA/PP/Advt/Pub/2026-27

తొలగించిన హిందూ ఓటర్ల
పేర్లు, నియోజకవర్గాలు వెల్లడించాలి

యుపి సిఎం యోగి ఆదిత్యనాథ్‌కు కపిల్ సిబల్ డిమాండ్



న్యూఢిల్లీ : ఓటర్ల తొలగింపుపై యుపి సిఎం యోగి ఆదిత్యనాథ్‌కు రాజ్యసభ ఎంపి కపిల్ సిబల్ పలు ప్రశ్నలు సంధించారు. రాష్ట్ర ఓటర్ల జాబితా నుంచి 1.27 కోట్ల హిందూ ఓటర్ల పేర్లను తొలగించారని యోగి వ్యాఖ్యానించగా, ఆ పేర్లను, సంబంధిత నియోజకవర్గాల వివరాలను వెల్లడించాలని సిబల్ డిమాండ్ చేశారు. శనివారం ఢిల్లీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సిబల్ మాట్లాడుతూ ఆదిత్యనాథ్ కేవలం ఒక సంఖ్యను చెప్పడం కాకుండా, ఆ అంకెకు ఎలా వచ్చారో వివరించి, వివరాలను బహిరంగపర చాలని అన్నారు. 'యోగీ జీ, ఏ పేర్లు తొలగించబడ్డాయో మీకు తెలిస్తే, వాటిని ప్రజల ముందు ఉంచండి. ఏ నియోజకవర్గాల నుంచి ఏ పేర్లు తొలగించబడ్డాయి?' అని ఆయన ప్రశ్నించారు. ఓటర్ల జాబితా నుంచి వాస్తవంగా తొలగించబడని పేర్లను ఫారం 8 ద్వారా చేర్చడంపై కూడా ఆయన హెచ్చరించారు. ఇలా చేర్చడం వల్ల ఎన్నికల పరిణామాలు ఉండవచ్చని అన్నారు. 'తొలగించని పేర్లను ఫారం 8 ద్వారా మళ్లీ చేర్చడం జరగకూడదు. ఒక కోటి పేర్లు చేర్చితే, వారు (బిజెపి) ఎన్నికల్లో గెలుస్తారు' అని ఆయన అన్నారు. సవరణ ప్రక్రియ సక్రమంగా జరిగిందని ఉత్తర ప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కేశవ్ ప్రసాద్ మౌర్య చేసిన వాదనతో యోగి ఆదిత్యనాథ్ వాదనను పోలుస్తూ, అసలు ఏం జరుగుతోందనే దానిపై స్పష్టత లేదని సిబల్ అన్నారు. ఉత్తర ప్రదేశ్‌లో ఆజాద్ సమాజ్ పార్టీ (కాన్షీ రామ్), ఆల్ ఇండియా మజ్లిస్–ఎ–ఇత్తెహాదుల్ ముస్లిమీన్ (ఎఐఎంఐఎం) మధ్య ఇటీవల ప్రకటించిన పొత్తు వల్ల ఎన్నికలపై పడగల ప్రభావం గురించి కూడా సిబల్ హెచ్చరించారు. ఈ పొత్తు షెడ్యూల్డ్ కులాలు (ఎస్సీ), షెడ్యూల్డ్ తెగలు (ఎస్టీ), మైనారిటీ వర్గాల నుండి ఓట్లను ఆకర్షించి, తద్వారా సమాజ్‌వాదీ పార్టీ, కాంగ్రెస్ ఓట్ల వాటాను ప్రభావితం చేయగలదని ఆయన అన్నారు. సీట్లు గెలుచుకోవడానికి సరిపోకపోయినా, నగిన ఎంపి చంద్రశేఖర్ ఆజాద్ నేతృత్వంలోని ఆజాద్ సమాజ్ పార్టీ (కాన్షీ రామ్), అసదుద్దీన్ ఒవైసీకి చెందిన ఎఐఎంఐఎం పార్టీలకు ఎస్సి, ఎస్టి, మైనారిటీ వర్గాల నుంచి కొన్ని ఓట్లు వస్తాయని సిబల్ అన్నారు. ఓటర్ల జాబితాలో జరిగిన అవకతవకలపై సిబల్ మాట్లాడుతూ, మహారాష్ట్ర, ముఖ్యంగా పుణెలోని ఉదంతాలను ఉదహరించారు. అక్కడ ఓటర్లను తప్పుగా తొలగించడం, నియోజకవర్గాల మధ్య పేర్లను మార్చడం వంటి ఫిర్యాదుల కారణంగా విచారణ జరిగిందని ఆయన తెలిపారు. ఓటర్ల నమోదుకు సంబంధించిన నిబంధనలను వివరిస్తూ, ఓటర్ల జాబితాలో చేరాలనుకునే వ్యక్తి ఫారం 6ను, పేరు తొలగింపు కోసం ఫారం 7ను ఉపయోగిస్తారని, ఇక నివాసం మార్చడానికి లేదా వివరాలను సరిచేయడానికి ఫారం 8 ఉద్దేశించబడిందని ఆయన అన్నారు. ఫారం 6, 8లను సంబంధిత ఓటరే దాఖలు చేయాల్సి ఉండగా, నిర్దేశిత ప్రక్రియకు లోబడి, ఫారం 7 ద్వారా మరొక వ్యక్తి ఓటరు పేరును తొలగించాలని కోరవచ్చని ఆయన తెలిపారు. జాతీయ స్థాయిలో, ఎన్నికల సంఘం క్షమించరాని తప్పులు చేసింది. ఇది ప్రజాస్వామ్యానికి చేసిన ద్రోహం అని ఆయన పేర్కొన్నారు. పార్లమెంటు వర్షాకాల సమావేశాల రెండో విడతపై వస్తున్న ఊహాగానాల గురించి స్పందిస్తూ, అందులో పెద్దగా కార్యకలాపాలు జరిగే అవకాశం లేదని సిబల్ అన్నారు. మొదటి విడత ఏమాత్రం ఫలప్రదం కాలేదని, రెండో విడత కూడా అలాగే ఉంటుందని ఆయన వ్యాఖ్యానించారు. తృణమూల్ కాంగ్రెస్, శివసేన (యుబిటి)లకు చెందిన ఎంపిలు పార్టీ మారడం వెనుక, ఉభయ సభల్లో బిజెపికి మూడింట రెండు వంతుల మెజారిటీని కల్పించాలనే లక్ష్యం ఉందని ఆయన ఆరోపించారు.

అజిత్ పవార్ మృతితో
ఎన్‌సిపి విలీనానికి తెర

మా పార్టీ ఎప్పటికీ ఎన్‌డిఎలో చేరదు: సుప్రియా సూలే



ముంబయి : నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్‌సిపి)ల విలీనంపై సుప్రియా సూలే స్పందించారు. తన సోదరుడు అజిత్ పవార్ మరణంతోనే ఎన్‌సిపిలోని రెండు వర్గాల విలీనానికి సంబంధించిన చర్చలు తన దృష్టిలో ముగిసిపోయాయని, ఆ తర్వాత అటువైపు నుంచి ఎటువంటి సమాచారం అందలేదని స్పష్టం చేశారు. తమ పార్టీ బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఎలో చేరుతుందనే ఊహాగానాలను ఆమె ఖండించారు. శరద్ పవార్ నేతృత్వంలోని ఎన్‌సిపి (ఎస్‌పి), మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్‌సిపి వర్గాలు మళ్లీ ఏకం కాబోతున్నాయనే చర్చలు జరుగుతున్న నేపథ్యంలో సుప్రియా సూలే ఈ స్పష్టతనిచ్చారు. 'నా సోదరుడు (అప్పటి ఎన్‌సిపి అధినేత అజిత్ పవార్) జీవించి ఉన్నప్పుడు విలీనంపై చర్చలు జరిగాయి. ఒక తేదీని కూడా ఖరారు చేశారు. కానీ, ఆయన మరణించిన రోజునే, నా దృష్టిలో, మా పార్టీలో విలీనానికి సంబంధించిన అంశం పూర్తిగా ముగిసిపోయింది' అని సూలే శనివారం ముంబయిలో విలేకరులతో అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న కూటమిలో (ఎన్‌డిఎ) తమ పార్టీ చేరుతుందనే ప్రచారానికి మీరు 'పూర్ణవిరామం' పెట్టారా అని అడగగా, ఎన్‌డిఎలో చేరే అంశంపై ఎటువంటి చర్చలే జరగలేదని, అసలు చర్చలే మొదలవ్వనప్పుడు, ఇక ముగింపు అనే ప్రశ్నే ఎక్కడ వస్తుంది? అని ఆమె ప్రశ్నించారు. అజిత్ పవార్ మరణం తర్వాత విలీన అంశంపై తమ పార్టీ ఎటువంటి ప్రకటన చేయలేదని, అలాగే అవతలి వర్గం చేసిన వ్యాఖ్యలకు కూడా తాము ఎటువంటి సమాధానం ఇవ్వలేదని బారామతి ఎంపి తెలిపారు. గత కొన్ని నెలలుగా తమ పార్టీ తరపున ఎవరూ ఈ అంశంపై మాట్లాడలేదని సూలే పేర్కొన్నారు. 'అజిత్ పవార్ వర్గం నుంచి విలీనానికి సంబంధించి నాకు ఒక్క ఫోన్ కాల్, వాట్సాప్ సందేశం, ఎస్ఎంఎస్, లేఖ లేదా ఇ–మెయిల్ కూడా రాలేదు. ఎవరూ నన్ను సంప్రదించలేదు, ఎవరూ నన్ను కలవలేదు' అని సూలే స్పష్టం చేశారు. అజిత్ పవార్‌తో తనకున్న బంధం రాజకీయ కోణంలో కాకుండా, అనురాగంతో కూడినదని ఆమె చెప్పారు. అజిత్ పవార్ వర్గానికి చెందిన ఛగన్ భుజ్బల్, సునీల్ తత్కారే, ప్రఫుల్ పటేల్, హసన్ ముష్రిఫ్ వంటి సీనియర్ నాయకులు చేసిన వ్యాఖ్యలపై తాను స్పందించబోనని సూలే చెప్పారు. పార్టీ విలీనం గురించి పదే పదే అడుగుతున్న ప్రశ్నలపై అసహనం వ్యక్తం చేసిన సూలే, మీడియా వారు విధాసపరమైన ముఖ్యమైన అంశాలపై దృష్టి సారించాలని, రాజకీయ నాయకులను జవాబుదారీగా ఉంచాలని కోరారు. 'దేశం, ప్రపంచం ముందు అనేక కీలక సమస్యలు ఉన్నాయి. చర్చించాల్సిన గంభీరమైన విధానపరమైన అంశాలు ఉన్నాయి. ఎఫ్‌సిఆర్ఎ బిల్లు, 'ఒకే దేశం, ఒకే ఎన్నిక' వంటి అనేక ముఖ్యమైన విషయాలు మన ముందు ఉన్నాయి. మనం వీటిపై చర్చించాలి' అని ఆమె అన్నారు.

'అబ్ కీ బార్ 400 పార్'
నినాదం ఇప్పుడు నిజమైంది

ఢిల్లీ కాలుష్యంపై కాంగ్రెస్ వ్యంగ్యాస్త్రాలు

న్యూఢిల్లీ : ప్రధాని నరేంద్ర మోదీ గతంలో ఇచ్చిన 'అబ్ కీ బార్ 400 పార్' (ఈసారి 400 దాటుతాం) అనే నినాదాన్ని ఉటంకిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆయనపై వ్యంగ్యాస్త్రాలు సంధించింది. ఢిల్లీలో గాలి నాణ్యత సూచిక (ఎక్యూఐ) స్థాయిలు 400 దాటడాన్ని ప్రస్తావిస్తూ, ఆ నినాదం ఇప్పుడు నిజమైందని ఎద్దేవా చేసింది. శనివారం ఎక్స్ వేదికగా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేశ్ మోదీపై తీవ్ర విమర్శలు గుప్పించారు. 'అబ్ కీ బార్, ఎక్యూఐ 400 పార్ (ఈసారి ఏక్యూఐ 400 దాటింది). తరచుగా ఉపన్యాసాలు ఇచ్చే ప్రధాన మంత్రిని 'ప్రవచనమంత్రి' అని పిలవవచ్చు. ఆయన ఇచ్చిన నినాదం ఇప్పుడు ఎక్యూఐ విషయంలో నిజమైంది! అంతేకాదు, 2024 సార్వత్రిక ఎన్నికల సమయంలో, ఎన్‌డిఎ కూటమికి లోక్‌సభలో 400కు పైగా స్థానాలు వచ్చేలా ఓటు వేయాలని కోరుతూ ప్రధాని నరేంద్ర మోదీ 'అబ్ కీ బార్ 400పార్' అనే నినాదాన్ని ఇచ్చారు. అప్పట్లో గాలిలోకి నినాదాలు విసిరారు, ఇప్పుడు అదే గాలి విషపూరితంగా మారింది. ఢిల్లీ ప్రపంచంలోనే అత్యంత కాలుష్యంతో కూడిన నగరంగా మారింది. గాలి ఎంత విషపూరితంగా మారిందంటే, శ్వాస తీసుకోవడమే కష్టతరమైంది. దీనివల్ల పిల్లలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. శ్వాసకోశ ఇబ్బందులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ఫలితంగా ఆసుపత్రుల్లో రోగుల సంఖ్య కూడా అధికమవుతోంది' అని రమేశ్ పేర్కొన్నారు. నగరంలోని పలు గాలి నాణ్యత పర్యవేక్షణ కేంద్రాల్లో గత కొన్ని రోజులుగా ఎక్యూఐ స్థాయిలు తీవ్రమైన విభాగంలో నమోదవుతున్నాయి. శుక్రవారం నాడు ఢిల్లీ సగటు ఎక్యూఐ కూడా 400 మార్కును దాటిపోయింది. ఈ నేపథ్యంలో జైరాం రమేశ్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.

చైనాతో భారతదేశ సరిహద్దు...
'మరింత సజీవంగా' మారింది

విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి జైశంకర్ కీలక వ్యాఖ్య



న్యూఢిల్లీ : చైనాతో భారతదేశ సరిహద్దు 'మరింత సజీవంగా మారింది' అని, దీనికి భారత సైనికుల నిరంతర నిబద్ధత చాలా అవసరమని శనివారం విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి ఎస్. జైశంకర్ పేర్కొన్నారు. సరిహద్దు వెంబడి మౌలిక సదుపాయాలను పెంపొందించడానికి అనుసరిస్తున్న విధానాన్ని ఆయన వివరించారు. 2020లో తూర్పు లద్దాఖ్‌లోని గల్వాన్‌లోయలో జరిగిన ఘోరమైన ఘర్షణల తర్వాత, వాస్తవ నియంత్రణ రేఖ (ఎల్‌ఏసి) వెంబడి భారత్ తన సైనిక సామర్థ్యాలను బలోపేతం చేసుకుందని మంత్రి జైశంకర్ వెల్లడించారు. తూర్పు లద్దాఖ్‌లో నాలుగేళ్లకు పైగా కొనసాగుతోన్న సరిహద్దు ప్రతిష్ఠంభన అనంతరం తీవ్రమైన ఒత్తిడికి గురైన తమ సంబంధాలను సాధారణీకరించుకోవడానికి న్యూఢిల్లీ, బీజింగ్‌లు చేస్తున్న ప్రయత్నాల మధ్య అత్యున్నతస్థాయి నాయకత్వ సదస్సులో జరిగిన ఒక సంవాదాత్మక సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. 'గత కొన్నేళ్ల గురించి ఒకసారి ఆలోచించండి. కొంత సొరంగం నిర్మించారని, కొత్త వంతెన కట్టారని, మరో విమానాశ్రయం ప్రారంభించారని, మీరు ఇప్పుడు ఎంత తరచుగా చదువుతున్నారు?. ఈ వార్తలు మీకు మరింత తరచుగా అందుతున్నాయి' అని మంత్రి అన్నారు. ఈ రోజు జరిగిన పరిణామం ఏమిటంటే, చైనాతో ఉన్న సరిహద్దు ఒకవిధంగా మరింత ఉద్రిక్తంగా మారింది. దీనికి నిరంతర ప్రాతిపదికన మరింత మోహరింపు అవసరమైంది. వాస్తవానికి, మేం అప్పటికే పనిచేసిన పనివల్లే, ఆ సంఖ్యలో దళాలను అక్కడ మోహరించడం సాధ్యమైంది. 'వాస్తవానికి, మేం కొనసాగిస్తున్న పని ఆ సంఖ్యలను అలాగే కొనసాగిస్తుంది' అని మం

రెచ్చగొట్టనంతకాలం దాడులు వాయిదా



వాషింగ్టన్: ఇరాన్ ప్రభుత్వం, యెమెన్‌లోని హౌతీలు తనను కొత్త చర్యలతో రెచ్చగొట్ట కుండా ఉన్నంతకాలం దాడులను వాయిదా వేస్తానని సీనియర్ సలహాదారులకు డోనాల్డ్ ట్రంప్ చెప్పినట్లు ఈ విషయంతో సన్నిహితంగా ఉండే ముగ్గురు అధికారులు చెప్పారని ఒక నివేదిక వెల్లడించింది. ఇటీవలికాలంలో ట్రంప్ యుద్ధాన్ని తీవ్రతరం చేస్తానని ఒకసారి, శత్రుత్వాన్ని తగ్గించుకుంటానని మరోసారి పరస్పర ప్రకటనలు చేస్తూ ఊగిసలాట ధోరణి ప్రదర్శిస్తున్నారు. మధ్యంతర ఎన్నికల్లో ఓటమి తర్వాత ఇరాన్‌తో యుద్ధం దాదాపు ముగిసినట్లేనని అన్నారు. ఐతే ప్రజల మద్దతు లేని ఈ యుద్ధాన్ని ఎలా ముగించాలనే విషయంలో ఇప్పటికీ ట్రంప్ ఒక తుది నిర్ణయానికి వచ్చినట్లు కనిపించలేదని ఆ ముగ్గురు అధికారులు చెప్పారు. కానీ జాతీయ భద్రతా అధికారులతో, నిఘా అధికారులతో వరుస సమావేశాలలో దాడులు వాయిదావేయాలనే ఆలోచనలు ప్రకటిస్తున్నారు.

మితవాదులవైపే ఐసెన్‌కోట్ మొగ్గు



టెల్‌అవీవ్: ఇజ్రాయెల్ యషర్ పార్టీ నాయకుడు గాడి ఐసెన్‌కోట్ తొలుత ఆశించిన దానికి భిన్నంగా హారాదీ పార్టీల(అత్యంత సంప్రదాయ యూదువర్గాల ప్రయోజనాలు కాపాడే రాజకీయపార్టీలు)తో ఒప్పందం చేసుకుని ప్రభుత్వం ఏర్పాటు చేయాలనే అవిగ్డోర్ లిబర్మాన్(ఇజ్రాయెలీ బేతెనూపార్టీ) చేసిన ప్రతిపాదనవైపు మొగ్గుచూపుతున్నారని శనివారం వార్తలు వెలువడ్డాయి. తన కూటమికున్న బలం (48స్థానాలు)తో, అరబ్‌పార్టీలు, వెలుపలి భాగస్వాములతో ప్రభుత్వం ఏర్పాటు చేయాలని ఐసెన్‌కోట్ ఆశించారు. కానీ ఈ ఆలోచనను అవిగ్డోర్ లిబర్మాన్ వ్యతిరేకించారు. దీనివల్ల ప్రభుత్వం తొందరగా కూలిపోయి తిరిగి నెతన్యాహూ అధికారంలోకి వస్తారని ఆయన వాదిస్తున్నారు. షాస్, యునైటెడ్ తోరా జుడాయిజం, హరేదీ పబ్లిక్ వంటి పార్టీలను ఆశ్రయించాలని ఆయన కోరుతున్నారు. కాగాఅరబ్‌పార్టీలకు తగిన మర్యాద, గౌరవం ఇవ్వాలని ఐటెన్‌కోట్ పిలుపు ఇచ్చారు.

ట్యాంకర్ ఢీఃనదిలో బోల్తా పడిన క్రూయిజ్



న్యూ ఓర్లియోన్: అమెరికా మిసిస్సిపీ నదిలో ఒక భారీ ట్యాంకర్ ఢీకొని క్రూయిన్ నౌక పాక్షికంగా తలక్రిందులై నీట మునిగింది. ఈ ఘటనలో ప్రయాణికులను కాపాడి వెలికితీశారు. 129 మందికిపైగా ప్రయాణికులు ఈ నౌకలో ఉన్నారు. ఆట్లాంటిక్ ఆస్ప్వాల్ట్ ట్యాంకర్ ఢీకొట్టడంతో క్రూయిజ్‌షిప్ నీట మునిగిపోయినట్లు న్యూ ఓరియోన్ మేయర్ హెలెనా మోరెనో పత్రికాగోష్ఠిలో చెప్పారు. ట్యాంకరు ఢీకొట్టిన తీవ్రతవల్ల డజన్లసంఖ్యలో ప్రయాణికులు నదిలో పడిపోయారు. 32 మంది ప్రయాణికులను ఆసుపత్రికి తరలించారు. తక్షణం స్పందించి ప్రయాణికులు మరణించకుండా సహాయకార్యక్రమాలు చేసినవారిని దేశాధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ అభినందించారు. ఈ రెస్క్యూ ఆపరేషన్‌ను ఒక అద్భుతమైన ప్రక్రియగా ఆయన సోషల్‌మీడియాలో పేర్కొన్నారు.

ఐదు ఒప్పందాలపై ఖతార్-టర్కీ సంతకాలు



ఇస్తాంబుల్: ఖతార్–టర్కీ దేశాల నాయకుల మధ్య 12వ అత్యున్నత వ్యూహాత్మక కమిటీ సమావేశం సందర్భంగా ఐదు ఒప్పందాలపై సంతకాలు జరిగాయి.ప్రధానంగా గల్ఫ్ ప్రాంతంలో మళ్ళీ యుద్ధం తలెత్తకుండా ఉండటంకోసం ఇరు దేశాలు తదుపరి రక్షణ సంబంధాలను మరింతగా బలోపేతం చేసుకుంటాయని ఈ సందర్భంగా టర్కీ అధ్యక్షుడు రెసెప్ తయ్యిప్ ఎర్డొగాన్ చెప్పారు. ఖతార్ ఎమిర్ (రాజు,సర్వాధినేత)షేక్ తమిమ్ బిన్ హమద్ అల్ థానీతో ఇస్తాంబుల్‌లో సమావేశమైన సందర్భంగా రక్షణ, విద్య, వాణిజ్యం, దౌత్యం సహా ఐదు కీలక రంగాల ఒప్పందాలపై వారు ఖతార్ ప్రధానమంత్రి షేక్ మహ్మద్ బిన్ అబ్దుల్ రెహ్మాన్ బిన్ జాస్సిమ్ అల్‌థానీ సమక్షంలో సంతకాలు చేశారు.

ఆన్‌లైన్ ట్రేడింగ్ పేరుతో
రూ.12.31 కోట్ల మోసం!

- అధిక లాభాల ఆశ చూపి వ్యాపారికి టోకరా..
- వాట్సాప్ ద్వారా పరిచయం..
  పలు బ్యాంకు ఖాతాలకు నగదు బదిలీ

ప్రజాపక్షం న్యూస్‌బ్యూరో/హైదరాబాద్: అధిక లాభాలు వస్తాయంటూ ఆన్‌లైన్ ట్రేడింగ్ పేరుతో ఓ వ్యాపారిని సైబర్ నేరగాళ్లు భారీగా మోసం చేశారు. పెట్టుబడులపై భారీ రాబడులు వస్తాయని నమ్మించి విడతలవారీగా రూ.15.39 కోట్లు పలు బ్యాంకు ఖాతాలకు బదిలీ చేయించుకుని, చివరకు నగదు ఉపసంహరణకు అదనపు పెట్టుబడులు కోరడంతో బాధితుడికి మోసం బయటపడింది. ఈ వ్యవహారంలో సుమారు రూ.12.31 కోట్ల మేర నష్టం వాటిల్లినట్లు బాధితుడు ఫిర్యాదు చేశాడు. పోలీసుల వివరాల ప్రకారం.. హైదరాబాద్‌లోని ప్రగతినగర్‌కు చెందిన వ్యాపారి తమ్మిరెడ్డి దిలీప్‌రెడ్డికి ఈ ఏడాది మార్చి 2న అర్జున్ అనే వ్యక్తి వాట్సాప్ ద్వారా పరిచయమయ్యాడు. ఫేస్‌బుక్ మార్కెట్‌ప్లేస్ ద్వారా తనను గుర్తించానని, పెట్టుబడులు, ట్రేడింగ్‌లో నిపుణుడినని పరిచయం చేసుకున్నాడు. అధిక లాభాలు వస్తాయని నమ్మించడంతో బాధితుడు తొలుత మార్చి 10న రూ.10 వేలు పెట్టుబడి పెట్టాడు. అనంతరం పలు బ్యాంకు ఖాతాలకు మొత్తం రూ.15,39,04,853 బదిలీ చేయించాడు. నమ్మకం కలిగించేందుకు రూ.3,07,46,000ను లాభాలుగా బాధితుడి ఖాతాలో జమ చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.

పెట్టుబడి సొమ్ముతో పాటు లాభాలను వెనక్కి తీసుకునేందుకు ప్రయత్నించగా, మరింత పెట్టుబడి పెట్టాలని నిందితుడు ఒత్తిడి చేశాడు. దీంతో అనుమానం వచ్చిన బాధితుడు మోసపోయినట్లు గుర్తించి ఈ నెల 11న జాతీయ సైబర్ నేరాల ఫిర్యాదుల పోర్టల్‌లో రెండు ఫిర్యాదులు నమోదు చేశాడు. కొన్ని లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలను ఇప్పటికే నిలిపివేయడం లేదా నగదుపై తాత్కాలిక ఆంక్షలు విధించడం జరిగినట్లు ఫిర్యాదులో తెలిపాడు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదుతో తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో పరిధిలోని సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ హెచ్‌క్యూఆర్ఎస్ పోలీసులు కేసు నమోదు చేశారు. నిందితులను గుర్తించి, బాధితుడి సొమ్ము తిరిగి రాబట్టేందుకు పోలీసులు చర్యలు చేపట్టాల్సి ఉంది.

అమెరికాలో స్తంభించిన వేలాది విమానాలు

- మళ్ళీ పునరుద్ధరణ: అంతరాయాలు తప్పవు
- అమెరికా–బ్రిటన్‌లో నిలిచిపోయిన లక్షల ప్రయాణికులు



వాషింగ్టన్/లండన్: అమెరికాలో సాంకేతిక లోపం తలెత్తడంతో ఒక్కసారిగా విమానసేవలు నిలిచిపోయాయి. 11,000 విమానాలు నేలమీదనే ఉండిపోయాయి. 22 ప్రాంతీయ ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ కేంద్రాలలో సాంకేతిక సమస్యలు వచ్చాయి. ట్రాఫిక్ నియంత్రణ సమస్యలు, కమ్యూనికేషన్ సమస్యలు, భద్రతా పరిస్థితులరీత్యా అమెరికా ఫెడరల్ ఎవియేషన్ అడ్మినిస్ట్రేషన్(ఎఫ్ఎఎ)తీవ్ర హెచ్చరిక జారీ చేయడంతో విమాన సర్వీసులన్నీ దాదాపు ఐదు గంటల సేపు నిలిచిపోయాయి. భారత కాలమానం ప్రకారం శనివారం తెల్లారుజామున 2.30 గంటలకు ఈ పరిస్థితి తలెత్తింది. తర్వాత విమానాలను పునరుద్ధరిస్తున్నారు. ట్విన్ టవర్స్‌పై అల్‌ఖైదా ఉగ్రవాదుల దాడుల సమయంలో, 2023 జనవరిలో కూడా స్వల్ప లోపం కారణంగా ఈ సేవలు నిలిచిపోయాయి. వెయ్యి సర్వీసులు రద్దుకాగా, మరో పదివేల విమానాల రాకపోకల్లోతీవ్ర జాప్యం జరుగుతోంది. మరికొన్ని గగనతలంలోనే దిక్కుతోచనిస్థితిలో నిలిచిపోయి దారిమళ్ళాయి. అమెరికా–బ్రిటన్‌లో లక్షల మంది ప్రయాణికులు స్తంభించిపోయారు. భద్రతా కారణాల రీత్యా సేవలు నాలుగు గంటలపాటు ఆగిపోయాయి. ఆ తర్వాత పునరుద్ధరించారు. దీంతో వేలాదిమంది ప్రయాణికులు టిక్కెట్లు కోల్పోయి విమానాశ్రయాలలో ఉండిపోయారు. గగనతల రవాణా నియంత్రణకోసం ఎ.ఐ ఆధారిత స్మార్ట్ సాధనాన్ని ప్రారంభించిన కొద్దికాలానికే విమాన సేవలు తీవ్ర అంతరాయం ఎదుర్కొన్న కొద్ది గంటల తర్వాత విమానసేవల నిలుపుదల ఉత్తర్వులను ఎత్తివేశారు. ఐనాగానీ ప్రయాణికులు ఎయిర్ ట్రాఫిక్‌లో తీవ్ర జాప్యం సమస్యలు ఎదుర్కొంటున్నారు. దీని వల్ల బ్రిటన్ విమానయాన సంస్థలు కూడా తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నాయి. ఈ రెండు దేశాలమధ్యా ప్రయాణాలు చేసే వేలాదిమంది విమానాశ్రయాలలో నిలిచిపోయారు.అమెరికా విమాన సేవల నిలుపుదలను ఎత్తివేసినప్పటికీ, ఈ కారణంగా తీవ్ర సమస్యలు ఎదుర్కొన్న ప్రయాణికులు మళ్ళీ టిక్కెట్లు బుకింగ్ చేసుకోవాల్సి వస్తుంది గనుక తదుపరి ఇంకా అంతరాయాలు కొనసాగే అవకాశాలు ఉన్నాయని బ్రిటన్ పివిల్ ఎవియేషన్ అథారిటీ(సిఎఎ)శనివారం హెచ్చరించింది. బ్రిటన్–అమెరికా మధ్య ప్రయాణాలు చేసేవారు ముందుగా తమను అనివార్యంగా సంప్రదించాల్సి ఉంటుందని కూడా తెలియజేసింది. అమెరికా ఎయిర్ ట్రాఫిక్ ఆధునీకరణకు మరో 30.10 బిలయన్ డాలర్లు కావాలని కాంగ్రెస్‌ను రవాణా శాఖ కోరిన రోజునే ఈ వైఫల్యం సంభవించింది. అమెరికాలో పాత సేవల వ్యవస్థకు బదులుగా కొత్త ఎఐ వ్యవస్థను అమలులోకి తెచ్చిన తర్వాత ఈ సమస్య వచ్చింది. ఐతే పూర్తిస్థాయి సంస్కరణలు చేపట్టకపోతే ఈ సమస్యలు తప్పనిసరిగా మరోసారి తలెత్తే ప్రమాదం ఉందని నిపుణులు ఇప్పటికే హెచ్చరించారు. కానీ సైబర్ దాడులు ఈ అంతరాయానికి కారణం కాదని అమెరికా హోంల్యాండ్ సెక్యూరిటీ స్పష్టం చేసింది. మరోసారి ఇలాంటి అంతరాయం కలిగే అవకాశాన్ని తోసిపుచ్చలేదు.

28 ఏళ్ళ తర్వాత అలాస్కా డెమోక్రాట్ల వశం

అత్యంత పిన్నవయస్కుడైన గవర్నర్‌గా టామ్‌స్కిన్



జూనో: అలాస్కా గవర్నర్ పదవికి డెమోక్రటిక్‌పార్టీ అభ్యర్థి జోనాథన్ క్రైస్ టామ్‌స్కిన్ విజయం సాధించారు. దీంతో 28 సంవత్సరాల తర్వాత ఈ రాష్ట్ర గవర్నర్ పదవిని డెమోక్రాట్లు సొంతం చేసుకోగలిగారు. 37 ఏళ్ళ అత్యంత పిన్నవయసులో జోనాథన్ క్రైస్ టామ్‌స్కిన్ గవర్నర్ పదవిని గెలుచుకుని అలాస్కా సమకాలీన చరిత్రలో నిలిచిపోయారు. వీరంతా వచ్చే ఏడాది జనవరిలో ప్రమాణస్వీకారాలు చేస్తారు. ప్రస్తుతం గవర్నర్ పదవిలో ఉన్న రిపబ్లికన్ మైక్ డన్లీవీ తోపాటు ట్రంప్ తన అభ్యర్థిగా ప్రకటించుకున్న విల్సన్ సహా ముగ్గురు రిపబ్లికన్ అభ్యర్థులను ఓడించారు. అలాస్కాలో జెకె టిగా ప్రసిద్ధి చెందిన క్రైస్ టామ్‌స్కిన్ అటు డెమోక్రాట్లు, ఇటు రిపబ్లికన్ల మద్దతు కూడా సంపాదించారు. ఎన్నికలు దగ్గరపడిన తరుణంలో గ్రాండ్ ఓల్డ్ పార్టీ (రిపబ్లికన్)సెనేటర్ లిసామూర్కోవ్స్కీ కూడా టామ్‌స్కిన్‌కు మద్దతు ప్రకటించారు. ప్రభుత్వ పాఠశాలల నిధులు పెంచడం, ఇంధన ఖర్చులు తగ్గించడం, మెడికేర్‌కు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వడం, అలాస్కా మత్స్య సంపదను సంరక్షించడం వంటి అంశాలను ఆయన ఎన్నికల అంశాలుగా ప్రచారం చేశారు.

అమెరికా మధ్యంతర ఎన్నికల్లో 435 హౌస్ ఆఫ్ రిప్రజెంటేటివ్స్ ప్రతినిధులు, 35 మంది సెనేటర్లు, 36 గవర్నర్ పదవులకు ఎన్నికలు జరిగాయి. అయోవా, జార్జియా, ఒహియో, టెక్సా వంటి ప్రతిష్ఠాత్మకమైన రాష్ట్రాల గవర్నర్ పదవులను ఈసారి డెమోక్రాట్లు గెలుచుకుని తమ సత్తా చాటారు.

ఈ ఎన్నికల్లో తాజాగా అలాస్కా సహా 24 రాష్ట్రాలలో గవర్నర్ పదవులను డెమోక్రాట్లు స్వాధీనం చేసుకోగా, రిపబ్లికన్లు 12 రాష్ట్రాల గవర్నర్ పదవులు గెలుచుకున్నారు. ఐదు రాష్ట్రాలలో రిపబ్లికన్ల గవర్నర్ పదవులను డెమోక్రాట్లు స్వాధీనం చేసుకున్నారు. ఇక సెనేట్‌లో ఉన్న మొత్తం 100 స్థానాల్లో 55 స్థానాలు దక్కించుకుని డెమోక్రాట్లు మెజార్టీ సాధించగా రిపబ్లికన్లు 44 స్థానాలకు పరిమితమయ్యారు. దిగువసభ హౌస్ ఆఫ్ రిప్రజెంటేటివ్స్‌లో 435 స్థానాలకుగాను 256 స్థానాలు డెమోక్రాట్లు గెలుచుకోగా, 169స్థానాలు రిపబ్లికన్లు గెలుచుకున్నారు.

గ్రీన్ సిగ్నల్

(మొదటి పేజీ తరువాయి)

పాల్వంచ, దుమ్ముగూడెం, దమ్మపేట, బూర్గంపాడు, సీతంపేట, సుజాతనగర్ సహా పలు ప్రాంతాల్లో భూమి లభ్యత, వాతావరణ వరద పరిస్థితులపై సర్వే నిర్వహించిన ఎయిర్‌పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా (ఎఎఐ) బృందం సుజాతనగర్ వద్ద 667 ఎకరాల స్థలాన్ని తుది ఎంపిక చేసింది. విమానాశ్రయ ఏర్పాటుకు ఇది పూర్తి అనుకూలంగా ఉందని ఫీజిబులిటీ నివేదికను కేంద్రానికి సమర్పించడంతో ఏఏఐ నుంచి రాష్ట్ర ప్రభుత్వానికి అధికారిక సమాచారం అందింది. గరీబ్‌పేట సుజాతనగర్ ప్రాంతాల్లో ఎయిర్‌పోర్టు ఏర్పాటు కోసం ఎమ్మెల్యే కూనంనేని అసెంబ్లీ వేదికగా, ఢిల్లీ స్థాయిలో మంత్రులు అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ ప్రత్యేక చొరవచూపారు. ప్రజాప్రతినిధిగా తన దృఢ సంకల్పంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయం సాధిస్తూ అధ్యయన కమిటీ పర్యటనకు సానుకూల నివేదిక రావడానికి ఆయన కృషి చేశారు. సుజాతనగర్ వద్ద ఎంపికైన ఈప్రాంతం ప్రధాన రహదారికి కేవలం 3.4కి మీ, కొత్తగూడెం రైల్వే స్టేషన్‌కు 5.7కి.మీ భద్రాచలానికి 35.4 కిలోమీటర్ల దూరంలో ఉండటం ప్రయాణికులకు ఎంతో అనుకూలమైన విషయం. ఎయిర్ పోర్టు రాకతో జిల్లా పారిశ్రామిక, పర్యాటక, ఉపాధి రంగాలు గణనీయంగా అభివృద్ధి చెందే అవకాశాలు ఏర్పడతాయి. కేంద్రం నుండి సానుకూల సంకేతాలు రావడంతో ఇక భూ సేకరణ ఇతర సమస్యలపై కసరత్తు ప్రారంభం కానుంది. ఎయిర్‌పోర్టు సాధనకు పట్టుదలతో కృషి చేసిన ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావును పలువురు నాయకులు, మేధావులు, ప్రజాసంఘాల ప్రతినిధులు అభినందిస్తున్నారు.





రుద్దేందుకు కుట్ర

(మొదటి పేజీ తరువాయి)

వాటిని నెరవేర్చడానికి మనమంతా చేతులు కలపాలని ప్రజాస్వామ్యవాదులను సిఎం కోరారు. ప్రపంచ వ్యాప్తంగా ఒకే ఆలోచనా ధోరణి కలిగిన ప్రతినిధులు, ప్రభావశీలురను ఒకచోటికి తీసుకురావడానికి భారత్ సమ్మిట్ గొప్ప వేదికగా నిలుస్తోందన్నారు.

రెండు శక్తుల మధ్య పోరాటం

''ప్రపంచవ్యాప్తంగా నేడు రెండు విరుద్ధ శక్తుల మధ్య పోరాటం జరుగుతోంది. ఒకవైపు రాజ్యాంగం, చట్టబద్ధమైన పాలన, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని మేము ప్రయత్నిస్తుంటే.. మరోవైపు వాటిని నాశనం చేయాలని కొన్ని శక్తులు చూస్తున్నాయి. దేశ పౌరులందరికీ ఓటు హక్కు ఉండాలన్నది మా ఆకాంక్ష. కొద్దిమందికే ఓటు హక్కు పరిమితం చేయాలన్నది వారి కుట్ర. పర్యావరణాన్ని పరిరక్షించాలని మేము తపిస్తుంటే, విధ్వంసం సృష్టించాలని వారు భావిస్తున్నారు. పేదలు, మహిళలు, మైనారిటీలు, రైతుల సంక్షేమానికి మేము కట్టుబడి ఉన్నాము. కానీ వారు కేవలం తమ ధనిక మిత్రులు, బిలియనీర్ల ప్రయోజనాల కోసమే పనిచేస్తున్నారు. అందరికీ సమాన అవకాశాలు కల్పించాలన్నది మా లక్ష్యం కాగా, కొద్దిమంది చేతుల్లోనే అధికారాన్ని కేంద్రీకరించాలని వారు చూస్తున్నారు. చర్చలు, సంప్రదింపుల ద్వారా ప్రజాస్వామ్యాన్ని ముందుకు తీసుకెళ్లాలని మేము కోరుకుంటుంటే, ఒకే వ్యక్తి, ఒకే పార్టీ అదేశాలతో పాలన సాగించాలని వారు నియంతృత్వ పోకడలకు పోతున్నారు'' అని రేవంత్ రెడ్డి విమర్శించారు.

ఏ శక్తీ ఆపలేదు

ప్రపంచీకరణ, కొవిడ్ మహమ్మారి తర్వాత అన్ని దేశాల్లోనూ ప్రాథమిక హక్కులపై దాడులు పెరిగాయని ముఖ్యమంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. విద్య, ఉద్యోగాలు, వైద్యం, ధరల పెరుగుదల వంటి సమస్యలతో సామాన్యులు సతమతమవుతున్నారని ఆవేదన చెందారు. కోట్లాది మంది ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే బాధ్యత మనందరిపై ఉందని, ఒక గొప్ప ఆశయం కోసం సాగుతున్న ఈ పోరాటాన్ని భూమిపై ఏ శక్తీ ఆపలేదని ధీమా వ్యక్తం చేశారు. దేశంలో ఓటు హక్కు పరిరక్షణ కోసం, దళితులు, మైనారిటీలు, ఓబిసిల సామాజిక న్యాయం కోసం రాహుల్ గాంధీ అలుపెరగని పోరాటం చేస్తున్నారని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వాలు ధనికులకు కాకుండా సామాన్యులకు సేవ చేయాలన్నదే తమ విధానమన్నారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో దేశాన్ని రక్షించుకునేందుకు, ఈ సదస్సుకు విచ్చేసిన 70 దేశాల ప్రతినిధులు ఈ సందేశాన్ని ప్రపంచవ్యాప్తంగా తీసుకెళ్లాలని కోరారు.

సమష్టి బాధ్యత

(మొదటి పేజీ తరువాయి)

స్మరించుకున్నారు. పిల్లలే దేశ భవిష్యత్తు అని నెహ్రూ విశ్వసించేవారని, బాలల దినోత్సవం సందర్భంగా ప్రతి చిన్నారి ప్రాధాన్యతను గుర్తించి దేశ అభివృద్ధిలో భాగస్వాములుగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో మహిళా, శిశు సంక్షేమ శాఖ బాలల సంక్షేమం కోసం చైల్డ్ హెల్ప్ డెస్క్‌లను, చట్టబద్ధమైన దత్తత సేవల విస్తరణ వంటి పలు కీలక కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాలను ప్రీప్రైమరీ విద్యా కేంద్రాలుగా అభివృద్ధి చేస్తున్నామని, ఈనెల 19 నుంచి మరో 10 జిల్లాలకు అల్పాహార పథకాన్ని విస్తరించనున్నట్లు మంత్రి ప్రకటించారు. తల్లిదండ్రులు చిన్న వయస్సులోనే పిల్లలకు ఫోన్లు ఇవ్వకుండా, ఆటపాటలను ప్రోత్సహించాలని సూచించారు. 'బాలిక వివాహం బతుకు ఆగం' నినాదంతో రూపొందించిన ప్రచార పోస్టర్‌ను ఆవిష్కరించి, బాల్య వివాహాల నిర్మూలనకు అందరూ సమష్టిగా కృషి చేయాలని కోరారు. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్రవ్యాప్తంగా బాలల రక్షణ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత ఫేషియల్ రికగ్నిషన్ హాజరు విధానం, ఏఐ ఆధారిత బాలల ఎదుగుదల పర్యవేక్షణ వ్యవస్థను మంత్రి వర్చువల్‌గా ప్రారంభించారు. హైదరాబాద్‌లో బాలల సంరక్షణ గృహం నిర్మాణానికి శంకుస్థాపన చేయగా, సూర్యాపేటలో నూతన గృహాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మహిళా, శిశు సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి శ్రుతి ఓజా, సంచాలకులు సంగీత సత్యనారాయణ, జాయింట్ డైరెక్టర్లు అక్కేశ్వర్ రావు, మోతి, జిల్లా సంక్షేమ అధికారి రాజేందర్, బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు, సిడిపిఓలు, అంగన్‌వాడీ సిబ్బంది, ఇతర శాఖాధికారులు పాల్గొన్నారు.

గిరిబాబు మృతి

(మొదటి పేజీ తరువాయి)

చిన్నతనం నుండే నాటకరంగం పట్ల ఆసక్తి ఉండేది. అదే ఆసక్తితో సినిమా రంగంలోకి ప్రవేశించాడు. 1973 లో విడుదలైన 'జగమే మాయ' సినిమా ద్వారా చిత్రరంగ ప్రవేశం చేశాడు.1977 లో 'దేవ తలారా దీవించండి' అనే సినిమాతో నిర్మాతగా మారాడు. నటుడు గిరిబాబుకు 80 ఏళ్ళు.ఏళ్ళు, తెలుగు సినీ పరిశ్రమలో సీనియర్ నటుడిగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు . హీరోగా, విలన్‌గా, క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా ఎన్నో విభిన్న పాత్రల్లో నటించి ప్రేక్షకులను అలరించారు నిర్మాత, దర్శకుడిగా ఆయన నాలుగు సినిమాలు చేశారు. దేవతలారా దీవించండి, సింహగర్జన , మెరుపుదాడి, రణరంగం సినిమాలతో మంచి పేరు తెచ్చుకున్నారు. 2020 వరకు ఆయన సినిమాలు చేస్తూనే ఉన్నారు. అనారోగ్యంతో ఆయన సినిమాకు కొంతకాలం నుంచి దూరంగా ఉన్నారు. ఆయన కెరీర్ లో గొప్పగా చెప్పుకునే సినిమాలు చాలానే ఉన్నాయని చెప్పవచ్చు. ప్రేమకథ, ఆవిడ మా ఆవిడే, నిన్నే పెళ్లాడుతా, సిసింద్రీ, అల్లుడా మజాకా, అలీబాబా అరడజను దొంగలు, భైరవద్వీపం, హలో బ్రదర్, చిత్రం భళారే విచిత్రం, పరుగో పరుగు, అల్లుడు దిగిన కాపురం, అతను యముడు అమ్మాయికి మొగోడు, పసివాడి ప్రాణం, విజేత, ముగ్గురు మొనగాళ్లు, గృహప్రవేశం,.ఇల్లు కావాలి, జ్యోతి, మెరుపుదాడి, ప్రేమలేఖలు, కల్పనా, ఇంద్ర ధనుస్సు, తదితర సినిమాలు ఆయనకు నటుడిగా మంచి పేరు తెచ్చిపెట్టాయి. ఎన్టీఆర్, ఏ ఎన్ ఆర్, కృష్ణ, కృష్ణం రాజు నుంచి మొదలు కొని చిరంజీవి, బాలకృష్ణ, వెంకటేష్, నాగార్జున, జూనియర్ ఎన్టీఆర్, వరకు అందరు హీరోలతో సినిమాలు చేశారు.

సినీ, రాజకీయ ప్రముఖుల సంతాపం

గిరిబాబు మృతిపట్ల తెలుగు రాష్ట్రాలకు చెందిన సినీ, రాజకీయ ప్రముఖులు సంతాపం తెలిపారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సినిమాటోగ్రఫీ మంతి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఏపి ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు, విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి, ఒంగోలు ఎమ్మెల్యే జనార్దన్ గిరిబాబు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

దర్శక, నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ సంతాపం

గిరిబాబు చాలా రోజుల నుంచి అనారోగ్యంతో ఉన్నారు. ఆరోగ్యం బాగుపడుతుంది అనుకున్నాను. కానీ ఆయన చనిపోయారన్న వార్త ఇంతకుముందే విన్నాను. చాలా బాధ వేసింది. గిరిబాబు లేని లోటు ఎవరూ తీర్చలేనిది.హీరో, విలన్, క్యారెక్టర్ ఆర్టిస్ట్, కామెడీ ఇలా అన్ని రకాల పాత్రలు పోషించిన నటుడు గిరిబాబు. ఇలాంటి నటులు చాలా తక్కువ మంది ఉంటారు. అన్ని రకాల పత్రాలు చెయ్యగలిగిన నటులు తెలుగు సినిమా పరిశ్రమలో చాలా తక్కువ మంది ఉన్నారు. గిరిబాబు తన జీవితంలో అన్ని ఒడిదుడుకులు చూశారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటున్నాను. ఈ సందర్భంగా ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నాను.

మా అధ్యక్షుడు విష్ణు

గిరిబాబు మరణం విషయం విని దిగ్భ్రాంతికి గురయ్యాయనని మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు మంచు విష్ణు అన్నారు. మా అసోసియేషన్ సైతం గిరిబాబు చాలా కీలకంగా పని చేశారని ఆయన గుర్తు చేసుకున్నారు. ఎన్నో మంచి మంచి సలహాలు ఇచ్చే వారని చెప్పారు. ఎప్పుడు సినిమాలు తప్ప వేరే దాని గురించి ఆలోచించేవారు కాదని చెప్పారు. ఎంతో పట్టుదల,నిబద్ధత ఉండే మనిషి గిరిబాబు అని పేర్కొన్నారు. గిరిబాబు లాంటి నటుడు తెలుగు తెరపై మళ్లి పుట్టడు అని మా కార్యదర్శి మాదాల రవి పేర్కొన్నారు. తనకు ఆయనతో చిన్నప్పటి నుంచే అనుబంధం ఉందని గుర్తు చేసుకున్నారు.

చిరంజీవి సంతాపం

ప్రముఖ నటుడు గిరిబాబు ఇక లేరనే వార్త నన్ను దిగ్భ్రాంతికి గురి చేసింది.తనదైన ప్రత్యేక నటన, విలక్షణ శైలితో.. నటుడిగా, నిర్మాతగా, దర్శకుడిగా తెలుగు చలనచిత్ర పరిశ్రమకు ఆయన అందించిన సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయి. అని మెగాస్టార్ చిరంజీవి తన సోషల్ మీడియా ఎక్స్ లో పోస్ట్ చేశారు.

ప్రజానాట్యమండలి సినిమా శాఖ నివాళి

ప్రముఖ సినీ నటుడు, నిర్మాత, దర్శకుడు గిరిబాబు మృతి పట్ల ప్రజానాట్యమండలి సినిమా శాఖ తీవ్ర సంతాపం వ్యక్తం చేసింది. గిరిబాబు మరణంపట్ల అధ్యక్షుడు పందేమాతరం శ్రీనివాస్, కార్యదర్శి మద్దినేని రమేష్, కోశాధికారి మాదాల రవి తీవ్ర విచారం వ్యకం చేస్తు ఆయనకు ఘనంగా నివాళ్లు అర్పించారు . ప్రజానాట్యమండలిలో నల్లూరి వెంకటేశ్వర్లు వద్ద గిరిబాబు నటనలో ఓనమాలు దిద్దుకొని, అనంతరం సినిమా రంగంలో నటుడిగా, నిర్మాతగా, దర్శకుడిగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారన్నారు. గిరిబాబు మంచి మనిషిగా, కళారంగంలో ప్రత్యేక గుర్తింపు పొందిన వ్యక్తిగా నిలిచారని పేర్కొన్నారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని ఆకాంక్షిస్తూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

ఏకమవ్వాలి

(మొదటి పేజీ తరువాయి)

కొంతమంది విదేశీ ప్రతినిధులు, నాయకులు సమ్మిట్‌కు హాజరు కాలేకపోయారని, వారికి క్షమాపణలు చెబుతున్నానన్నారు. ఇది తమ తప్పు కాకపోయినా, దేశంలో నెలకొన్న పరిస్థితులకు అద్దం పడుతోందని ఆయన పేర్క

ఉత్కంఠ పోరులో.. పాక్‌పై భారత్ విజయం



చిరకాల ప్రత్యర్థులు భారత్, పాకిస్తాన్ మధ్య జరిగిన అండర్–19 ఆసియా కప్ 2026 ఫైనల్ పోరు అభిమానులకు అసలైన క్రికెట్ మజాను పంచింది. చివరి ఓవర్ చివరి బంతి వరకు ఉత్కంఠగా సాగిన మ్యాచ్‌లో టీమిండియా అద్భుత విజయాన్ని అందుకుంది. పాకిస్థాన్ నిర్దేశించిన 340 పరుగుల భారీ లక్ష్యాన్ని భారత్ 49.6 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి ఛేదించింది. దీంతో ఒక్క వికెట్ తేడాతో గెలిచి అండర్–19 ఆసియా కప్ టైటిల్‌ను సొంతం చేసుకుంది. టాస్ గెలిచిన పాకిస్తాన్ తొలుత బ్యాటింగ్ ఎంచుకుంది. నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 339 పరుగులు చేసింది. ఆ జట్టు బ్యాటర్లలో ఉస్మాన్ ఖాన్ అద్భుత సెంచరీతో చెలరేగాడు. 111 బంతుల్లో 11 ఫోర్లు, 3 సిక్సర్లతో 107 పరుగులు చేశాడు. అబ్దుల్ ఖాదిర్ 54 బంతుల్లో 80 పరుగులతో విధ్వంసకర ఇన్నింగ్స్ ఆడాడు. కెప్టెన్ ఫర్హాన్ యూసఫ్ 60 బంతుల్లో 63 పరుగులు చేసి కీలక భాగస్వామ్యం అందించాడు. దీంతో పాకిస్తాన్ భారీ స్కోరు సాధించింది. భారత బౌలర్లలో కావ్య పటేల్ నాలుగు వికెట్లు పడగొట్టాడు. చిరుగుపాటి వెంకట మూడు వికెట్లతో రాణించాడు. చివరి ఓవర్లలో భారత బౌలర్లు కట్టడి చేయడంతో పాకిస్థాన్ స్కోరు 340 పరుగుల లోపే నిలిచింది. భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్‌కు ఓపెనర్లు ఆర్యవీర్ సెహ్వాగ్, కెప్టెన్ లక్ష్య రాజేశ్ రాయచందన్ మంచి ఆరంభాన్ని అందించారు. ఇద్దరూ తొలి వికెట్‌కు 90 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. ఆర్యవీర్ సెహ్వాగ్ 61 బంతుల్లో 58 పరుగులు చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషిం చాడు. అనంతరం లక్ష్య రాజేశ్ రాయచందన్ 101 బంతుల్లో 80 పరుగులు చేసి ఇన్నింగ్స్‌ను నిలబెట్టాడు. అయితే ఆర్యవీర్ ఔటైన తర్వాత వికెట్లు వరుసగా పడిపోయాయి. వీకే వినీత్ 24, అర్జున్ రాజ్‌పుత్ 16, యశ్‌బర్ధన్ చౌహాన్ 9 పరుగులు చేశారు. కెప్టెన్ లక్ష్యతో పాటు అన్వయ్ ద్రవిడ్ కూడా పెవిలియన్‌కు చేరడంతో భారత్ కష్టాల్లో పడింది. ఒక దశలో భారత్ 251 పరుగులకే ఏడు వికెట్లు కో ల్పోయింది. లక్ష్యం ఇంకా దూరంలో ఉండగా వికెట్లు వరుసగా పడటంతో పాకిస్తాన్ విజయం ఖాయ మనిపించింది. ఈ సమయంలో మానవ్ చౌహాన్, మొహిత్ ఉల్వా అద్భుత పోరాటం చేశారు. వీరిద్దరూ ఎనిమిదో వికెట్‌కు 57 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. మానవ్ చౌహాన్ 32 బంతుల్లో 47 పరుగులు చేసి ఆకట్టుకున్నాడు. అతడి ఇన్నింగ్స్‌లో మూడు ఫోర్లు, మూడు సిక్సర్లు ఉన్నాయి. మొహిత్ ఉల్వా మరింత దూకుడుగా ఆడాడు. కేవలం 22 బంతుల్లో 43 పరుగులు చేసి భారత విజయంపై ఆశలు రేకెత్తించాడు. అతడి ఇన్నింగ్స్‌లో నాలుగు ఫోర్లు, మూడు సిక్సర్లు ఉన్నాయి. మానవ్ ఔటైనా మొహిత్ పోరాటం ఆపలేదు. చిగురుపాటి వెంకటతో కలిసి జట్టును విజయానికి చేరువ చేశాడు. చివరి ఓవర్‌లో భారత్ విజయానికి 8 పరుగులు అవసరమయ్యాయి. పాకిస్తాన్ తరఫున అహ్మద్ హుస్సేన్ బంతిని అందుకున్నాడు. మరోవైపు మొహిత్ ఉల్వా, చిగురుపాటి వెంకట క్రీజులో ఉన్నారు. తొలి బంతికి మొహిత్ పరుగులేమీ చేయలేదు. రెండో బంతికి సింగిల్ తీశాడు. మూడో బంతికి వెంకట ఒక పరుగు సాధించడంతో భారత్ విజయానికి ఐదు పరుగుల దూరంలో నిలిచింది. నాలుగో బంతికి మొహిత్ మరో పరుగు తీశాడు. ఐదో బంతికి వెంకట సింగిల్ తీసుకోవడంతో స్కోరు సమం కావడానికి అవసరమైన పరిస్థితి ఏర్పడింది. చివరి బంతికి మొహిత్ ఉల్వా ఫోర్ బాదడంతో భారత శిబిరంలో సంబరాలు అంబరాన్నంటాయి. 9 వికెట్లు కోల్పోయినప్పటికీ అద్భుత పోరాటంతో భారత్ ఒక్క వికెట్ తేడాతో విజయాన్ని అందుకుంది.

చరిత్ర సృష్టించిన వైభవ్ సూర్యవంశీ



టీమిండియా యువ సెన్సేషన్, 15 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ మరో అరుదైన ప్రపంచ రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ 2026 సీజన్‌లో భాగంగా శనివారం(నవంబర్ 14) ఇండోర్‌లోని హోల్కర్ స్టేడియం వేదికగా సౌరాష్ట్రతో జరుగుతున్న మ్యాచ్‌లో బీహార్ జట్టుకు సారథ్యం వహించడం ద్వారా వైభవ్ సూర్యవంశీ చరిత్ర సృష్టించాడు. సరిగ్గా 15 ఏళ్ల 232 రోజుల వయస్సులో టాస్ వేయడానికి స్టేడియంలో అడుగుపెట్టిన వైభవ్ సూర్యవంశీ.. ప్రపంచ క్రికెట్ చరిత్రలోనే అత్యంత పిన్న వయస్కుడైన టీ20 కెప్టెన్‌గా అవతరించాడు. గతంలో ఈ రికార్డు క్రొయేషియాకు చెందిన జేక్(17 సంవత్సరాల 311 రోజులు) పేరిట ఉండగా.. ఇప్పుడు వైభవ్ సూర్యవంశీ ఆ రికార్డును తిరగరాసి బీహార్‌తో పాటు దేశానికి గర్వకారణంగా నిలిచాడు. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన వైభవ్ సూర్యవంశీ తొలుత బ్యాటింగ్ ఎంచుకున్నాడు. అయితే కెప్టెన్‌గా తన తొలి మ్యాచ్‌లో వైభవ్ సూర్యవంశీ బ్యాట్‌తో ఆశించిన స్థాయిలో రాణించలేకపోయాడు. దూకుడుగా ఇన్నింగ్స్ ప్రారంభించే ప్రయత్నంలో 12 బంతుల్లో 18 పరుగులు చేసిన వైభవ్ సూర్యవంశీ.. సౌరాష్ట్ర లెఫ్టార్మ్ పేసర్ చేతన్ సకారియా బౌలింగ్‌లో క్లీన్ బౌల్డ్ అయి పెవిలియన్ చేరాడు. కాగా వైభవ్ సూర్యవంశీకి నాయకత్వ బాధ్యతలు దక్కడం ఇదే మొదటి సారి కాదు. గతంలో దులీప్ ట్రోఫీలో ఇషాన్ కిషన్ సారథ్యంలోని ఈస్ట్ జోన్ జట్టుకు వైభవ్ సూర్యవంశీ వైస్ కెప్టెన్‌గా వ్యవహరించి తన నాయకత్వ లక్షణాలను చాటుకున్నాడు.

టెస్టు బృందంలోకి గుర్నూర్ బ్రార్

స్వదేశానికి కుల్దీప్ యాదవ్

న్యూజిలాండ్ రెండు టెస్టుల సాక్వడ్ నుంచి కుల్‌దీప్ యాదవ్‌ను తప్పిస్తూ టీమ్ ఇండియా నిర్ణయం తీసుకుంది. అతడి స్థానంలో యువ పేసర్ గుర్నూర్ బ్రార్‌కు చోటు కల్పించింది. వన్డే సిరీస్‌లో మెరుగైన బౌలింగ్ ప్రదర్శన చేస్తున్న బ్రార్‌ను టెస్టుల్లో ఆడిస్తే బాగుంటుందని మేనేజ్‌మెంట్ భావిస్తోంది. ఈ క్రమంలో ఐదో వన్డేలో బ్రార్ బరిలోకి దిగడని.. టెస్టు జట్టుతో కలుస్తాడని బిసిసిఐ పేర్కొంది. దీంతో అతడికి టెస్టు డెబ్యూ చేసే అవకాశం లభించింది. ఆదివారం జరిగే చివరి మ్యాచ్ కోసం మరొక ప్లేయర్‌ను వన్డే జట్టులోకి భారత్ తీసుకోనుంది. మరోవైపు స్టార్ ఆటగాడు రిషబ్ పంత్ టెస్టు జట్టుతో చేరిపోయాడు. కివీస్ గడ్డపై టెస్టుల్లో రిస్ట్ స్పిన్నర్ కులీప్ యాదవ్ పాత్ర పెద్దగా ఉండదనే ఉద్దేశంతో మేనేజ్మెం ట్ అతడిని రిలీజ్ చేసింది. ఇప్పటికే వన్డే సిరీస్‌లోనూ కేవలం ఒక్కసారి మాత్రమే అతడికి అవకాశం దక్కింది.



బిజినెస్

భారీ మోసం...

క్రిప్టోకరెన్సీ రంగానికి సంబంధించి సుమారు 6.3 బిలియన్ డాలర్ల భారీ చోరీ జరిగినట్లు వచ్చిన వార్తలు ప్రపంచ వ్యాప్తంగా వ్యాపార లావాదేవీలపై ప్రభావం చూపింది. ఈ ఘటనకు బినాన్స్ సంస్థతో సంబంధం ఉన్నట్లు చెప్తున్నాయి. క్రిప్టోకరెన్సీ అంటే బిట్‌కాయిన్, ఈథర్ వంటి డిజిటల్ కరెన్సీలు. వీటిని ఇంటర్నెట్ ద్వారా కొనుగోలు చేయవచ్చు, విక్రయించవచ్చు. బ్యాంకుల మాదిరిగా కాకుండా, వీటి లావాదేవీలు బ్లాక్‌చెయిన్ అనే డిజిటల్ సాంకేతిక వ్యవస్థపై ఆధారపడి ఉంటాయి. ఈ భారీ చోరీ వార్తతో క్రిప్టోకరెన్సీ వ్యాపారాలకు బీమా కల్పించే సంస్థలు అప్రమత్తమయ్యాయి. క్రిప్టో సంస్థలకు బీమా అందించే విషయంలో కొత్త నిబంధనలు, ప్రమాదాల అంచనాలను పరిశీలిస్తున్నాయి. ఈ ఘటన క్రిప్టో రంగంలో ఉన్న భద్రతా లోపాలు, ఆర్థిక నష్టాల ప్రమాదాన్ని మరోసారి గుర్తుచేస్తోంది. ఈ ఘటన వల్ల క్రిప్టో పెట్టుబడిదారుల్లో భయాందోళనలు పెరుగుతున్నాయి. డిజిటల్ కరెన్సీ సంస్థలపై భద్రతా ఒత్తిడి మొదలైంది. దీనితో, బీమా ప్రీమియంలు పెరిగే అవకాశం ఉంది. కాగా, ప్రభుత్వాలు క్రిప్టో నియంత్రణలను మరింత కఠినతరం చేయవచ్చు. మొత్తం మీద డిజిటల్ కరెన్సీలలో లాభాల అవకాశాలతో పాటు భారీ నష్టాల ప్రమాదం కూడా ఉందని ఈ ఘటన స్పష్టం చేస్తున్నది.




ఈ వారం స్టాక్ మార్కెట్లు

బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బిఎస్ఇ)లో సెన్సెక్స్: ప్రారంభం 81,028.02 పాయింట్లు. ముగింపు 81,592.45 పాయింట్లు. లాభం 564.43 పాయింట్లు.
జాతీయ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఇ)లో నిఫ్టీ: ప్రారంభం 25,030.35 పాయింట్లు. ముగింపు 25,144.30 పాయింట్లు. లాభం 114.30 పాయింట్లు.

బులియన్ మార్కెట్

10 గ్రాముల బంగారం ధర (సుమారుగా)
24 క్యారెట్లు: రూ. 1,38,490
22 క్యారెట్లు: రూ. 1,26,950
18 క్యారెట్లు: రూ. 1,03,870
(గమనిక: నగరం, జ్యువెలరీ సంస్థ, మేకింగ్ ఛార్జీలు, జిఎస్‌టిలను బట్టి ధరల్లో స్వల్ప తేడాలు ఉండవచ్చు).

ఒత్తిడివున్నా.. వారాంతంలో లాభాలు



భారత స్టాక్ మార్కెట్లు ఈవారం (నవంబర్ 9 నుంచి 13 వరకు) వరుసగా మూడో వారం లాభాలను నమోదు చేశాయి. అయితే శుక్రవారం అమ్మకాల ఒత్తిడి కారణంగా వారపు లాభాలు కొంత తగ్గాయి. బిఎస్ఇ సెన్సెక్స్ మొత్తం వారంలో 0.7 శాతం, ఎన్ఎస్ఇ నిఫ్టీ 0.5 శాతం మేర పెరిగాయి. నవంబర్ 10న దీపావళి బలిపాడ్యమి సందర్భంగా మార్కెట్లకు సెలవు ఉండటంతో నాలు గు రోజులు మాత్రమే ట్రేడింగ్ జరిగింది. 9న సెన్సెక్స్ 107 పాయింట్లు, నిఫ్టీ 58 పాయిం ట్లు పెరిగాయి. 11న కొనుగోళ్లు ఊపందుకోవడంతో నిఫ్టీ తొమ్మిది నెలల గరిష్ఠ స్థాయి 25,255 కు చేరింది. సెన్సెక్స్ కూడా 773 పాయింట్లు పెరిగింది. బ్యాంకింగ్, ప్రభుత్వ రంగ బ్యాంకులు, ఆటోమొబైల్ షేర్లు ఈ ర్యా లీకి ప్రధాన బలాన్నిచ్చాయి. ఎస్‌బిఐ షేరు వారంలో సుమారు 6 శాతం లాభపడింది. మిడ్‌క్యాప్, స్మాల్ క్యాప్ సూచీలు వరుసగా 2.1, 3.6 శాతం పెరిగాయి. ఐటి సూచీ మా త్రం 3.2 శాతం నష్టపోయింది. అక్టోబర్ రిటై ల్ ద్రవ్యోల్బణం 6.09 శాతానికి చేరి ఆర్‌బిఐ నిర్దేశించిన గరిష్ఠ పరిమితిని దాటడం, ముడిచమురు ధరలు పెరగడం మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీశాయి. నవంబర్‌లో ఇప్పటివరకు విదేశీ పెట్టుబడిదారులు భారత ఈక్విటీల్లో సు మారు 8 బిలియన్ డాలర్లు పెట్టుబడి పెట్టడం మార్కెట్‌కు ఊరటనిచ్చింది. కాగా, వచ్చే వారం మార్కెట్లలో అప్రమత్తమైన సానుకూల ధోరణి కనిపించే అవకాశం ఉంది. నిఫ్టీకి 25,000 స్థాయి కీలక మద్దతుగా, 25,250– 25,300 స్థాయిలు తక్షణ నిరోధంగా నిలవవచ్చు. బ్యాంకింగ్ షేర్ల కదలికలు, విదేశీ పెట్టుబడుల ప్రవాహం, రూపాయి మారకం విలువ, ముడిచమురు ధరలు మార్కెట్ దిశను నిర్ణయిస్తాయి. ద్రవ్యోల్బణం తగ్గకపోతే లాభా ల స్వీకరణ కొనసాగవచ్చు. బలమైన ఆర్థిక పునాదులున్న కంపెనీల షేర్లలోనే ఎంపికతో పెట్టుబడులు పెట్టడం సముచితం.

భారత్–అమెరికా వాణిజ్య ఒప్పందానికి త్వరలో తుది రూపు?

భారత్, అమెరికా మధ్య ప్రతిపాదిత వాణిజ్య ఒప్పందం త్వరలోనే కొలిక్కి వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇరు దేశాల మధ్య చర్చల్లో మెజారిటీ అంశాలు పరిష్కారమయ్యాయని, మిగిలిన కొద్దిపాటి సమస్యలపై సంప్రదింపులు కొనసాగుతున్నాయని విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ వెల్లడించడం వ్యాపార వర్గాల్లో ఆశలు పెంచుతోంది. ఈ ఒప్పందం ఖరారైతే భారతీయ కంపెనీలకు ప్రపంచంలోనే అతిపెద్ద వినియోగదారుల మార్కెట్లలో ఒకటైన అమెరికాలో మరిన్ని వ్యాపార అవకాశాలు అందుబాటులోకి వస్తాయి. ప్రస్తుతం ఇరు దేశాల మధ్య వాణిజ్య చర్చల్లో ప్రధానంగా సుంకాలు, సుంకేతర అడ్డంకులు, మార్కెట్ ప్రవేశం వంటి అంశాలు కీలకంగా ఉన్నాయి. భారత ఎగుమతిదారులు తమ పోటీ దేశాలతో పోలిస్తే అమెరికా మార్కెట్లో మెరుగైన సుంకాల ప్రయోజనం పొందాలని ఆశిస్తున్నారు. జైశంకర్ అభిప్రాయం ప్రకారం, భారత్‌కు ప్రయోజనం చేకూర్చే, ఇరు దేశాల ప్రయోజనాలను సమతుల్యం చేసే ఒప్పందమే లక్ష్యం. ముఖ్యంగా ఇతర సమాన ఆర్థిక వ్యవస్థలతో పోలిస్తే భారత వ్యాపారాలకు పోటీ తత్వం కల్పించాలి. ఈ ఒప్పందం అమల్లోకి వస్తే వస్త్ర పరిశ్రమ, ఔషధ రంగం, ఆటో విడిభాగాలు, ఇంజినీరింగ్ ఉత్పత్తులు, ఎలక్ట్రానిక్స్, వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతిదారులకు కొత్త అవకాశాలు లభించవచ్చు. సుంకాల భారం తగ్గితే అమెరికా మార్కెట్‌లో భారత ఉత్పత్తుల ధరల పోటీతత్వం పెరుగుతుంది. ముఖ్యంగా చిన్న, మధ్యతరహా పరిశ్రమలు (ఎంఎస్ఎంఇ) అంతర్జాతీయ సరఫరా వ్యవస్థల్లో తమ వాటాను పెంచుకునే అవకాశం ఉంటుంది. మరోవైపు అమెరికా కంపెనీలకు భారత్‌లో తయారీ, మౌలిక సదుపాయాలు, డిజిటల్ సేవలు, ఇంధనం, అధునాతన సాంకేతిక రంగాల్లో పెట్టుబడులకు అవకాశాలు విస్తరిస్తాయి. దీంతో మూలధన ప్రవాహం, సాంకేతిక పరిజ్ఞాన బదిలీ, ఉపాధి కల్పనకు ఊతం లభించవచ్చు.అయితే ఒప్పందం కుదరడమే విజయానికి కొలమానం కాదు. జైశంకర్ చెప్పినట్లుగా, ఉద్యోగాలు, ప్రజల జీవనోపాధితో ముడిపడిన అంశాలను దృష్టిలో పె ట్టుకుని చర్చలు సాగాలి. భారత్–అమెరికా వాణి జ్య సంబంధాలకు ఈ ఒప్పందం కొత్త దిశ చూపే అవకాశం ఉంది. వ్యాపార రంగం కేవలం మార్కె ట్ విస్తరణ కోసం మాత్రమేగాక, దీర్ఘకాలిక పెట్టుబడులకు, స్థిరమైన వాణిజ్య సంబంధాలకు భరో సా కల్పించే విధాన పరమైన స్పష్టత కోసం కూడా ఎదురుచూస్తున్నది.



సింగరేణి గనులు ప్రైవేటుకు అప్పగిస్తే సహించేది లేదు

18, 19 తేదీల్లో జిఎం కార్యాలయాల ఎదుట ఎఐటియుసి నిరాహార దీక్షలు

ప్రజాపక్షం / మందమర్రి : సింగరేణి బొగ్గు గనులను ప్రైవేటు సంస్థలకు అప్పగిస్తే సహించేది లేదని ఎఐటియుసి నాయకుడు వాసిరెడ్డి సీతారామయ్య హెచ్చరించారు. శనివారం మందమర్రిలో నిర్వహించిన ఎఐటియుసి సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఈ నెల 17న కేంద్రం నిర్వహించే వేలంలో శ్రావణపల్లి, కోయగూడెం ఒసి3 గనులు సింగరేణికి దక్కేలా రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం, యాజమాన్యం చర్యలు తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో అన్ని కార్మిక సంఘాలను ఏకం చేసి ఉద్యమిస్తామని స్పష్టం చేశారు. మందమర్రిలో కెకె1 గని మూతపడగా, కెకె5 మూసివేత దిశగా ఉందని, కొత్త గనులు రాక పోతే ప్రాంత అభివృద్ధి, స్థానిక ఉపాధి దెబ్బతింటాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఆగస్టు 27 ఒప్పందం ప్రకారం ప్రతి నెలా మెడికల్ బోర్డులు నిర్వహించి, రెండేళ్ల సర్వీసు పూర్తిచేసిన అర్హులకు ఇన్వాలిడేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న 210 డిపెండెంట్ ఉద్యోగ నియామక ఉత్తర్వులను వెంటనే జారీ చేయాలన్నారు. అలాగే జెన్‌కో, ట్రాన్స్‌కో నుంచి రావాల్సిన విద్యుత్ బకాయిలను వసూలు చేసి, ప్రైవేటు కాంట్రాక్టర్లకు కాకుండా సింగరేణి సొంత యంత్రాలతో బొగ్గు ఉత్పత్తి చేపట్టాలని కోరారు. ఈ మూడు డిమాండ్ల సాధన కోసం ఈ నెల 18,19 తేదీల్లో అన్ని జిఎం కార్యాలయాల ఎదుట నిరాహార దీక్షలు చేపట్టనున్నట్లు తెలిపారు. సమస్యలు పరిష్కరించకపోతే సమ్మెకు సైతం వెనుకాడబోమని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎఐటియుసి నాయకులు భీమనాధని సుదర్శన్, దాగం మల్లేష్, సివి రమణ, ఇప్పకాయల లింగయ్య, జెట్టి మల్లయ్య, గుడి సుదర్శన్ రెడ్డి, ఎగేటి రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పనికి తగ్గ ఫలితమేది?

• ప్రభుత్వాసుపత్రుల కాంట్రాక్టు కార్మికులకు రూ.26 వేల కనీస వేతనం కల్పించాలి • సమస్యలు పరిష్కరించకుంటే ఈ నెల 28 తర్వాత నిరవధిక సమ్మె : ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరసింహ



కింగ్‌కోఠి జిల్లా ఆసుపత్రిలో



నీలోఫర్ ఆసుపత్రిలో..



వరంగల్‌లో..

ప్రజాపక్షం న్యూస్ బ్యూరో/హైదరాబాద్: ప్రభుత్వాసుపత్రుల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు శానిటేషన్, పేషెంట్ కేర్, సెక్యూరిటీ కార్మికులకు నెలకు రూ.26 వేల కనీస వేతనం అమలు చేయాలని ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.నరసింహా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వేతనాల పెంపు, ఇతర న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రవ్యాప్తంగా ఆసుపత్రుల ఎదుట కార్మికులు చేపట్టిన ఆందోళనలు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా కింగ్‌కోఠి జిల్లా ఆసుపత్రిలో కార్మికులు బతుకమ్మ ఆడి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నరసింహ మాట్లాడుతూ ఆసుపత్రులను పరిశుభ్రంగా ఉంచుతూ, రోగులకు నిరంతరం సేవలందిస్తున్న కార్మికుల శ్రమను ప్రభుత్వం గుర్తించడం లేదని విమర్శించారు. పలుమార్లు ధర్నాలు, వినతిపత్రాలు సమర్పించినా వేతనాల పెంపుపై ఇచ్చిన హామీని అమలు చేయలేదన్నారు. నీలోఫర్ ఆసుపత్రిలో జరిగిన ధర్నాలో పాల్గొన్న ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి, తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపప్రధాన కార్యదర్శి హసీనాబేగం మాట్లాడుతూ కాంట్రాక్ట్ లేబర్ చట్టం ప్రకారం సెలవులు కల్పించాలని, ప్రతి ఏడాది ఒక నెల వేతనాన్ని బోనస్‌గా చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ నెల 19వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు కొనసాగించి, 27వ తేదీ వరకు ప్రభుత్వ స్పందన కోసం వేచి చూస్తామని నాయకులు తెలిపారు. అప్పటికీ సమస్యలు పరిష్కరించకపోతే ఈ నెల 28 తర్వాత నిరవధిక సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. సమ్మె కారణంగా రోగులకు సేవల్లో అంతరాయం కలిగితే అందుకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. కార్యక్రమాల్లో ఎఐటియుసి నాయకులు ఎ.పార్వతి, లక్ష్మి, జ్యోతి, స్వప్న, ప్రకాశ్, రాజేష్, గణేష్, మంజుల, కిష్టమ్మ, ఇమ్రాన్, బురానా, ముబీనా, స్వరూప, సుందర్ చారి తదితరులు పాల్గొన్నారు.

సికెఎం వరంగల్ ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట

ప్రభుత్వ ఆసుపత్రులలో చాలీచాలని వేతనాలతో వెట్టి చాకిరికి గురవుతున్న కాంట్రాక్ట్ శానిటేషన్ సెక్యూరిటీ, పేషెంట్ కేర్, సూపర్వైజర్ కార్మికులకు ఏండ్లు గడుస్తున్న పనికి తగ్గ ఫలితం ఏదని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి గన్నారపు రమేష్ అన్నారు. శుక్రవారం సికెఎం ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట కాంట్రాక్టు శానిటేషన్,సెక్యూరిటీ,పేషెంట్ కేర్, సూపర్వైజర్ కార్మికులు విధులు బహిష్కరించి నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి, అధ్యక్ష కార్యదర్శులు కలకోట్ల రాజు, నాగవెల్లి శంకర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు దడిగెల సంధ్యారాణి, రాష్ట్ర సమితి సభ్యులు బీసా, లావణ్య, సక్కుబాయి, శోభ, అర్చన, బిందు, కవిత, కుమ్మాలు, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి జిల్లా ఆసుపత్రి ఎదుట

పెరుగుతున్న నిత్యావసర ధరలకు అనుగుణంగా భువనగిరి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న శానిటేషన్, సెక్యూరిటీ గార్డు కార్మికులకు కనీస వేతనం రూ. 26,000 ఇవ్వాలని ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం హాస్పిటల్ కార్మికులకు వేతనాలు పెంచాలని ఎఐటియుసి ఆధ్వర్యంలో భువనగిరి జిల్లా ఆసుపత్రి ఎదుట నిర్వహించిన ధర్నాలో ఆయన మాట్లాడుతూ కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి శానిటేషన్, సెక్యూరిటీ గార్డు కార్మికులు లక్ష్మ మ్మ, పుష్ప, కృష్ణ, నరసింహా, వాణి, ఇస్తారమ్మ, లావణ్య, సోమ నరసయ్య, సులోచన, సుగుణ, కృష్ణవేణి, భారతమ్మ, విజయలక్ష్మి, లలిత, ఉమారాణి, మహేందర్, హేమలత, నాగరాణి, పద్మ, సురేఖ తదితరులు పాల్గొన్నారు.

నిజామాబాద్ జిల్లా జిజిహెచ్ ఆస్పత్రి ఎదుట

ప్రభుత్వ ఆస్పత్రులలో పని చేస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి ఓమయ్య అన్నారు. శనివారం తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జిల్లా జిజిహెచ్ ఆస్పత్రి ఎదుట జరిగిన ధర్నాను నిర్వహించారు. ఈ ధర్నాలో తెలంగాణ మెడికల్ కాం ట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అ ధ్యక్షులు సుధాకర్, నాయకులు భాగ్యలక్ష్మీ, స్వరూప, భారతి, పవిత్ర, కవిత, సాయి, శివ పాల్గొన్నారు.




భువనగిరి జిల్లాలో..



నిజామాబాద్ జిల్లాలో..

అంగన్‌వాడీలకు రూ.18 వేల వేతనం పెంచాలి : ఎస్.విలాస్

ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ : నిర్మల్ జిల్లా అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (ఎఐటియుసి అనుబంధం) సమావేశం శనివారం ఇంద్రానగర్‌లోని ఎఐటియుసి జిల్లా కార్యాలయంలో కామ్రేడ్ వనమాల అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ఎఐటియుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు కామ్రేడ్ ఎస్.విలాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్.విలాస్ మాట్లాడుతూ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ అంగన్‌వాడీ ఉద్యోగులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలకు నెలకు రూ.18వేల వేతనం చెల్లించాలని, సమ్మె కాలానికి సంబంధించిన వేతనాలను విడుదల చేయాలని కోరారు. సమ్మె సమయంలో నమోదైన పోలీసు కేసులను ఎత్తివేయాలని, అంగన్‌వాడీ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లాలో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ టీచర్లు, ఆయాల పోస్టులను ఎలాంటి జాప్యం లేకుండా వెంటనే భర్తీ చేయాలని అన్నారు. ఇకపై అంగన్వాడీ సిబ్బంది బిఎల్ఓ విధులు నిర్వహించబోరని స్పష్టం చేశారు. యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ ఏ.పద్మావతి ఎల్లపల్లి మాట్లాడుతూ జిల్లాలో అంగన్‌వాడీ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. ఎఐటియుసి అనుబంధ అంగన్‌వాడీ యూనియన్ ఆధ్వర్యంలో కార్యకర్తలంతా ఐకమత్యంతో హక్కుల కోసం పోరాటం చేస్తున్నారని తెలిపారు. 2027 సంవత్సరానికి సంబంధించిన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని డిసెంబర్ మొదటి వారంలోగా పూర్తి చేయాలని సూచించారు. సమావేశానికి హాజరైన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలుపుతూ, రాబోయే రోజుల్లో యూనియన్ సభ్యత్వాన్ని మరింత పెంచి ఉద్యమాన్ని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కామ్రేడ్లు గోపమ్మ, గోదావరి, లావణ్య, నీరజ,నంగీత, విజయలక్ష్మి,లలిత,తదితరులు పాల్గొన్నారు.



దేశరాజుపల్లి రైతుల భూములు కాపాడాలి

సిపిఐ కరీంనగర్ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్

ప్రజాపక్షం/ రామడుగు : మండంలోని దేశరాజుపల్లి గ్రామంలో కాకతీయ కాలువ 111 నిర్మాణం పేరుతో పేద రైతుల భూములను బలవంతంగా సేకరించేందుకు అధికారులు జారీ చేసిన ప్రాథమిక ప్రకటనను తక్షణమే రద్దు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ కరీంనగర్ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ గౌడ్ డి



కళ్లెం కృష్ణను పరామర్శించిన సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్ రెడ్డి

హన్మక్క మృతి పట్ల సంతాపం

ప్రజాపక్షం/భువనగిరి రూరల్: సీపీఐ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ మాతృమూర్తి కళ్లెం హన్మక్క అనారోగ్యంతో మృతి చెందడంతో సీపీఐ జాతీయ కార్యదర్శి, మునుగోడు మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్ రెడ్డి శనివారం భువనగిరి మండలం వడాయిగూడెం గ్రామంలోని కళ్లెం కృష్ణ స్వగృహానికి విచ్చేసి హన్మక్క చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కళ్లెం కృష్ణ కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా పల్లా వెంకట్ రెడ్డి హన్మక్క మృతి పట్ల విచారం వ్యక్తం చేస్తూ, వారి కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శి బొలగాని సత్యనారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్, బండి జంగమ్మ, చిగుళ్ల లింగం, పెరబోయిన మహేందర్, ప్రజాపక్షం స్టాఫ్ రిపోర్టర్ దుడుక రామకృష్ణ, యాదగిరిగుట్ట మండల కార్యదర్శి కక్షేపల్లి మహేందర్, పట్టణ కార్యదర్శి బబ్బూరి శ్రీధర్, నాయకులు పేరబోయిన పెంటయ్య, బంగారు, ముక్కెర్ల పెంటయ్య, పోచయ్య, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ప్రభుత్వ సహాయం


ఆలేరు నియోజకవర్గంలోని 8 మండలాలకు చెందిన 850 మందికి చెక్కుల పంపిణీ : బీర్ల అయిలయ్య



ప్రజాపక్షం/యాదగిరిగుట్ట: నిరుపేద, మధ్యతరగతి కుటుంబాలు అనారోగ్యం బారిన పడినప్పుడు వైద్య ఖర్చులు భరించడం పెను భారంగా మారుతుందని, అలాంటి క్లిష్ట పరిస్థితుల్లో ముఖ్యమంత్రి సహాయ నిధి బాధిత కుటుంబాలకు కొండంత అండగా నిలుస్తుందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య పేర్కొన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలోని లక్ష్మీ నరసింహ ఫంక్షన్ హాల్లో శనివారం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఆలేరు నియోజకవర్గంలోని ఎనిమిది మండలాలకు చెందిన సుమారు 850 మంది అర్హులైన లబ్ధిదారులకు ఆయన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. తమ కష్టకాలంలో ఆదుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, నిధుల మంజూరు కోసం ప్రత్యేక చొరవ తీసుకున్న ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్ పర్సన్ వాణి భరత్ గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ చీర శ్రీశైలం, మున్సిపల్ వైస్ చైర్మన్ కౌన్సిలర్లు వివిధ మండలాల సర్పంచ్‌లు, మండల పార్టీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, సంబంధిత శాఖల లబ్ధిదారులు పాల్గొన్నారు.

అర్హులైన నిరుపేదలకే ఇందిరమ్మ టవర్స్‌లో ఇళ్లు

సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు వీరస్వామి డిమాండ్



ప్రజాపక్షం/నల్లగొండ: నల్లగొండ పట్టణంలో ప్రభుత్వం నిర్మించనున్న ఇందిరమ్మ టవర్స్‌లో స్థానికంగా నివసిస్తూ, ఆధార్ కార్డు కలిగి, సొంత ఇల్లు లేని అర్హులైన నిరుపేదలకు మాత్రమే ఇళ్లు కేటాయించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పబ్బు వీరస్వామి డిమాండ్ చేశారు. శనివారం స్థానిక మఖ్దూమ్ భవన్‌లో ముంద్ల ముత్యాలు అధ్యక్షతన జరిగిన సిపిఐ పట్టణ కమిటీ సమావేశంలో వీరస్వామి మాట్లాడుతూ ప్రభుత్వం నిర్మించనున్న ఆరు ఎకరాల స్థలంలోని ఇందిరమ్మ టవర్స్‌లో పట్టణానికి చెందిన అర్హులైన నిరుపేదలకు,స్థానికంగా ఆధార్ కార్డు కలిగి ప్రస్తుతం సొంత ఇల్లు లేకుండా నివసిస్తున్న వారికే ప్రాధాన్యత ఇవ్వాలని స్పష్టం చేశారు.పట్టణంలో వివిధ ప్రాంతాల్లో అసంపూర్తిగా నిలిచిపోయిన రోడ్ల నిర్మాణాలను వెంటనే పూర్తి చేసి ప్రజల రవాణా ఇబ్బందులను తొలగించాలని కోరారు.ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో అన్ని రకాల వ్యాధులకు అవసర మైన మందులను అందుబాటులో ఉంచాలన్నారు. నల్లగొండ నగరం రోజు రోజుకూ విస్తరిస్తున్న నేపథ్యంలో భవిష్యత్తు తాగునీటి అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఉదయసముద్రం నీటి నిల్వ సామర్థ్యాన్ని ప్రస్తుతం ఉన్న 0.5 టీఎంసీల నుంచి ఒక టీఎంసీకి పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో పట్టణ కార్యదర్శి కర్ర సైదిరెడ్డి ఎన్‌కే మధార్,గాదేపాక రమేష్,రేవల్లి యాదయ్య,ఆర్.సీతారాములు,వీరయ్య,నర్సింహ,సుజాత తదితరులు పాల్గొన్నారు.

భారత్ సమ్మిట్ పేరుతో మరోసారి మోసం

బడుగుల లింగయ్య యాదవ్ ఆరోపణ

ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ : భారత్ సమ్మిట్ పేరుతో మరోసారి తెలంగాణ ప్రజలను సిఎం రేవంత్ రెడ్డి మోసం చేస్తున్నాడని మాజీ రాజ్యసభ సభ్యులు, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్ ఆరోపించారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో రైతులు ఘోసపడుతుంటే మరో పక్క ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాహుల్ గాంధీని ప్రధానిని చేసేందుకు తెలంగాణలో భారత్ సమ్మిట్ నిర్వహిస్తూ తెలంగాణ సొమ్ము వృధా చేస్తున్నాడని మండిపడ్డారు. రైతులకు కావాల్సిన కాళేశ్వరం నీళ్ళు ఇవ్వక పోవడంతోపాటు కృష్ణా జలాలను సరైన పద్ధతుల్లో ఇవ్వకుండా అడ్డుకుంటున్నారన్నారు. రైతులు కొద్దో గొప్పో తమ బోరు, బావుల కింద పండించుకుందామంటే కరెంట్ కూడా ఇస్తలేరన్నారు. పండించిన పంటను ఐకెపి లకు తీసుకొస్తే కానే పరిస్థితి లేక దోపిడి వ్యవస్థ తయారైందని గిట్టుబాటు ధర, బోనస్ ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నారని ఆరోపించారు. రైతాంగం ఇబ్బందులు పడుతుంటే మరోపక్క సమ్మిట్ పేరుతో రాహుల్ గాంధీని తీసుకొచ్చి వందల కోట్ల తెలంగాణ డబ్బును వృధా చేస్తున్నారన్నారు. గతంలో దావోస్‌కు వెళ్లి లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చానని చెప్పిన ముఖ్యమంత్రి ఎక్కడ రూపాయి పెట్టుబడి పెట్టించలేకపోయాడని యద్దేవా చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా రైతులకు నిరంతరాయ కరెంటు ఇచ్చి, గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు.

అన్నం పెట్టిన సంస్థకే 'కన్నం'!

ఎయిర్‌టెల్ టవర్ల ఆర్ఆర్‌యు యూనిట్ల చోరీలో ఇంజినీర్ల ముఠా

ముగ్గురు ఇంజినీర్లు సహా తొమ్మిది మంది అరెస్ట్..తెలుగు రాష్ట్రాల్లో 38 చోరీలు

రూ.1.62 కోట్ల విలువైన యూనిట్లు అపహరణ..

రూ.25 లక్షల విలువైన మూడు కార్లు,రెండు బైకులు,రూ.15 లక్షల నగదు స్వాధీనం

జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ వెల్లడి



ప్రజాపక్షం/నల్లగొండ : తమకు ఉపాధి కల్పించి అన్నం పెట్టిన సంస్థకే కన్నం వేశారు.సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రజల సేవకు, సంస్థ అభివృద్ధికి వినియోగించాల్సిన ఇంజినీర్లు దానినే దుర్వినియోగం చేస్తూ చోరీలకు పాల్పడ్డారు. ఎయిర్‌టెల్ మొబైల్ టవర్లలో అత్యంత ఖరీదైన రేడియో రిమోట్ యూనిట్ల (ఆర్ఆర్‌యూ)ను పథకం ప్రకారం అపహరిస్తున్న ఇంజినీర్లు, టెక్నీషియన్ల ముఠా గుట్టును నల్లగొండ జిల్లా సీసీఎస్ పోలీసులు రట్టు చేశారు. ముగ్గురు ఇంజినీర్లు, నలుగురు రిగ్గర్లు, ఒక డ్రైవర్, గతంలో సంస్థలో పనిచేసిన మరో ఉద్యోగి కలిపి మొత్తం తొమ్మిది మందిని అరెస్టు చేశారు. ఈ ముఠా తెలుగు రాష్ట్రాల్లో 38 చోరీలకు పాల్పడి సుమారు రూ.1.62 కోట్ల విలువైన ఆర్ఆర్‌యూ యూనిట్లను అపహరించినట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది. నిందితుల నుంచి రూ. 25 లక్షల విలువైన మూడు కార్లు, రెండు ద్విచక్ర వాహనాలు, రూ.15 లక్షల నగదు, ఎనిమిది మొబైల్ ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. శనివారం జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ ఈ వివరాలను వెల్లడించారు.

ప్రత్యేక బృందాలతో నిఘా.. సాంకేతిక పరిజ్ఞానంతో ఛేదింపు

జిల్లాలోని పలు ప్రాంతాల్లో మొబైల్ టవర్లకు సంబంధించిన ఖరీదైన రేడియో రిమోట్ యూనిట్లు వరుసగా చోరీ కి గురవుతుండటంతో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ప్రత్యేక దృష్టి సారించారు.సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ ఎం.జితేందర్ రెడ్డి పర్యవేక్షణలో రెండు ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేశారు.ఈ బృందాలు వివిధ ప్రాంతాల్లో సాంకేతిక ఆధారాలతో దర్యాప్తు చేపట్టి చోరీలకు పాల్పడుతున్న ముఠాను గుర్తించాయి.నవంబర్ 14న నల్లగొండ రూరల్ పోలీసుల బృందం గిరిరాకలబావిగూడెం శివారులోని చింతచెట్టు వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా రెండు కార్లు,ఒక బైక్‌పై అనుమానాస్పదంగా వెళ్తున్న ఐదుగురిని అదుపులోకి తీసుకుంది.విచారణలో వారు కాంచనపల్లి గ్రామంలోని మొబైల్ టవర్ల వద్ద ఆర్ఆర్‌యూ యూనిట్ల చోరీకి వెళ్తున్నట్లు వెల్లడించారు.

రాత్రివేళ టవర్లే లక్ష్యం.. హైదరాబాద్‌లో విక్రయం

విలాసవంతమైన జీవితానికి అలవాటుపడి తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించాలనే ఆశతో నిందితులు ఈ అక్రమాలకు పాల్పడినట్లు పోలీసుల విచారణలో తేలింది. ఎయిర్‌టెల్ సంస్థలో పనిచేస్తున్న ము గ్గు రు ఇంజినీర్లు, ఇతర సిబ్బంది తమ విధుల్లో భాగంగా టవర్లపై ఉన్న ఆర్ఆర్‌యూ యూనిట్ల వివరాలు,వాటి పనితీరుపై ఉన్న అవగాహనను చోరీలకు ఉపయోగించుకున్నారు. తమ పరిధిలోని మొబైల్ టవర్లను లక్ష్యంగా చేసుకుని రాత్రి వేళల్లో అక్కడికి చేరుకుని వైర్లను కత్తిరిం చి ఖరీదైన యూనిట్లను అపహరించేవారు.అనంత రం వాటిని హైదరాబాద్‌లో విక్రయించి వచ్చిన డబ్బుతో విలాసవంతమైన కార్లు, బైకులు కొనుగోలు చేయడంతోపాటు జల్సాలకు ఖర్చు చేసేవారని పోలీసులు వెల్లడించారు.

జిల్లాల వారీగా 38 చోరీలు

పోలీసుల విచారణలో ఇప్పటివరకు మొత్తం 38 చోరీ కేసులు వెలుగులోకి వచ్చాయి.వాటిలో నల్లగొండలో 9, మిర్యాలగూడలో 16, దేవరకొండలో 2,సూర్యాపేటలో 8,ఇతర జిల్లాల్లో 3 చోరీలు జరిగినట్లు గుర్తించారు.

అరెస్టయిన నిందితులు వీరే

సైట్ ఇంజినీర్లు నకిరేకంటి స్వర్ణకుమార్,భూక్యా బాలు,ఎయిర్‌టెల్ ఇంజినీర్ శ్రీకాంత్ రెడ్డి,రమావత్ సుమన్,లకావత్ రాములు,జక్కుల నితీష్ కుమార్,పెంట మల్ల మహేష్ ,భీమనపల్లి రవి,అంగోతు తిరుపతి

పోలీసు బృందానికి ఎస్పి అభినందనలు

కేసులను సమర్థవంతంగా ఛేదించి నిందితులను అరెస్టు చేయడంలో కీలకపాత్ర పోషించిన సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ జితేందర్ రెడ్డి,త్రిపురారం ఎస్ఐ కె.నరేశ్, నల్లగొండ రూరల్ ఎస్ఐ, సీసీఎస్ ఎస్ఐ సురేశ్,హెడ్ కానిస్టేబుళ్లు విష్ణువర్ధన్ గిరి,పుష్పగిరి,ఫయాజ్, నాగరాజు,కానిస్టేబుళ్లు అస్రార్, సాయి, శివరాజు, నరేశ్‌లను జిల్లా ఎస్పి శరత్ చంద్ర అభినందించి రివార్డులు ప్రకటించారు.



సిపిఐ సభ్యత్వ నమోదు ప్రారంభం

ప్రజాపక్షం/నేరేడుచర్ల: సిపిఐతో పాటు అనుబంధ ప్రజా సంఘాల సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని శనివారం పట్టణంలో పార్టీ రాష్ట్ర కమిటి సభ్యులు దూళిపాళ్ల ధనుంజయనాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సిపిఐకి పూర్వవైభవం వస్తోందని, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహించడం వల్లే పార్టీకి ప్రజల్లో ఆదరణ పెరుగుతుందని అన్నారు. ఇటీవల జరిగిన రాజకీయపరిణామాలు, ఎన్నికల్లో పార్టీ సాధించిన విజయాలు సిపిఐ బలాన్ని చాటుతున్నాయని పేర్కొన్నారు. ఒక ఎమ్మెల్యే, ఒక ఎమ్మెల్సీతో పాటు కొత్తగూడెం మేయర్ పదవిని సిపిఐ కైవసం చేసుకోవడం పార్టీ చరిత్రలో కీలక పరిణామమని అన్నారు. సింగరేణి ఎన్నికల్లోనూ ఎఐటియుసి ఘన విజయం సాధించడం కార్మిక సంఘాలపై కార్మికులకు ఉన్నవిశ్వాసానికి నిదర్శనమని అన్నారు. ప్రెస్ అకాడమి చైర్మన్ కె. శ్రీనివాసరెడ్డిని రాష్ట్ర ప్రభుత్వం రెండోసారి నియమించడాన్ని స్వాగతిస్తున్నామని, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీతో పొత్తు ఉన్నప్పటికీ ప్రజా సమస్యల పరిష్కారం విషయంలో మిత్రపక్షమనే ఆలోచనకు తావులేదని, ప్రజలకు ఇబ్బందులు కలిగించే అంశాలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకు వెనుకాడబోమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కత్తి శ్రీనివాసరెడ్డి, చిలకరాజు శ్రీను, ముత్యాల భాస్కర్, బెల్లంకొండ గోవిందు, పరికె భరత్ పాల్గొన్నారు.

సాంకేతికతతో సాగు.. ప్రత్యామ్నాయ పంటలతో లాభాలు

'అగ్రిషో' ప్రారంభోత్సవంలో జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్



ప్రజాపక్షం/నల్లగొండ : మారుతున్న వాతావరణ పరిస్థితులు,పెరుగుతున్న ఉష్ణోగ్ర తలకు అనుగుణంగా రైతులు వ్యవసాయ పద్ధతులను మార్చుకోవాలని, ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకొని ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ సూచించారు. నల్లగొండ నగరంలో 36వ అఖిల భారత కిసాన్ సభ జాతీయ మహాసభల సందర్భంగా శనివారం మూడు రోజులపాటు నిర్వహించనున్న వ్యవసాయ ప్రదర్శన (అగ్రిషో)ను కలెక్టర్ బి.చంద్రశేఖర్,మేయర్ బుర్రి చైతన్య రెడ్డి,ఏఐకేఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి విజ్జూ కృష్ణన్,ఆహ్వాన సంఘం అధ్యక్షుడు,మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి,అగ్రిషో ఇన్‌చార్జి నంద్యాల నరసింహారెడ్డి,మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు,తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు పోతినేని సుదర్శన్, తీగల సాగర్,మల్లు లక్ష్మి,ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, తుమ్మల వీరారెడ్డిలతో కలిసి ప్రారంభించారు.అనంతరం నంద్యాల నరసింహారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. నల్లగొండ జిల్లా ప్రధానంగా వ్యవసాయ ఆధారిత ప్రాంతమని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో సుమారు 15.50 లక్షల ఎకరాల సాగు విస్తీర్ణం ఉండగా, ఇటీవల ఖరీఫ్‌లో 13 లక్షల ఎకరాల్లో పంటలు సాగు చేసినట్లు వివరించారు. జిల్లాలో సుమారు 66 శాతం మంది ప్రజలు ప్రత్యక్షంగా, పరోక్షంగా వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారని చెప్పారు. నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ బుర్రి చైతన్య రెడ్డి మాటాడుతూ రైతు బాగుంటేనే దేశం బాగుంటుందని,రైతు పండిస్తేనే మనందరికీ అన్నం లభిస్తుందని అన్నారు. నగరంలో ఇంతటి మంచి వ్యవసాయ ప్రదర్శన ఏర్పాటు చేయడం సంతోషకరమని, రైతు సమాజానికి వెన్నెముక అని పేర్కొన్నారు. రైతులకు ఉపయోగపడే విధంగా 120 స్టాళ్లతో అగ్రిషో నిర్వహిస్తున్న నిర్వాహకులను పేరుపేరునా అభినందించారు. ఈ కార్యక్రమంలో రాజేందర్ రెడ్డి, అబ్బాస్,బుర్రి శ్రీనివాస రెడ్డి,వీరపల్లి వెంకటేశ్వర్లు, కందాల ప్రమీల,వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు పాల్గొన్నారు.



ఎర్రకుంట చెరువును నింపాలని రైతుల పోరుబాట

ప్రజాపక్షం/చింతలపాలెం : వయసు మీదపడినా రైతుల సమస్యపై పోరాట స్ఫూర్తి తగ్గలేదు. 80 ఏళ్ల వయసులోనూ చేతికర్రల సహాయంతో వచ్చి మండలంలోని ఎర్రకుంట చెరువును నింపాలని కోరుతూ రైతులు ధర్నా నిర్వహించారు. శనివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఎర్రకుంట తండ గ్రామంలోని రైతులు ఆందోళన చేపట్టారు. శివగంగ లిఫ్ట్ ద్వారా ఎర్రకుంట చెరువును నింపేందుకు అవసరమైన మార్గాన్ని గుర్తించి పనులు చేపట్టేలా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పందించి చెరువుకు నీరు అందించేలని కోరారు. చెరువులో నీరు లేకపోవడంతో అధిక పశుసంపద కలిగిన ఎర్రకుంట తండ రైతులు తమ పశువులకు తాగునీరు అందించలేని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. గత 20 రోజులుగా వివిధ రూపాల్లో నిరసనలు తెలియజేస్తున్నా అధికారులు స్పందించకపోవడంతో ధర్నా చేపట్టినట్లు వివరించారు. మంత్రి స్పందించని పక్షంలో తమకు వచ్చే ఫింక్షన్ డబ్బులతోనే హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్దకు చేరుకొని ధర్నా నిర్వహిస్తామని రైతులు స్పష్టం చేశారు. నిరుద్యోగ జేపిసి కన్వీనర్ ధరావత్ నరసింహతోపాటు, రైతులు వాంకుడోత్ లవ్వా, వాంకుడోత్ పానియా, రామచంద్ పాల్గొన్నారు.

దక్షిణ భారత చరిత్రపై లోతైన పరిశోధనలు

రెండో రోజు ముగిసే నాటికి 650 పరిశోధన పత్రాల సమర్పణ

ప్రజాపక్షం/నల్లగొండ: మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయంలో నిర్వహిస్తున్న 45వ దక్షిణ భారత చరిత్ర కాంగ్రెస్ రెండో రోజు పరిశోధనలతో, చారిత్రక విశ్లేషణలతో ఉత్సాహభరితంగా సాగింది.దక్షిణ భారత చరిత్రలోని సామాజిక,సాంస్కృతిక,రాజకీయ,ఆర్థిక పరిణామాలపై పరిశోధకులు లోతైన చర్చలు జరిపారు.మూడు రోజుల సదస్సులో భాగంగా శనివారం ఏడు ప్యానెళ్లలో పరిశోధకులు తమ పరిశోధన పత్రాలను సమర్పించి, చారిత్రక అంశాలపై తమ అభిప్రాయాలను, పరిశోధన ఫలితాలను వివరించారు.చరిత్ర రచనా విధానాలు,అణగారిన వర్గాల చరిత్ర, సామాజిక పరిణామాలు తదితర అంశాలు చర్చల్లో ప్రధానంగా నిలిచాయి.

1,022 మంది నమోదు.. 650 పరిశోధన పత్రాల సమర్పణ

సదస్సుకు ఇప్పటివరకు మొత్తం 1,022 మంది నమోదు చేసుకున్నారని నిర్వాహకులు ఆచార్య విజయబాబు తెలిపారు.వీరిలో 830 మంది పరిశోధన పత్రాల సమర్పణకు పేర్లు నమోదు చేసుకోగా,రెండో రోజు ముగిసే నాటికి 650 పరిశోధన పత్రాల సమర్పణ పూర్తయిందని వెల్లడించారు.కేరళ,తమిళనాడు రాష్ట్రాల నుంచి అత్యధిక సంఖ్యలో పరిశోధకులు హాజరయ్యారని తెలిపారు. మహిళా పరిశోధకులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం విశేషమని,వారు ఎంచుకున్న పరిశోధన అంశాల్లో సామాజిక సున్నితత్వం,లోతైన అధ్యయనం ప్రతిబింబించాయని పేర్కొన్నారు. సదస్సులో సమర్పించిన పరిశోధన పత్రాలను భవిష్యత్తులో గ్రంథరూపంలో ప్రచురించనున్నట్లు స్థానిక కార్యదర్శి డాక్టర్ పనస రామకృష్ణ తెలిపారు.

సదస్సులో భాగంగా నిర్వహించిన ప్రత్యేక ఉపన్యాసాలు పలు చారిత్రక,సామాజిక అంశాలపై విశ్లేషణాత్మక చర్చలకు వేదికగా నిలిచాయి. ఆధునిక దక్షిణ భారత నిర్మాణంలో జస్టిస్ పార్టీ పోషించిన పాత్రపై ఆచార్య శ్రీనాథ్ ప్రసంగించారు.ఆచార్య బి.సి.రే పేరిట నిర్వహించిన ప్రత్యేక ఉపన్యాసాన్ని డాక్టర్ కె.రాజన్,ఆచార్య షేక్ మస్తాన్ పేరిట నిర్వహించిన ఉపన్యాసాన్ని ఆచార్య ఎర్రన్న పత్తర్ అందించారు.ఆచార్య ఆర్.సి.మిశ్రో,డాక్టర్ కవిత మిశ్రా పేరిట నిర్వహించిన ఉపన్యాసాన్ని హెచ్.మునవఅర్జన్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆచార్య విక్టర్ బాబు,కార్యదర్శి ఆచార్య సదాశివన్,ఆచార్య మస్తాన్‌వలి పాల్గొన్నారు. ఆచార్య విజయబాబు,కళాశాల ప్రిన్సిపాల్,కోఆర్డినేటర్ డాక్టర్ అరుణ ప్రియ డాక్టర్ పనస రామకృష్ణ,డాక్టర్ షరీఫ్,డాక్టర్ శ్రీనివాస్,వివేక్ తదితరులు సదస్సు నిర్వహణను పర్యవేక్షించారు.

విద్య ద్వారా వ్యక్తిత్వ నిర్మాణం

కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ : విద్య ద్వారానే వ్యక్తి నిర్మాణం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. శనివారం జిల్లా గ్రంథాలయంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను జిల్లా ఎస్పి కె. నరసింహతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్య ద్వారానే మనిషిలో జ్ఞానం పెరుగుతుందని ఆలోచనలు వస్తాయని, వ్యక్తి నిర్మాణం జరుగుతుందన్నారు. గ్రంథాలయాలలో పుస్తకాలు చదవడం ద్వారా ప్రపంచం గురించి తెలుస్తుందన్నారు. విద్య ద్వారానే నూతన ఆవిష్కరణలు జరుగుతాయని వివరించారు. చదువుకున్న వారికి సమాజంలో ఎల్లప్పుడూ గౌరవం ఉంటుందని చెప్పారు. సూర్యాపేట జిల్లాలో గ్రంథాలయాలకు నూతన భవనాల నిర్మాణం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు, అదనపు కలెక్టర్ హరికింగ్, కార్యదర్శి రాంచందర్ నాయక్, సిబ్బంది పాల్గొన్నారు.


రైతులను ఇబ్బంది పెడితే సహించం



ప్రజాపక్షం/ మిర్యాలగూడ: మిర్యాలగూడలో ధాన్యం విక్రయించేందుకు వస్తున్న రైతులను మిల్లుల వద్ద గుమస్తాలు అనవసరమైన కొర్రీలు పెడుతూ ఇబ్బందులకు గురిచేయడం, అగౌరవంగా మాట్లాడటం తగదని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బంటు వెంకటేశ్వర్లు హెచ్చరించారు. శనివారం రైతుల సమస్యలను తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ప్రతినిధులు మిల్లుల వద్దకు వెళ్లి ధాన్యం కొనుగోలు తీరును పరిశీలించారు.ఈ సందర్భంగా బంటు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రైతులు ఆరు కాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని అమ్ముకునేందుకు మిల్లుల వద్దకు వస్తే అక్కడ గుమస్తాలు వ్యవహరిస్తున్న తీరు బాధాకరంగా ఉందన్నారు. జెఎస్ఆర్ సన్న రకంలోనే 10 రకాల ధాన్యం ఉంటుందని, మిట్ట ప్రాంతాల్లో పండిన అదే రకం ధాన్యం కొంత సన్నగా, మరికొంత ఒంపులతో కొద్దిగా దొడ్డుగా ఉంటుందని తెలిపారు. మిల్లుల యాజమాన్యాలు రూ.3,500 కంటే తక్కువ ధరకు ధాన్యం కొనుగోలు చేయవద్దని చెప్పిన ప్పటికీ, ప్రస్తుతం రైతుల నుంచి రూ.3,100, రూ.3,000, రూ.3,150 చొప్పున కొనుగోలు చేస్తున్నారని వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ప్రతినిధులు చింతమల్ల రాములు, వినయ్, రఘు స్వామి, నరేంద్ర స్వామి, పుల్లయ్య, రమేష్, ఇదయ్య, రామకృష్ణ, ఆంజనేయులు పాల్గొన్నారు.

డిహెచ్‌పిఎస్ 20వ వార్షికోత్సవాలను జయప్రదం చేయండి

ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ : దళిత హక్కుల పరిరక్షణ, సామాజిక న్యాయ సాధన, సమానత్వ సమాజ నిర్మాణమే లక్ష్యంగా దళిత హక్కుల పోరాట సమితి (డిహెచ్‌పిఎస్) నిర్వహిస్తున్న 20వ వార్షికోత్సవాలను సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కె. ఏసురత్నం జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కేంద్రంలో ధర్మబిక్షం భవనంలో దళిత హక్కుల పోరాట సమితి కరపత్రం ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో నేటికి కుల వివక్ష, అంటరానితనం, సామాజిక అసమానతలు కొనసాగడం ఆందోళనకరమన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులు, రిజర్వేషన్లు, విద్యా, ఉపాధి అవకాశాలు ప్రతి ఒక్కరికి సమానంగా అందేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దళితులు, బలహీన వర్గాలపై జరుగుతున్న అన్యాయాలు, దాడులు, వివక్షకు వ్యతిరేకంగా ప్రజాస్వామ్య పద్ధతుల్లో ఉద్యమాలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా యువతకు విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో సమాన అవకాశాలు కల్పించినప్పుడే



సమాజంలో నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. దళిత హక్కుల పోరాట సమితి రెండు దశాబ్దాలుగా సామాజిక న్యాయం, సమానత్వం, హక్కుల సాధన కోసం నిర్వహిస్తున్న పోరాటాలను మరింత ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈనెల 29, 30వ తేదీలలో హైదరాబాద్‌లో నిర్వహించే 20వ వార్షికోత్సవాల్లో ప్రజాస్వామికవాదులు, యువత, విద్యార్థులు, కార్మికులు, దళిత సంఘాల నాయకులు, ప్రజాసం

పెంచిన పన్నులు తగ్గించాలి



ప్రజాపక్షం/ములుగు: మున్సిపాలిటీలో భువన్ సర్వే ఆధారంగా పెంచిన ఇంటి, వాణిజ్య భవనాల పన్నులను తగ్గించాలని బిజెపి రాష్ట్ర కార్యదర్శి తూటుపల్లి రవికుమార్ డిమాండ్ చేశారు. ఈ నెల 16, 17 తేదీల్లో చేపట్టనున్న 48గంటల నిరాహార దీక్షకు మద్దతుగా శనివారం పట్టణంలో కరపత్రాలు పంపిణీ చేశారు. వ్యాపారులు, భవన యజమానులను కలిసి దీక్షకు మద్దతు కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పన్నులను 800 శాతం వరకు పెంచడంతో సామాన్యులు, చిరు వ్యాపారులు, మధ్య తరగతి కుటుంబాలపై భారం పడుతోందన్నారు. ప్రజలకు ముందస్తు సమాచారం ఇవ్వకుండా పన్నులు పెంచడం సరికాదన్నారు. పెంపునకు సంబంధించిన వివరాలను అధికారులు వెల్లడించాలని కోరారు. పాత పన్నులకే కొనసాగించాలని, పెంచిన మొత్తాలను పునఃపరిశీలించి తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం, ఇతర నాయకులు పాల్గొన్నారు.

నేరాల నియంత్రణకు చర్యలు



ప్రజాపక్షం /వేలేరు : పోలీస్ శాఖ ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందిస్తూ నేరాల నియంత్రణకు సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని కాజీపేట ఎసిపి పింగిళి ప్రశాంత్‌రెడ్డి సూచించారు.శనివారం హనుమకొండ జిల్లాలోని వేలేరు,ధర్మసాగర్ మండలకేంద్రాలలోని పోలీస్ స్టేషన్‌లను సందర్శించారు.ఈసందర్భంగా పోలీస్ స్టేషన్‌లోలని వివిధ రికార్డులను, పెండింగ్ కేసుల వివరాలను,క్రైమ్ రేటును క్షుణ్ణంగా పరిశీలించి పోలీస్ స్టేషన్‌ల పనితీరును సమీక్షించారు. అనంతరం పోలీస్ సిబ్బందితో సమావేశమై పలు సూచనలు చేశారు. ముఖ్యంగా సమాజాన్ని పట్టి పీడిస్తున్న గంజాయి అక్రమరవాణా వినియోగం,సైబర్ నేరాలు,తదితర అసాంఘిక కార్యకలాపాలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు.ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉంటూ మెరుగైన పోలీస్ సేవలు అందించాలని పోలీస్ శాఖ ప్రతిష్టను విధులు నిర్వహించాలని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో ధర్మసాగర్ సిఐ శ్రీనివాస్,ఎస్ఐ నరేష్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

న్యూ కౌటిల్య సెయింట్ ఆమన్ పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం



ప్రజాపక్షం/ఖిలా వరంగల్: నగరంలోని కరీమాబాద్ అండర్ రైల్వే గేట్ ప్రాంతంలో ఉన్న న్యూ కౌటిల్య సెయింట్ ఆమన్ హైస్కూల్‌లో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ కోడం శ్రీధర్ ముఖ్య అతిథిగా హాజరుకాగా, ప్రధానోపాధ్యాయురాలు కోడం సబిత అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ భారత తొలి ప్రధాన జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని బాలల దినోత్సవం జరుపుకుంటామని తెలిపారు. నెహ్రూ జీవితంలోని విశేష ఘట్టాలను విద్యార్థులకు వివరించారు. ప్రధానోపాధ్యాయురాలు సబిత మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయులుగా బాధ్యతలు చేపట్టి తరగతులకు పాఠాలు బోధించారని పేర్కొన్నారు. విద్యార్థులు స్వాతంత్ర్య సమరయోధులు, ప్రముఖుల వేషధారణలో అలరించారు. కార్యక్రమానికి సహకరించిన తల్లిదండ్రులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ వేడుకల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు

ప్రజాపక్షం / వరంగల్ : ప్రజలకు నాణ్యమైన వైద్య సేవాలు అందించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. రాజారెడ్డి అన్నారు. గీసుకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంని సందర్శించి వైద్య సేవలను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి.రాజారెడ్డి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని ఫార్మసీ స్టోర్, మందుల నిల్వలు, ఐఎల్ఆర్ నందలి వ్యాక్సిన్ నిల్వల, వివిధ రికార్డులను పరిశీలించారు. మందుల నిర్వహణ, వ్యాక్సిన్ల నిల్వలో నిర్దేశిత ప్రమాణాలు పాటించాలని, అన్ని ఆరోగ్య సూచికల్లో మెరుగైన ప్రగతి సాధించేలా వైద్యాధికారి, సిబ్బందికి తగిన సూచనలు చేశారు. అనంతరం పిఎచ్‌సి గీసుకొండ పరిధిలోని గీసుకొండ సబ్ సెంటర్‌లో నిర్వహిస్తున్న వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని పరిశీలించారు. టీకాల పంపిణీ రికార్డులను, ఇమ్యునైజేషన్ సంబంధిత రిజిస్టర్లను తనిఖీ చేసి, అర్హులైన చిన్నారులు, గర్భిణీ స్త్రీలందరికీ నిర్దిష్ట షెడ్యూల్ ప్రకారం టీకాలు అందించాలని సూచించారు. ప్రతి ఇమ్యునైజేషన్ సెషన్‌ను నాణ్యతా ప్రమాణాలతో నిర్వహిస్తూ, టీకాల కవరేజీని పెంచాలని, ఏ ఒక్క అర్హత లబ్ధిదారుడు కూడా టీకా సేవలకు దూరం కాకుండా చూడాలని సంబంధిత సిబ్బందికి ఆదేశించారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంతో పాటు, అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలులో నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకు వైద్యాధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని డిఎంహెచ్ఓ సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్య అధికారులు డా .శౌర్య శరణ్య, డా. అరుణ్ కుమార్, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాల పెంపునకు హౌస్ సిస్టం: శ్రీనివాస్

ప్రజాపక్షం/కాజీపేట : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ పెంపొందించేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన హౌస్ సిస్టం అండ్ స్టూడెంట్స్ కౌన్సిల్ కార్యక్రమంలో భాగంగా బాలల దినోత్సవం సందర్భంగా కాజీపేట జాగీర్ దర్గా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థి నాయకుల ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని నిర్వహించారు. మాక్ ఎన్నికల ద్వారా ఎన్నికైన హౌస్ లీడర్స్, హెడ్ బాయ్, హెడ్ గర్ల్, డిప్యూటీ హెడ్ బాయ్, డిప్యూటీ హెడ్ గర్ల్, స్పోర్ట్స్ కెప్టెన్లు, వైస్ కెప్టెన్లతో ప్రత్యేక యూనిఫాంలో పరేడ్ నిర్వహించి ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రముఖ సామాజికవేత్త నిమ్మల శ్రీనివాస్ బాలల దినోత్సవ సందర్భంగా జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుంచే నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ అలవర్చుకునేలా ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమం అభినందనీయమన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్ఎంఎం స్వామి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఉపాధ్యాయుల ప్రసంగాలు, విద్యార్థుల పాటలు, నృత్యాలు, స్కిట్లతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. స్టాఫ్ సెక్రటరీ కట్కూరి శ్రీనివాస్, బి. సతీష్ పాల్, ఫిజికల్ డైరెక్టర్ డి. వేణుగోపాల్ రెడ్డి, ఎన్. రాజు, బి. సునీత, టి. రాంగోపాల్, ఎం.డి. షంషుద్దీన్, ఎస్. రాహుల్, వరలక్ష్మి, ఛాత్రోపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

సంక్షేమ పథకాలే ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్యే జిఎస్ఆర్



ప్రజాపక్షం/చిట్యాల: అర్హులైన ప్రతీఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మండలంలోని జూకల్ బిఎన్ఆర్ ఫంక్షన్ హాల్‌లో శనివారం నూతన చేయూత పింఛన్ పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. 533 మంది లబ్ధిదారులకు నూతన చేయూత పింఛన్లు, ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 47 మంది లబ్ధిదారులకు రూ.14.33 లక్షల విలువైన చెక్కులను స్థానిక ఎమ్మెల్యే జిఎస్ఆర్ చేతుల మీదుగా లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం పేదలు, వద్ధులు, దివ్యాంగులు, నిరుపేద కుటుంబాల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని తెలిపారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి చేస్తోందని తెలిపారు. నూతన చేయూత పింఛన్ ఉత్తర్వుల ద్వారా 533 మంది లబ్ధిదారులకు ఆర్థిక భరోసా కల్పించడం సంతోషకరమని, దివ్యాంగులు, ఇతర అర్హులైన వారికి పింఛన్లు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. అలాగే అనారోగ్య సమస్యలతో బాధపడుతూ వైద్య ఖర్చులు భరించలేని పేదకుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఒక గొప్ప వరమని, 47 మంది లబ్ధిదారులకు రూ.14.33లక్షల ఆర్థిక సహాయం అందించడం ద్వారా వారి కుటుంబాలకు కొంత ఊరట లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ విజయలక్ష్మి, ఆర్‌బిఒ హరికృష్ణ, పిడి పోరిక బాలకృష్ణ, తహసీల్దారు తూకుంట్ల వసంతరావు, ఎంపిడిఒ జయశ్రీ, ఎఎంసి చైర్‌పర్సన్ గుమ్మడి శ్రీదేవి, కాంగ్రెస్ మండల పార్టీ తాజా మాజీ అధ్యక్షుడు దబ్బట అనిల్, గూట్ల తిరుపతి, కాంగ్రెస్ పార్టీ మండల, జిల్లా నాయకులు, జిపి కార్యదర్శులు, గ్రామ సర్పంచ్‌లు, సెర్ప్ డిపిఎంలు, సిసిలు, మహిళలు, లబ్ధిదారులు, పాల్గొన్నారు.

పట్టణాభివృద్ధికి రూ.120 కోట్లతో ప్రతిపాదనలు



ప్రజాపక్షం/భూపాలపల్లి: భూపాలపల్లి పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు పుర పాలక సంఘం పరిధిలో సిసి రహదారులు, మురుగునీటి కాలువలు, కేంద్ర విద్యుత్ దీపాల ఏర్పాటు తదితర అభివృద్ధి పనుల కోసం రూ.120 కోట్ల నిధులతో ప్రతిపాదనలు రూపొందించినట్లు భూపాలపల్లి మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య తెలిపారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సూచనల మేరకు నిధుల విడుదల కోసం హైదరాబాద్‌లో రాజ్యసభ సభ్యులు, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేసినట్లు పేర్కొన్నారు. ఇప్పటికే రూ.65 కోట్ల నిధులతో రహదారుల విస్తరణ, అంబేద్కర్ కూడలి అభివృద్ధి, సుందరీకరణ పనులకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. రహదారి విస్తరణ పనులకు అడ్డుగా ఉన్న విద్యుత్ స్తంభాలను సింగరేణి, విద్యుత్ శాఖ అధికారులు వెంటనే తొలగించి, మరోచోట ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని చైర్మన్ సంబంధిత అధికారులను కోరారు. పట్టణ అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు.

రోడ్డు నిర్మాణానికి బిఆర్ఎస్ పాదయాత్ర



ప్రజాపక్షం/కాళేశ్వరం;అభివృద్ధి పనుల పేరుతో హడావుడిగా శిలాఫలకాలు వేసి శంకుస్థాపనలు చేయడం తప్ప క్షేత్ర స్థాయిలో నిర్మాణం పనుల ప్రారంభించడంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు విమర్శలు ఎక్కుపెట్టాయి. మంథని నియోజకవర్గంలో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలుకు నోచుకోవడం లేదని అభివృద్ధి పనుల పేరుతో కేవలం శిలాఫలకాలకే పరిమితమవుతోందని వారు ఆగ్రహం వ్యక్తం చేసారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరం పలుగుల రహదారిలోని మద్దులపల్లి క్రాస్ రోడ్ నుండి పలుగుల గ్రామం వరకు రహదారి నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేస్తూ శనివారం మండల బిఆర్ఎస్ పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించారు. ఇప్పటికైన ఎమ్మెల్యే స్పందించి మద్దులపల్లి క్రాస్ రోడ్ నుండి పలుగుల వరకు రహదారి నిర్మాణ పనులను ప్రారంభించాలనికోరారు. లేని పక్షంలో ప్రజల పక్షాన బిఆర్ఎస్ పార్టీ అధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వారుహెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జనగామ యువకులతో షూటింగ్

క్లాప్ కొట్టి ప్రారంభించిన సిపిఐ జిల్లా కార్యదర్శి సిహెచ్ రాజారెడ్డి



ప్రజాపక్షం/జనగామ : జనగామకు చెందిన యువకుల చేత చిత్రీకరిస్తున్న సినిమాను శనివారం జనగామ మండలంలోని చిటకోడూరు రామలింగేశ్వరస్వామి దేవాలయం వద్ద ప్రారంభించారు. జనగామ మాజీ ఎమ్మెల్యే, సిపిఐ జిల్లా కార్యదర్శి సిహెచ్ రాజారెడ్డి క్లాప్స్ కొట్టి ప్రారంభించగా యువకులు పలు సన్నివేశాలను చిత్రీకరించారు. జనగామ జిల్లాలో 1990వ సంవత్సరంలో నాటి సామాజిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితులు ప్రజల జీవన విధానం, ఆ కాలంలో ప్రజలు ఎదుర్కొన్న సమస్య హితివృత్తంగా ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే, సిపిఐ జిల్లా కార్యదర్శి సిహెచ్ రాజారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించడంతో పాటు మాట్లాడుతూ జనగామ హితివృత్తం ప్రపంచ చరిత్రలో నిలిచిందన్నారు. ఆనాటి చరిత్రను వివిధ రూపాల్లో ప్రజలకు తెలియజేస్తున్నప్పటికి ఈ ప్రాంతాని కి చెందిన యువకులు సినిమా రూపంలో ప్రజల ముందుకు తీసుకువచ్చే ప్రయత్నం చేయడం అభినందనీయమన్నారు. సినిమా చిత్రీకరణకు కృషి చేస్తున్న వారికి తమ వంతు సహాకారం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జనగామ మున్సిపల్ మూడవ వార్డు కౌన్సిలర్ బూడిద జ్యోతి, బూడిద గోపితో పాటు పలువురు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు

ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



ప్రజాపక్షం / నర్సంపేట : అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. నర్సంపేట నియోజకవర్గంలో శనివారం నిర్వహించిన చేయూత పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్ పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వివిధ వర్గాలకు చెందిన లబ్ధిదారులకు చేయూత పెన్షన్లు అందజేశారు. ఇందులో భాగంగా 133 మంది గీత కార్మికులకు, 130 మంది ఒంటరి మహిళలకు, 638 మంది వితంతువులకు ఒక్కొక్కరికి నెలకు రూ.2,016 చొప్పున, 286 మంది దివ్యాంగులకు ఒక్కొక్కరికి నెలకు రూ.4,016 చొప్పున పెన్షన్లు మంజూరయ్యాయి. మొత్తం 1,187 మంది లబ్ధిదారులకు పెన్షన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి మాట్లాడుతూ పేదలు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులకు అండగా ఉండాలన్నదే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని, చేయూత పింఛన్ ద్వారా నిరుపేద కుటుంబాలకు భరోసా కల్పిస్తున్నామని, అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్ అందేలా చూస్తామని అన్నారు. నర్సంపేట నియోజకవర్గంలో ఒక్క అర్హుడు కూడా మిగిలిపోకుండా గ్రామాల వారీగా సర్వే చేసి పింఛన్లు మంజూరు చేయిస్తామని, ఎవరికైనా సమస్య ఉంటే నేరుగా నా దృష్టికి తీసుకురావచ్చని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు తదితరులకు ఆర్థిక భరోసా కల్పించడమే చేయూత పింఛన్ల ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీ వైవి గణేష్, మున్సిపల్ చైర్మన్ పెండెం లక్ష్మి, వైస్ చైర్మన్ గంధం నరేందర్, ఆర్డీవోఉమారాణి, డిఆర్‌డిఒ నాగ పద్మజ, ఎమ్మార్వో రవి చంద్ర రెడ్డి, ఎంపిడిఒ శ్రీనివాస్ రావు, మున్సిపల్ కమిషనర్ నరేష్ రెడ్డి, సంబధిత వార్డు కౌన్సిలర్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పెరుగుతున్న 'మధుమేహం'



ప్రజాపక్షం/వరంగల్ టౌన్ : ప్రపంచ మధుమేహ దినోత్సవాన్ని పురస్కరించుకుని మెడికవర్ ఆసుపత్రిలో మధుమేహ వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కన్సల్టెంట్ ఫిజీషియన్ డాక్టర్ సునీత లకావత్ మాట్లాడుతూ, మారుతున్న జీవనశైలి, ఆహారపు అలవాట్లు, శారీరక శ్రమ లేకపోవడం వల్ల మధుమేహం వచ్చే ప్రమాదం పెరుగుతోందని తెలిపారు. మధుమేహాన్ని ప్రారంభ దశలోనే గుర్తించి, సరైన చికిత్స తీసుకోవడం ద్వారా వ్యాధిని నియంత్రణలో ఉంచుకోవచ్చని పేర్కొన్నారు. అనంతరం డాక్టర్ గిరీష్ లోయా మాట్లాడుతూ, మధుమేహం అనేది ఒక్కరోజులో వచ్చే వ్యాధి కాదని, అనారోగ్యకరమైన జీవనశైలి, ఆహారపు అలవాట్లు తదితర కారణాలు దీని ప్రమాదాన్ని పెంచుతాయని వివరించారు. మధుమేహం ఉన్నవారు వైద్యుల సూచనల మేరకు మందులు వాడుతూ, రక్తంలో చక్కెర స్థాయిలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించుకోవాలని సూచించారు. సరైన అవగాహన, క్రమశిక్షణతో కూడిన జీవనశైలి ద్వారా మధుమేహం వల్ల వచ్చే అనారోగ్య సమస్యలను తగ్గించుకోవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో మెడికవర్ ఆసుపత్రి సిబ్బంది పాల్గొని మధుమేహ నివారణ, ఆరోగ్యకరమైన జీవనశైలి ఆవశ్యకతపై అవగాహన కల్పించారు.

కార్మిక నాయకుడి నుంచి.. న్యాయవాదిగా మరో అడుగు



ప్రజాపక్షం/భూపాలపల్లి: కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాటం సాగిస్తున్న ఎఐటియుసి జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి క్యాతరాజు సతీష్ న్యాయవాదిగా మరో కీలక అడుగు వేశారు. తెలంగాణ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానంలో నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణ బార్ కౌన్సిల్ చైర్మన్ సామూల రాంరెడ్డి ఆధ్వర్యంలో ఆయన న్యాయవాదిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా క్యాతరాజు సతీష్ మాట్లాడుతూ న్యాయవాదిగా ప్రమాణ స్వీకారం చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. కమ్యూనిస్టు పార్టీ అనుబంధ కార్మిక సంఘమైన ఎఐటియుసిలో కొనసాగుతూ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ఉద్యమిస్తున్నానని తెలిపారు. న్యాయవాద వృత్తి కార్మికుల హక్కుల పరిరక్షణకు, వారి సమస్యల పరిష్కారానికి మరింత దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్మికులకు సంబంధించిన చట్టాలపై మరింత అవగాహన పెంపొందించుకుని, కార్మికుల హక్కుల సాధన కోసం న్యాయపరంగానూ పోరాటం కొనసాగిస్తానని స్పష్టం చేశారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి తన న్యాయవాద వృత్తిని ఉపయోగించుకుంటానని తెలిపారు.

వినికిడి లోపం ఉన్నవారికి అత్యాధునిక వైద్య సేవలు

వరంగల్ ఎంపి డాక్టర్ కడియం కావ్య



ప్రజాపక్షం/హనుమకొండ : వినికిడి లోపంతో బాధపడుతున్న వారికి అత్యాధునిక వైద్య సాంకేతికతతో మెరుగైన చికిత్స అందుబాటులోకి రావాలని, ముఖ్యంగా కాక్లియర్ ఇంప్లాంట్ వంటి ఖరీదైన చికిత్సలను మరింత ఖర్చు తగ్గించి పేద, మధ్యతరగతి ప్రజలకు చేరువ చేయాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. వైద్య రంగంలో నిరంతర పరిశోధనలు, వ్యాధుల మూలకారణాల గుర్తింపు, ముందస్తు వ్యాధి నిర్ధారణకు ప్రాధాన్యత ఇవ్వాలని వైద్యులకు పిలుపునిచ్చారు. బాలసముద్రంలోని సేవకా రీజెన్సీ, రాయల్ డె క్కన్ హోటల్స్‌లో అపర్ణ ఇఎన్‌టి హాస్పిటల్, అపర్ణ రాయ్ ఇఎన్‌టి ఫౌండేషన్ ఆధ్వర్యంలో, ఎఐఐ తెలంగాణ సహకారంతో నిర్వహించిన 'సిఐ ఫ్రంటియర్స్–2026' సదస్సుకు ఎంపిడాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వరంగల్ ఎంపిమాట్లాడుతూ వరంగల్ వైద్య రంగానికి విశేష సేవలందించిన సీనియర్ వైద్యులు, నిపుణులు ఇక్కడ ఉండటం గర్వకారణమన్నారు.పేషెంట్‌కు తాత్కాలిక ఉపశమనం కల్పించడమే కాకుండా, పూర్తి ఆరోగ్యాన్ని అందించే చికిత్సా విధానాలు అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. క్యాన్సర్‌ను ప్రారంభ దశలోనే గుర్తించడం అత్యంత కీలకమని, ఇందుకోసం ప్రభుత్వ వైద్య వ్యవస్థలో క్యాన్స ర్ స్క్రీనింగ్ కార్యక్రమాలు క్షేత్రస్థాయిలో సమర్థవంతం గా అమలు కావాలని ఎంపి స్పష్టం చేశారు. పార్లమెంటరీ స్థాయి ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిటీలో సభ్యురాలిగా ఉన్న తాను ఈ అంశాన్ని ప్రత్యేకంగా ప్రస్తావిస్తున్నానని తెలిపారు. మహిళల్లోనూ గొంతు క్యాన్సర్ వంటి వ్యాధులు కనిపిస్తున్న నేపథ్యంలో, క్యాన్సర్‌పై అవగాహన, ముందస్తు పరీక్షలు, నివారణ చర్యలను అన్ని శాఖలు సమన్వయంతో చేపట్టాలని కోరారు. కాక్లియర్ ఇంప్లాంట్ చికిత్స ఖరీదైనదని పేర్కొన్న ఎంపి.. ప్రస్తుతం ప్రైవేటు వైద్య రంగంలో ఈ చికిత్సకు సుమారు రూ.10 లక్షల నుంచి రూ.15 లక్షల వరకు ఖర్చవుతోందని, ప్రభుత్వ వైద్య వ్యవస్థలోనూ ఒక కేసుకు సుమారు రూ.6 లక్షల వ్యయం అవుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అపర్ణ ఈఎన్‌టీ హాస్పిటల్, అపర్ణ రాయ్ ఫౌండేషన్ ప్రతినిధులను, ప్రముఖ వైద్యులు డాక్టర్ మోహన్ కామేశ్వరన్, ఆర్గనైజింగ్ చైర్మన్ డాక్టర్ సుదీప్, డాక్టర్ ద్వారకనాథ్, డాక్టర్ కాళీప్రసాద్, డాక్టర్ సత్యనారాయణ, డాక్టర్ రణవీర్ సింగ్, డాక్టర్ ఏకనాథం పాల్గొన్నారు.

బాలలు రోల్ మోడల్‌గా నిలవాలి: కలెక్టర్



ప్రజాపక్షం/హనుమకొండ : బాలలు రోల్ మోడల్ గా నిలవాలని హనుమకొండ కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు. శనివారం హనుమకొండ సుబేదారిలోని అసుంత నిలయం చైల్డ్ కేర్ ఇన్స్‌టిట్యూషన్ ప్రాంగణంలో జిల్లా మహిళలు, దివ్యాంగులు వయో వృద్ధుల శాఖ జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా సంక్షేమ అధికారి ఎం. విశ్వజ అధ్యక్షతన జరిగిన ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ హాజరై మాట్లాడుతూ.. చిన్నారులు తమకు తామే ఆదర్శంగా నిలవడమే కాకుండా ఇతరులకు కూడా స్ఫూర్తినిచ్చేలా ఎదగాలని ఆకాంక్షించారు. చైల్డ్ కేర్ సంస్థల్లో ప్రతివారం అధికారులు తనిఖీలు నిర్వహిస్తున్నారని, వారిని అధికారులుగా కాకుండా స్నేహితులుగా భావించి తమ సమస్యలను నిర్భయంగా తెలియజేయాలని సూచించారు. చిన్నారులతో కలిసి సెల్ఫీ పాయింట్ వద్ద జిల్లా కలెక్టర్ ఫోటో దిగారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ.. బాలలకు బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. బాలబాలికలు భవిష్యత్‌లో ఉన్నత స్థానంలో నిలబడాలని ఆ కాంక్షించారు. ఈ సందర్భంగా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్‌పర్సన్ అనిల్ చందర్ రావు మాట్లాడుతూ.. బాలల న్యాయ చట్టం 20 15 ప్రకారం బెంచ్ నిర్వహిస్తూ, 1980 దశకం నుంచి బాలల రక్షణ సంరక్షణ కోసం కృషి చేస్తున్న సీనియర్ చైల్డ్ రైట్స్ ఆక్టివిస్ట్ ఫాదర్ కోషి సహకారం, లైన్ డిపార్ట్‌మెంట్ సహకారంతో బాలల హక్కుల పరిరక్షణకు కృషి చేస్తున్నామని అన్నారు.

బాలికలతో కలిసి నృత్యం చేసిన కలెక్టర్

బాలల దినోత్సవ వేడుకలను ఆహ్లాదకరమైన వాతావరణంలో నిర్వహించగా చిన్నారుల సంతోషాన్ని కలెక్టర్ మరింత రెట్టింపు చేశారు. బాలికలు తమతో కలిసి నృత్యం చేయాలని కోరగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి వారితో కలిసి నృత్యం చేసి బాలల ఉత్సాహాన్ని రెట్టింపు చేశారు.

ప్రచార రథం ప్రారంభం

బాలల హక్కుల వారోత్సవాలలో భాగంగా ఎఫ్ ఎం ఎం ఎస్ ఎస్ ఎస్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రచార రథాన్ని కలెక్టర్ చాహత్ బాజ్ పాయి జెండా ఊపి ప్రారంభించారు. వివిధ క్రీడాంశాలలో నిర్వహించిన పోటీలలో ప్రతిభ కనబర్చిన బాలలకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులను అందజేశారు.కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ఎం విశ్వజ,చైర్‌పర్సన్ అనిల్ చందర్ రావు, సిడబ్ల్యుసి మాజీ చైర్

ప్రజాపక్షం
Telugu National Daily
కరీంనగర్
ఆదివారం
15-11-2026
www.prajapaksham.in

వెర్సటైల్ స్టార్ దుల్కర్ సల్మాన్ హీరోగా, క్రియేటివ్ డైరెక్టర్ పవన్ సాధినేని దర్శకత్వంలో తెరకెక్కుతున్న డిఫరెంట్ ఎమోషనల్ డ్రామా 'ఆకాశంలో ఒక తార'. గీతా ఆర్ట్స్, స్వప్న సినిమా, లైట్‌బాక్స్ మీడియా బ్యానర్లపై సందీప్ గున్నం, రమ్య గున్నం ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

రీక

ఏదైనా అనిపిస్తే...మొహం మీదే చెప్పేస్తా

'ప్రజాపక్షం' ఇంటర్వ్యూలో హీరోయిన్ సాత్విక వీరవల్లి

వెర్సటైల్ స్టార్ దుల్కర్ సల్మాన్ హీరోగా, క్రియేటివ్ డైరెక్టర్ పవన్ సాధినేని దర్శకత్వంలో తెరకెక్కుతున్న డిఫరెంట్ ఎమోషనల్ డ్రామా 'ఆకాశంలో ఒక తార'. గీతా ఆర్ట్స్, స్వప్న సినిమా, లైట్‌బాక్స్ మీడియా బ్యానర్లపై సందీప్ గున్నం, రమ్య గున్నం ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సాత్విక వీరవల్లి కథానాయికగా పరిచయమవుతుండగా, శ్రుతి హాసన్, రుహాని శర్మ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. 'ఆకాశంలో ఒక తార' నవంబర్ 20న తెలుగు, తమిళం, హిందీ, మలయాళ భాషల్లో పాన్ ఇండియా స్థాయిలో థియేటర్లలో విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరోయిన్ సాత్విక వీరవల్లిని 'ప్రజాపక్షం' పలకరించింది.



ప్రశ్న: మీ నేపథ్యం గురించి చెప్పండి? ఈ అవకాశం ఎలా వచ్చింది?

సాత్విక: నేను యుఎస్‌లో పుట్టి పెరిగాను. ఇంజనీరింగ్, మాస్టర్స్ పూర్తి చేసిన తర్వాత ఒక సంస్థలో రెండేళ్లు ఇంజనీర్‌గా పనిచేశాను. క్రియేటివ్ రంగంలోకి వస్తే బాగుంటుందనిపించింది. మొదట 'కాంత' సినిమాకు ఆడిషన్ ఇచ్చాను. కానీ అందులో ఎంపిక కాలేదు. అదే ప్రొడ్యూసర్ మరో తమిళ సినిమా ఉందని చెప్పడంతో అందులో ఆడిషన్ ఇచ్చాను. ఆ సినిమాకు ఎంపిక కావడంతో ఇండియా వచ్చాను. కొన్ని రోజుల తర్వాత 'ఆకాశంలో ఒక తార' అవకాశం వచ్చింది. దీంతో నా ఉద్యోగాన్ని పక్కనపెట్టి నటన వైపు వచ్చాను. మా ఇంట్లో నాన్నగారు ఒక్కరే తెలుగు మాట్లాడతారు. ఇంట్లో తెలుగు వాతావరణం ఉండటంతో నాకు తెలుగు త్వరగానే అలవాటైయింది. ఈ సినిమా కోసం లాంగ్వేజ్ ట్రైనింగ్ కూడా తీసుకున్నాను. నాకు కర్ణాటక సంగీతంలో కూడా ప్రవేశం ఉంది. భరతనాట్యం కూడా నేర్చుకున్నాను.

ప్రశ్న: ఇండస్ట్రీలోకి రావడానికి మీకు ఇన్‌స్పిరేషన్ ఎవరు?

సాత్విక: చిన్నప్పటి నుంచి ఇంట్లో నాకు చాలా ప్రోత్సాహం ఉండేది. ఏదైనా సాధించగలనని మా తల్లిదండ్రులు నమ్మేవారు. అలాంటి ప్రోత్సాహం ఉన్నప్పుడు ఎవరైనా ఏదైనా సాధించవచ్చు అని నేను నమ్ముతాను.

ప్రశ్న: ఇందులో మీ పాత్ర ఎలా ఉండబోతుంది?

సాత్విక: ఇందులో నా పాత్ర నాకు చాలా ఇష్టం. చాలా ఇన్నోసెంట్ క్యారెక్టర్. అయితే నా రియల్ లైఫ్ వ్యక్తిత్వం అలా ఉండదు. నాకు ఏదైనా అనిపిస్తే మొహం మీదే చెప్పేస్తాను. సినిమాలో నా పాత్ర చాలా ప్రశాంతంగా ఉంటుంది. ఎప్పుడూ అంతరిక్షం గురించే ఆలోచిస్తూ ఉంటుంది. నా బాల్యంలో మాత్రం నేను కూడా ఇలాగే అమాయకంగా ఉండేదాన్ని. ఆ జ్ఞాపకాలను ఈ పాత్ర చేయడానికి ఉపయోగించుకున్నాను. ఇందులో నా పాత్ర చాలా మృదువుగా మాట్లాడుతుంది. అంతరిక్షంలోకి వెళ్లాలన్నదే తన లక్ష్యం. చుట్టుపక్కల వాళ్లు తనను ఎంత కించపరిచినా, అవేవీ పట్టించుకోకుండా తన లక్ష్యం వైపే దృష్టి పెడుతుంది. ఈ క్యారెక్టర్ ప్రతి రంగంలో ఉన్నవారికీ ఉపయోగపడుతుంది. మనం ఏ రంగంలోనైనా రాణించాలంటే కచ్చితంగా మన మీద మనకు విశ్వాసం ఉండాలి. ఇతరులు ఏమనుకుంటున్నారో పట్టించుకోకుండా ముందుకు వెళ్లాలి.

ప్రశ్న: ఈ క్యారెక్టర్ చేయడానికి ఎలాంటి హోంవర్క్ చేశారు?

సాత్విక: నాకు సైన్స్ మీద కొంత అవగాహన ఉంది. అయితే ఇంజనీరింగ్‌కు, ఏరోనాటికల్ ఇంజనీరింగ్‌కు చాలా వ్యత్యాసం ఉంటుంది. అయినప్పటికీ నాకు ఒక పునాది ఉండటంతో మిగతా విషయాలన్నీ అర్థం చేసుకోగలిగాను. అలాగే స్క్రిప్ట్‌ను కూడా చాలా లోతుగా అర్థం చేసుకున్నాను.

ప్రశ్న: దుల్కర్ సల్మాన్‌తో కలిసి నటించడం ఎలా అనిపించింది?

సాత్విక: దుల్కర్ నాకు చాలా సపోర్ట్ చేశారు. ఆయన చాలా మంచి వ్యక్తి. మొదటి రోజు షూటింగ్‌లో నేను చాలా టెన్షన్ పడ్డాను. ఇందులో ఒక జాతర సీన్ ఉంది. అందులో చాలా మంది మధ్యలో నటించాల్సి ఉంటుంది. మొదట్లో చాలా భయపడ్డాను. ఆ సమయంలో దుల్కర్ గారు ఇచ్చిన సపోర్ట్‌ను ఎప్పటికీ మర్చిపోలేను.

ప్రశ్న : శ్రుతి హాసన్, రుహాని శర్మలతో కలిసి పనిచేయడం ఎలా అనిపించింది?

సాత్విక: శ్రుతి హాసన్, రుహాని శర్మ అద్భుతమైన పెర్ఫార్మర్స్. అలాంటి వాళ్లతో కలిసి పనిచేసే అవకాశం రావడం చాలా ఆనందంగా అనిపించింది. రుహానీ గారిని తొలిసారి కలిసినప్పుడు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఏదైనా హెల్ప్ కావాలంటే నన్ను అడగమని చెప్పారు. శ్రుతి హాసన్ గారు ఒక పవర్‌హౌస్. ఆమె నుంచి ఎన్నో విషయాలు నేర్చుకున్నాను.

ప్రశ్న : యుఎస్‌లో పుట్టి పెరిగిన మీరు ఈ సినిమాలో విలేజ్ అమ్మాయిగా నటించారు. ఈ ట్రాన్స్‌ఫర్మేషన్ ఎలా అనిపించింది?

సాత్విక: నిజానికి ఈ ట్రాన్స్‌ఫర్మేషన్ చాలా ఛాలెంజింగ్‌గా అనిపించింది. స్కూల్ డ్రెస్‌లో నన్ను నేను అద్దంలో చూసుకున్నప్పుడు చాలా సర్‌ప్రైజ్ అయ్యాను. నేను ఇలా కూడా కనిపించవచ్చా అనిపించింది. మా అమ్మ కూడా నాలో వచ్చిన ఈ మార్పును చూసి చాలా హ్యాపీగా ఫీలైంది. నా జీవితంలో ఎప్పుడూ అనుభవించని ఒక పాత్రను ఎక్స్‌పీరియన్స్ చేయడం నాకు కొత్త అనుభూతిని ఇచ్చింది. ఆ పాత్రలో చాలా మ్యాజిక్ ఉంది. నటిగా అనేక పాత్రలో జీవించవచ్చు. అది కేవలం సినిమా ఇచ్చే మ్యాజిక్. సినిమాలోనే అది సాధ్యపడుతుంది. అలాంటి అవకాశం వచ్చినప్పుడు తప్పకుండా ఆ పాత్రకు న్యాయం చేయాలి.

ప్రశ్న: ఈ సినిమాలో స్ఫూర్తిని ఇచ్చే అంశం ఏమిటి?

సాత్విక: ప్రతి మగాడి విజయం వెనుక ఒక స్త్రీ ఉంటుందని అంటుంటారు. ఈ సినిమాలో ఒక అమ్మాయి విజయం వెనుక ఒక గొప్ప మనసున్న అబ్బాయి ఉంటాడు. నా దృష్టిలో ఈ రెండు అంశాలూ ఉండాలి. ఒకరినొకరు ప్రోత్సహించుకుంటూ ముందుకు వెళ్తే జీవితం చాలా అందంగా ఉంటుంది. ఈ సినిమా ఖచ్చితంగా గొప్ప అనుభూతిని అందిస్తుంది.

ప్రశ్న: నెక్ట్స్ చేయబోతున్న సినిమాల గురించి?

సాత్విక: తమిళంలో ఒక ప్రాజెక్ట్ చేస్తున్నాను. అలాగే తెలుగులో కూడా ఒక ప్రాజెక్ట్ ఉంది. త్వరలోనే వాటి గురించి అనౌన్స్‌మెంట్స్ వస్తాయి.

'జార్జ్ క్రిష్'కు మానస డబ్బింగ్



వరుసగా రెండు హిట్లు కొట్టిన చార్మింగ్ స్టార్ శర్వా, శ్రీను వైట్ల దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'జార్జ్ క్రిష్'తో హ్యాట్రిక్ హిట్ పూర్తి చేయడానికి సిద్ధమవుతున్నాడు. అనిల్ సుంకర ఎకె ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై రామబ్రహ్మం సుంకర నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని **ఎటివి** సమర్పిస్తుండగా, అజయ్ సుంకర సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈ చిత్రంలో శర్వా సరసన మానస వారణాసి కథానాయికగా నటిస్తోంది. ఇటీవల విడుదలైన జార్జ్ క్రిష్ ఫస్ట్ బూస్టర్‌కు మంచి రెస్పాన్స్ వచ్చింది ఇందులో శర్వానంద్‌ను రెండు విభిన్న మతాలకు చెందిన పాత్రల్లో పరిచయం చేశారు. క్రిష్టియన్‌గా జార్జ్, హిందువుగా క్రిష్ పాత్రల్లో శర్వా అలరించారు. ఈ కార్యక్రమంలో దర్శకుడు శ్రీనువైట్ల, హీరోయిన్ మానస వారణాసి పాల్గొన్నారు. డబ్బింగ్ ప్రారంభమైన సందర్భంగా హీరోయిన్ మానస వారణాసి తన పాత్రకు స్వయంగా డబ్బింగ్ చెబుతున్న వీడియో ఆకట్టుకుంది. ఈ చిత్రానికి అనూప్ రూబెన్స్ మ్యూజిక్ అందిస్తున్నారు, కెవి గుహన్ సినిమాటోగ్రఫీ అందిస్తుండగా, అవినాష్ కొల్లా ప్రొడక్షన్ డిజైనర్. అమర్ రెడ్డి కుడుముల ఎడిటర్‌గా పనిచేస్తున్నారు. నందు సవిరిగాన, గోపీ మోహన్ రచయితలుగా వ్యవహరిస్తుండగా, కిషోర్ గరికిపాటి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా ఉన్నారు.'జార్జ్ క్రిష్' చిత్రాన్ని సంక్రాంతి కానుకగా 2027 జనవరి 14న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా థియేటర్లలో విడుదల చేయనున్నారు. ఈ సంక్రాంతికి ప్రేక్షకులకు హ్యామర్, రొమాన్స్, ఫ్యామిలీ ఎంటర్‌టైన్‌మెంట్‌తో కూడిన కలర్‌ఫుల్ ఫీస్ట్ అందించేందుకు 'జార్జ్ క్రిష్' సిద్ధమౌతోంది.

ఘనంగా 'స్కాలర్' ఫస్ట్ లుక్ రిలీజ్

శ్రీ లక్ష్మి ఎడ్యుకేషన్ చారిటబుల్ ట్రస్ట్ & సంతోష్ ఫిలిమ్స్ సంయుక్త ఆధ్వర్యంలో పొగాకు శిరీష మహేష్ న్యూ జెర్సీ యుఎస్ఏ వారి సౌజన్యంతో కౌశిక్, ప్రతిభా సిన్హా హీరో– హీరోయిన్స్‌గా, సుధాకర్ గౌడ్ పెంచల్ రెడ్డి ముఖ్య పాత్రల్లో నటిస్తున్న చిత్రం 'స్కాలర్'. శనివారం చిల్డ్రన్స్ డే సందర్భంగా తెలుగు ఫిలిం ఛాంబర్ వేదికగా శ్రీ లక్ష్మి ఎడ్యుకేషన్ చారిటబుల్ ట్రస్ట్, సంతోష్ ఫిలిమ్స్ మరియు రామకృష్ణారెడ్డి మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఫస్ట్ లుక్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. గతంలో ఎన్నో సందేశాత్మక బాలల చిత్రాలను నిర్మించిన డాక్టర్ భీమగాని సుధాకర్ గౌడ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న యూత్ ఫుల్ కమర్షియల్ సందేశాత్మక చిత్రం 'స్కాలర్' ఫస్ట్ లుక్ పోస్టర్ ఈ వేదికలో ఘనంగా విడుదలైంది. ఈ కార్యక్రమానికి బి.జి.ఆర్ మైనింగ్ డైరెక్టర్ బాలకోటి రెడ్డి ముఖ్య అతిథిగా, జూబ్లీహిల్స్ క్లబ్ ప్రెసిడెంట్ చక్రవర్తి రెడ్డి రామకృష్ణారెడ్డి మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండేషన్ చైర్మన్ పెంచల్ రెడ్డి విశిష్ట అతిథులుగా పాల్గొని 'స్కాలర్' ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా దర్శక నిర్మాత డాక్టర్ భీమగాని సుధాకర్ గౌడ్ మాట్లాడారు.





అనిల్ రావిపూడి దర్శకత్వంలో ఎన్టీఆర్

తెలుగు సినీ ఇండస్ట్రీలో మరో ఆసక్తికర కాంబినేషన్ సిద్ధమవుతోంది. జూనియర్ ఎన్టీఆర్ కథానాయకుడిగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో ఓ మూవీ పట్టాలెక్కనుంది. శనివారం ఈ విషయాన్ని తెలియజేస్తూ అనిల్‌తో కలిసి దిగిన ఫోటోను తారక్ ఎక్స్ వేదికగా పంచుకున్నారు. 'నవ్వుల విందు సిద్ధమవుతోంది' అని ఎన్టీఆర్ ప్రకటించారు. ఎన్టీఆర్ ఆర్ట్స్ పతాకంపై నందమూరి కల్యాణ్ ఈసినిమాను నిర్మించనున్నారు. 'మన కాంబినేషన్ ఎప్పటి నుంచో బాకీ ఉంది తారకెస్ర్. పూర్తి స్థాయి వినోదాత్మక చిత్రం రాబోతోంది.

రూ.50 వేల జరిమానా!

(మొదటి పేజీ తరువాయి)

అవకాశం కల్పించగా, ఒక్కో కేసుకు రూ.50 వేల చొప్పున జరిమానా విధించి పరిష్కరించారు. మొదటిసారి నేరానికి మాత్రమే ఈ వెసులుబాటు ఉంటుందని, మూడేళ్లలోపు అదే నేరానికి మరోసారి పాల్పడితే జైలు శిక్షతో పాటు జరిమానా ఎదుర్కోవాల్సి ఉంటుందని మహేష్ భగవత్ హెచ్చరించారు. విదేశీ పౌరులు తమ నివాసాలు లేదా ఇతర ప్రాంగణాల్లో బస చేసినప్పుడు వారి వివరాలను తప్పనిసరిగా అధికారులకు తెలియజేయాలన్న నిబంధన అమలుపై పోలీసులు దృష్టి సారించారు. ఈ క్రమంలో ఫారం3 సమాచారం సమర్పించని బాధ్యులపై ఇమ్మిగ్రేషన్ అండ్ ఫారినర్స్ చట్టంలోని సెక్షన్ 8, సెక్షన్ 23 కింద కేసులు నమోదు చేశారు. రాజేంద్రనగర్ పోలీస్‌స్టేషన్‌లో నాలుగు, టోలిచౌకి పోలీస్‌స్టేషన్‌లో నాలుగు, శంషాబాద్, లంగర్‌హౌస్ పోలీస్‌స్టేషన్లలో ఒక్కొక్కటి చొప్పున కేసులు నమోదయ్యాయి. దర్యాప్తులో భాగంగా చట్టంలోని సెక్షన్ 25 ప్రకారం నేరాలను రాజీ చేసుకునే అవకాశం కల్పించారు. దీంతో రాజేంద్రనగర్, టోలిచౌకి పోలీస్‌స్టేషన్ల పరిధిలో నమోదైన ఎనిమిది కేసులకు సంబంధించి ఒక్కో కేసుకు రూ.50 వేల చొప్పున ఎఫ్ఆర్ఆర్ఓ కార్యాలయంలో జరిమానా చెల్లించడంతో వాటిని రాజీ చేశారు. అయితే ఈ అవకాశం మొదటిసారి నేరానికి పాల్పడిన వారికే పరిమితమని పోలీసులు స్పష్టం చేశారు. మొదటి నేరం జరిగిన మూడేళ్లలోపు అదే ఉల్లంఘనకు మళ్లీ పాల్పడితే న్యాయస్థానంలో విచారణ ఎదుర్కోవాల్సి ఉంటుందని, దోషిగా తేలితే మూడేళ్ల వరకు జైలు శిక్ష లేదా రూ.3 లక్షల వరకు జరిమానా లేదా రెండూ విధించే అవకాశం ఉందని కమిషనర్ హెచ్చరించారు. ఇంటి యజమానులు, భూ యజమానులు, హోటళ్లు, లాడ్జీలు, ఇతర వసతి సదుపాయాల నిర్వాహకులు ఈ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ కోరారు.

యువతను ప్రపంచస్థాయి పౌరులుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యం

డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క

ప్రజాపక్షంన్యూస్‌బ్యూరో/హైదరాబాద్: ప్రజాస్వామ్య విలువలు, లౌకికవాదం, శాస్త్రీయ ఆలోచనా విధానాలతోనే బలమైన నవభారత నిర్మాణం సాధ్యమని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. భారత తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ ఆశయాలు, దూరదృష్టి నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. హైదరాబాద్‌లో ప్రారంభమైన సౌత్ ఇండియా నెహ్రూ సెంటర్ ద్వారా నెహ్రూవియన్ భావజాలాన్ని దక్షిణ భారతదేశమంతటా విస్తరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు.శనివారం రవీంద్రభారతిలో నిర్వహించిన సౌత్ ఇండియా నెహ్రూ సెంటర్ ప్రారంభోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. స్వాతంత్ర్య పోరాటంలో నెహ్రూ చేసిన త్యాగాలు, జైలు జీవితం, స్వతంత్ర భారత నిర్మాణంలో ఆయన పోషించిన పాత్రను గుర్తుచేశారు. విద్య, పరిశోధన, పారిశ్రామికాభివృద్ధి, సాగునీటి ప్రాజెక్టులు, శాస్త్ర సాంకేతిక రంగాలకు నెహ్రూ వేసిన



పునాదులే నేటి దేశాభివృద్ధికి దోహదపడ్డాయని వివరించారు. పిల్లల భవిష్యత్తే దేశ భవిష్యత్తని పేర్కొన్న భట్టి విక్రమార్క.. విద్య, విజ్ఞానం, సాంకేతిక పరిజ్ఞానంతో యువతను ప్రపంచస్థాయి పౌరులుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ దిశగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణంతో పాటు 65కుపైగా తెలంగాణ పబ్లిక్ స్కూళ్ల అభివృద్ధికి చర్యలు చేపట్టినట్లు తెలిపారు. విద్యార్థులకు పౌష్టికాహారం, మెరుగైన వసతులు కల్పించేందుకు సంక్షేమ విద్యాసంస్థల్లో డైట్ ఛార్జీలను 40 శాతం, కాస్మోటిక్ ఛార్జీలను 25 శాతం పెంచినట్లు వెల్లడించారు.నెహ్రూ వంటి మహనీయుల సేవలను తక్కువ చేసి చూపడం, చరిత్రను రాజకీయ ప్రయోజనాల కోసం వక్రీకరించడం తగదని అన్నారు. చారిత్రక వాస్తవాలను భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. నెహ్రూ సెంటర్ తెలంగాణతో పాటు కర్ణాటక, కేరళ, తమిళనాడు, గోవా, అండమాన్ తదితర ప్రాంతాల్లో ప్రజాస్వామ్య విలువలు, శాస్త్రీయ దృక్పథాన్ని విస్తరించే వేదికగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్, మాజీ ఎంపి సందీప్ దీక్షిత్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఎఐసిసి ఇన్‌చార్జ్‌గా బి.ఎం.సందీప్



ప్రజాపక్షం/హైదరాబాద్: కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఎఐసిసి ఇన్‌చార్జ్‌గా బి.ఎం. సందీప్ నియామమితులయ్యారు. ఇప్పటివరకు ఈ బాధ్యతల్లో ఉన్న మీనాక్షి నటరాజన్ స్థానంలో బి.ఎం. సందీప్‌ను కొత్త ఇన్‌ఛార్జ్‌గా నియమిస్తూ ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ఎఐసిసి శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. ఎఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే తీసుకున్న ఈ నిర్ణయం ఇది తక్షణమే అమల్లోకి వస్తుందని ఎఐసిసి ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ ఒక అధికారిక ప్రకటనలో పేర్కొన్నారు. గతంలో సందీప్‌కు మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాల కాంగ్రెస్ వ్యవహారాల బాధ్యతలు అప్పగించారు. తెలంగాణ రాష్ట్రంలో పార్టీ వ్యవహారాలను పర్యవేక్షించిన కాలంలో మీనాక్షి నటరాజన్ అందించిన సేవలను పార్టీ అభినందించింది. తెలంగాణ కొత్త ఇంచార్జ్ బి.ఎం.సందీప్‌కు టిపిసిసి అధ్యక్షులు బి.మహేష్ కుమార్ గౌడ్ అభినందనలు తెలిపారు. సందీప్ పార్టీలో ఎంతో కష్టపడి, క్రమశిక్షణతో పనిచేస్తారని అన్నారు. ఇప్పటివరకు ఇంచార్జ్‌గా ఉన్న మీనాక్షి నటరాజన్ తెలంగాణలో పార్టీ బలోపేతానికి, సంస్థాగత నిర్మాణానికి కృషి చేశారన్నారు. సందీప్ ఇంచార్జ్‌గా పార్టీ మరింత బలపడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

తెలంగాణే ఫస్ట్

(మొదటి పేజీ తరువాయి)

దరఖాస్తులను పరిశీలించి అర్హులైన ప్రతి ఒక్కరికి న్యాయం చేయాలనే ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే 44 లక్షల మందికి పింఛన్ అందుతుండగా ఇప్పుడు కొత్తగా 4.5 లక్షల మందికి పింఛన్ మంజూరు చేయడం జరిగిందన్నారు. ఇతర రాష్ట్రాల కంటే తెలంగాణలో పింఛన్ రూ.2016, రూ.4016లు అందిస్తుందన్నారు. నూతనంగా పింఛన్లు మంజూరైన లబ్ధిదారులకు వచ్చే నెల ఒకటి నుంచి బ్యాంకు ఖాతాలో నగదు జమ అవుతాయన్నారు. ఇటీవల మంజూరైన 3,500 ఇండ్లను కలెక్టర్, కమిషనర్ ఆధ్వర్యంలో విచారణ చేపట్టి గుడిసెల్లో నివసించే నిరుపేదలకు కేటాయించామన్నారు. త్వరలోనే నియోజక వర్గానికి మరో రెండువేల ఇందిరమ్మ ఇండ్లు రానున్నాయన్నారు. స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా 1.06 కోట్ల కుటుంబాలకు ఉచితంగా బియ్యం అందిస్తున్నట్లు తెలిపారు. ఉచిత బస్సు ప్రయాణం, చేయూత పథకం ద్వారా పింఛన్లు, కళ్యాణ లక్ష్మి, ముఖ్యమంత్రి సహాయ నిధి పథకాల ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి ఆర్థికంగా ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఎల్ నినో ప్రభావంతో సాగర్‌కు నీరు రాకపోయినా గోదావరి జలాలను తరలించి సాగర్ ఆయకట్టు క్రింద 2.5 లక్షల ఎకరాల పంటలను కాపాడామన్నారు. అకాల వర్షాలతో తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. నీటి ఎద్దడి దృష్ట్యా మంచినీటిని పొదుపుగా వాడుకోవాలని ప్రజలను కోరారు. నూతన మార్కెట్, వెలుగుమట్ల ఇండ్లు, ప్రభుత్వ మెడికల్ కళాశాలలు వంటి అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి డిసెంబర్ తొమ్మిదిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఆహ్వానించి ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఫుట్‌పాత్‌లు ఆక్రమణకు గురికాకుండా అధికారులు పర్యవేక్షించాలని రహదారుల విస్తరణకు ప్రజలు, వ్యాపారస్తులు సహకరించాలన్నారు. ప్రజాప్రతినిధులు ఇంటింటికి వెళ్లి పింఛన్ పత్రాలను పంపిణీ చేయాలన్నారు. కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటి వరకు 1.70 లక్షల మందికి పింఛన్లు అందుతున్నాయన్నారు. ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో ఇప్పటికే 25వేల మందికి లబ్ధి చేకూరుస్తుండగా కొత్తగా 3,244 మందికి కొత్త పింఛన్లు మంజూరు చేశామన్నారు. వృద్ధాప్య పింఛన్ పొందుతున్న వారిలో ఎవరైనా మరణిస్తే కార్యాలయాల చుట్టూ తిరిగే పని లేకుండా వారి జీవిత భాగస్వామి పేరుకు ఆటోమెటిక్‌గా పింఛన్ బదిలీ అయ్యే విధానాన్ని అమలుచేస్తున్నామన్నారు. జాబితాలో పేర్లు రాని అర్హులు ప్రత్యేక కౌంటర్‌లో దరఖాస్తు చేసుకుంటే వాటిని పరిశీలించి తదుపరి విడతలో మంజూరు చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ యరగర్ల హన్మంతరావు, గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ ఎండి ఖాదర్‌బాబా, డిఆర్‌డిఓ కె. శ్రీరామ్, పౌర సరఫరాల అధికారి చందన్‌కుమార్, వ్యవసాయ అధికారి పుల్లయ్య, కాంగ్రెస్ నగర అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, ప్రజాప్రతినిధులు, కార్పొరేషన్ అధికారులు పాల్గొన్నారు.

చరిత్రాత్మక భేటీ

(మొదటి పేజీ తరువాయి)

పదవీ బాధ్యతలు తీసుకున్న తర్వాత వారిద్దరిమధ్యా నాలుగో సారి ముఖాముఖీ సమావేశానికి సన్నాహాలు జరుగుతున్నాయి.ఈ ఏడాదిలో దీంతో ఈ ఏడాది ట్రంప్ చైనాలో రెండు సార్లు పర్యటనలు,జిన్‌పింగ్‌తో మూడుసార్లు సమావేశాలు జరిపినట్లవుతుంది. ''ప్రపంచంలో అణ్వాయుధాల వ్యాప్తి అత్యంత ప్రమాదకరమని ట్రంప్ విశ్వసిస్తున్నారు,ఇతర అంశాలతోపాటు అణ్వాయుధాలపై జిన్‌పింగ్–పుతిన్‌లతో ఉమ్మడి సమావేశంలో ట్రంప్ చర్చిస్తారని ఆమె చెప్పారు.ఈ సమావేశంలో ఇరాన్ గురించి కూడా ట్రంప్ వారితో చర్చిస్తారని,ఉక్రెన్‌తోపాటు ఎన్విడియా సమస్యను కూడా ఎక్కడా ప్రస్తావించే అవకాశం లేదని ఆమె తెలియజేసినట్లు అసోసియేటెడ్ ప్రెస్,రాయిటర్స్ వార్తాసంస్థలు తెలియజేశాయి. అమెరికా ప్రభుత్వ టెక్ అడ్వైజర్,సంపన్నుడు ఎలాన్ మస్క్‌తో కలిసి ట్రంప్ ఈ పర్యటన చేస్తారు.ప్రపంచ ప్రఖ్యాత టెక్నాటజీ సంస్థ ఎన్విడియా సంస్థ ప్రతిష్ఠ దిగజారిపోయిన పూర్వరంగంలో ఫిలిప్పీన్స్,చైనా దేశాలలో వారు పర్యటన ఎంతో ప్రాముఖ్యత సంతరించుకుంది.కానీ ఎన్విడియా వివాదాన్ని ఈ పర్యటనలో ఎక్కడా ట్రంప్,మస్క్ ప్రస్థావించకూడదని ముందుగానే నిర్ణయించుకున్నట్లు సమాచారం.మొదట మంగళవారం అంటే నవంబరు 17వ తేదీన ఫిలిప్పీన్స్‌లో నిర్వహించే ఆగ్నేయాసియా దేశాల సంఘం(ఏసియన్)సమావేశంలో ట్రంప్ పాల్గొంటారు.ట్రంప్ ఆసియా పర్యటన అమెరికా ప్రజలకు చరిత్రాత్మక విజయాలు అందిస్తుందని,ఇండో–పసిఫిక్ ప్రాంతంలో అమెరికా ప్రయోజనాలు పురోగతి సాధిస్తాయని ఒలివియా వేల్స్ చెప్పారు.అమెరికా–రష్యా మధ్య అణ్వాయుధ తగ్గింపు ఒప్పందం(న్యూ స్టార్ట్ ఒప్పందం) ఈ ఏడాది ఫిబ్రవరి ఐదో తేదీన అధికారికంగా రద్దైపోయింది.

Printed & Published on behalf of M/s Navachethana Vignana Samithi by its president **Palla Venkat Reddy,** Printed at M/s Navachethana Vignana Samithi, 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda (Nagole), GSI Post Hyderabad-500068, Telangana State, Published at Baddam Yella Reddy Bhavan, Ganesh Nagar, KARIMNAGAR 505001 Telangana State. RNI TELTEL /2018/76746, **Editor : Makkena Subbarao,** E-mail : editorprajapaksham@gmail.com